WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, జనవరి 20, 2025 | సంపుటి - 21 | సంచిక 155 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## శ్రీశైలంలో శివరాత్రి శోభ

### యాగశాల ప్రవేశంతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం

### భారీగా ఏర్పాట్లు చేసిన ఆలయ అధికారులు

**శ్రీశైలం, (నినాదం):** ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉదయం 9 గంటలకు ఆలయ ఈవో ఎం.శ్రీనివాసరావు, అర్చకులు, వేద పండితులు యాగశాల ప్రవేశం చేసి ఈ ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు.

▸▸తరువాయి 2లో




## మిర్చి రైతులను పట్టించుకోని బాబు

### కూటమి ప్రభుత్వంలో ఆగమైన అన్నదాత

- ప్రభుత్వ నిర్లక్ష్యంతో కష్టాలు పడుతున్న రైతులు
- మా హయాంలో గిట్టుబాటు ధరలతో ఆదుకున్నాం
- పెట్టుబడి సాయం లేదు..సున్నా వడ్డీ లేదు
- గుంటూరు మిర్చియార్డును సందర్శించిన జగన్
- ప్రభుత్వ తీరుపై ఘాటు విమర్శలు చేసిన మాజీ సిఎం



**గుంటూరు, (నినాదం):** ఏపీలో ఏ ఒక్క రైతూ సంతోషంగా లేడని, ఈ దీనస్థితికి కూటమి ప్రభుత్వమే కారణమని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు చాలా కష్టాలు పడుతున్నారు. ఏ ఒక్క రైతూ సంతోషంగా లేడు. ఏ పంటకూ గిట్టుబాటు లేకుండా పోయింది. దీంతో రైతులు బతికే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం గుంటూరు మిర్చి రైతులకు సంఘీభావం తెలిపిన ఆయన.. అనంతరం మీడియాతో మాట్లాడారు. గతంతో వైఎస్సార్‌సీపీ పాలనలో రైతులకు చేసిన మేలును వివరించిన ఆయన.. ఈ కూటమి ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారిందని మండిపడ్డారు.



2లో..

**ఎన్నికల కోడ్.... నిబంధనలు బేఖాతర్**

- అధికారుల ఆదేశాలను ధిక్కరించిన జగన్
- గుంటూరు యార్డుకు భారీ కాన్వాయ్‌తో రాక

## అబద్ధాలతో జగన్ రాజకీయ డ్రామాలు

### రైతులను తప్పుదోవ పట్టించే యత్నాలు

2లో..



- మిర్చియార్డు వద్ద తప్పుదోవ పట్టించేలా ప్రసంగాలు
- జగన్ మానసిక స్థితిపై అనుమానాలు ఉన్నాయి
- ఓటమి భారంతో స్పృహ లేకుండా మాట్లాడితే ఎలా
- ఘాటు విమర్శలు చేసిన మంత్రి అచ్చన్నాయుడు

జగన్ మాటలు వింటుంటే ఆయన మానసిక స్థితి బాగాలేదనిపిస్తోందని మంత్రి అచ్చెన్నా యుడు అన్నారు. జగన్ పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. జగన్ మిర్చియార్డు వద్ద పచ్చి అబద్ధాలు చెప్పారు. ఎవరైనా నవ్వుకుంటున్నారన్న స్పృహ కూడా లేదు. గుంటూరు మిర్చియార్డు ఇప్పుడు కొత్తగా రాలేదు.. గతంలోనూ ఉంది. జగన్ సొంత మీడియాలో అబద్ధాలు ప్రచారం చేయిస్తున్నారని మండిపడ్డారు.

**అమరావతి (నినాదం):** రాజకీయాల్లో గెలుపోటములు సహజమని.. ఓడిపోతే అందుకు కారణాలు సమీక్షించుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడారు. మాజీ సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. 150 సీట్లతో అధికారంలోకి వచ్చిన వ్యక్తి.. ఐదేళ్లు ప్యాలెస్‌లకే పరిమితం అయ్యారని విమర్శించారు. ప్రతిపక్షాలు, మీడియా ఎంత ఘోషించినా ఐదేళ్లూ ప్యాలెస్‌లు వీడలేదన్నారు. ఇలాంటి వ్యక్తి రాజకీయాల్లో ఉండొద్దనే ఈ ఎన్నికల్లో ప్రజలు చిత్తుచిత్తుగా ఓడిరచారన్నారు. అధికారంలో ఉన్నా..విపక్షంలో ఉన్నా.. నిరంతరం ప్రజల కోసం పనిచేసేవాడే నిజమైన నాయకుడని చెప్పారు. రాష్ట్రంలో 11 జిల్లాల్లో మిర్చి పంట పండుతోంది. ధర రూ.13వేలకు పడిపోయిందని జగన్ అంటున్నారు. గత పదేళ్లలో మిర్చి ధరలు పరిశీలిస్తే.. అత్యధికంగా రూ.13వేలు ధర ఉంది. రెండేళ్లు మాత్రమే మిర్చి రైతులకు రూ.20వేలు ధర పలికింది. మిర్చి రైతులకు ఇబ్బందులున్న మాట వాస్తవం..

## మిర్చి రైతులను ఆదుకోండి



- కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు చంద్రబాబు లేఖ
- మెరిట్ ప్రకారమే విసిల నియామకం చేపట్టామని వ్యాఖ్య

**అమరావతి (నినాదం):** ఏపీలో మిర్చి రైతులను ఆదుకునేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సీఎం చంద్ర బాబు కోరారు. ఈ మేరకు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ఆయన లేఖ రాశారు. మార్కెట్ జోక్యం ద్వారా తగ్గిన ధరను భర్తీ చేసేలా చూడాలని కోరారు. సాగు వ్యయానికి, విక్రయ ధరకు మధ్య వ్యత్యాసాన్ని

▸▸తరువాయి 2లో

## వీడిన ఉత్కంఠ

### ఢిల్లీ సిఎంగా రేఖాగుప్తాను ఎంపిక చేసిన బిజెపి



- ఆమోదించిన బిజెపి శాసనసభా పక్షం
- ప్రధాని మోడీ అధ్యక్షతన భేటీలో నిర్ణయం
- నేడు రామ్‌లీలా మైదానంలో సిఎంగా ప్రమాణం
- ప్రమాణ కార్యక్రమానికి హాజరవుతున్న ఎన్‌డిఏ పక్ష నేతలు

**న్యూఢిల్లీ, (నినాదం):** ఢిల్లీ సీఎం ఎవరనే ఉత్కంఠకు తెరపడిరది. షాలీమార్ బాగ్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన రేఖా గుప్తాను బీజేపీ ఎమ్మెల్యేలు సీఎంగా ఎన్నుకున్నారు. రామ్‌లీలా మైదానంలో జరిగే కార్యక్రమంలో



వివరాలు 2లో..

## 11 సీట్లు ఇచ్చి ప్రజలే జగన్ బట్టలూడదీశారు

### అధికారులను బట్టలూడదీస్తామని అనడం దుర్మార్గం



ఎపి ప్రభుత్వ చీఫ్ విప్ జివి ఆంజనేయులు

2

**గుంటూరు, (నినాదం):** మళ్లీ అధికారంలోకి వస్తానని జగన్ పగటికలలు కంటున్నారని ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఎద్దేవా చేశారు. పోలీసు అధికారులు, ఉద్యోగులపై ఆయన అవాకులు, చవాకులను తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ప్రజలు 151 సీట్ల నుంచి 11 సీట్లకు దించి జగన్ బట్టలూడదీశారని వ్యాఖ్యానించారు. ప్రజలు షాక్ ట్రీట్‌మెంట్ ఇచ్చినా

## నాటు సారాపై యుద్ధానికి నవోదయం

2.0' కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి కొల్లు రవీంద్ర



వివరాలు 2లో..

## ప్రయాణికులకు శుభవార్త



హైదరాబాద్ టు విజయవాడ వెళ్లే వారికి 10శాతం రాయితీ

వివరాలు 2లో..

## విజయగౌరిని గెలిపించడి

- ప్రజల పక్షాన గొంతుకగా ఉండి పోరాడుతారు
- పిడిఎఫ్ మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం వినతి



ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పదవికి పోటీ చేస్తున్న పిడిఎఫ్ బలపరిచిన కోరెడ్ల విజయ గౌరి ప్రజాపక్షంగా ఉంటారని ఆయన చెప్పారు.

2

## కాళ్లకు సంకెళ్లు.. చేతులకు బేడీలు

- అక్రమ వలసదారులపై ఉక్కుపాదం
- వీడియోను విడుదల చేసిన ఎలన్ మస్క్



2

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వచ్చిన తరవాత భారతీయులను అక్రమ వలసదారులుగా ముద్రవేసి తిరిగి పంపిన దారుణానికి సంబంధించిన వీడియోని వైట్ హౌస్ విడుదల చేసింది.

## పాక్ బలోచిస్థాన్‌లో కిరాతకం

### ఏడుగురిని వరుసగా నిలబెట్టి కాల్చిన దుండగుడు



వివరాలు 2లో..

## మనవసేవే మాధవసేవ అన్నది మన హైందవ ధర్మం

- ప్రపంచం యావత్తూ భారత్ వైపు చూస్తోంది
- పూజలు, పండగలు, ఆలయాలు మన సంస్కృతిలో భాగం
- తిరుపతి దేవాలయాల ఎక్స్‌పోలో మంత్రి లోకేశ్ వెల్లడి
- తిరుమలలో దర్శన ఇబ్బందులు తొలగించేలా చర్యలకు హామీ

**తిరుపతి, (నినాదం):** హిందూ ధర్మం సనాతన ధర్మం.. మానవ సేవే మాధవ సేవ అన్నదే హిందూ ధర్మం సారమని మంత్రి నారా లోకేశ్ అన్నారు. సాటి మనుషులకు, సమాజానికి సేవ చేస్తే, ఆ దేవుడికి సేవ చేసినట్టేనని హిందూ ధర్మం చెబుతోందన్నారు. తిరుపతిలో జరిగిన అంతర్జాతీయ దేవాలయాల కన్వెన్షన్,ఎక్స్‌పో ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి లోకేష్.. మన దేశ



2



## యమునా నదికి మహర్దశ పట్టనుంది

### కాలుష్యం నుంచి బయటపడేసే ప్రయత్నం

**న్యూఢిల్లీ, (నినాదం):** నదులను దేవతలుగా కొలిచే మన దేశంలో జీవనదులు మురికి కూపాలుగా మారుతున్నాయి. ఇలాంటి సెంటిమెంట్లు ఏవీ లేని యూరప్, అమెరికా వంటి పశ్చిమ దేశాల్లో నదులను అత్యంత శుభ్రంగా కాపాడుకుంటున్నారు. ఆ దేశాల్లో అనుసరిస్తున్న విధానాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మన దేశంలోనూ అందిపుచ్చుకుని నదులను కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. నదీమతల్లులకు ప్రతిరోజూ హారతి ఇస్తున్న దేశంలో..

వివరాలు 2లో..

# మిర్చి రైతులను పట్టించుకోని బాబు

మా హయాంలో.. రైతులు నష్టపోకుండా గిట్టుబాటు ధర కల్పించాం. రూ.21 వేల నుంచి రూ. 27 వేల దాకా వచ్చేది. పెట్టుబడి సాయం చేసి రైతులకు అండగా నిలిచాం. వైఎస్సార్‌సీపీ హయాంలో రైతే రాజు. కానీ, కూటమి ప్రభుత్వం రైతును దగా చేసింది. ఈ ప్రభుత్వం పెట్టుబడి సాయం సాయం ఇవ్వలేదు. రైతులకు సున్నా వడ్డీ రాని పరిస్థితి నెలకొంది. గతంలో కల్తీ విత్తనాలు అమ్మితే భయపడేవారు. ఇప్పుడు సర్కారే దగ్గరుండి కల్తీ విత్తనాలు అమ్మిస్తోంది. ప్రైవేటు డీలర్లు 500 ఎక్కువ ధరకు ఎరువులు అమ్ముతున్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు లభించడం లేదని అన్నారు. మిర్చి రైతుల అవస్థలను చంద్రబాబు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. రైతులు పండిరచిన పంటను కూడా అమ్ముకోలేని పరిస్థితి ఉందన్నారు. మిర్చి పంటకు కనీసం రూ.11 వేలు కూడా గిట్టుబాటు ధర లేదు. ఆర్బీకే వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. ఈ ఏడాది దిగుబడి కూడా బాగా తగ్గిపోయింది. రైతులను దళారీలకు అమ్మేసే పరిస్థితి కనిపిస్తోంది. ఎరువులను బ్లాక్‌లో కొనాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. జగన్ గుంటూరు పర్యటన నేపథ్యంలో భారీగా జనం తరలి వచ్చారు. మిర్చి యార్డ్ బయటకు వచ్చిన వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతుండగా .. సీఎం అంటూ నినాదాలతో ఆ ప్రాంతమంతా మారుమోగిపోయింది. దీంతో ఆయన ఏం మాట్లాడుతున్నారో వినిపించకుండా పోయింది. ఆపై పక్కకు వచ్చిన ప్రజల నినాదాల నడుమే మీడియాతో బిగ్గరగా మాట్లాడాల్సి వచ్చింది. ఈ క్రమంలో 'కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్క రైతూ సంతోషంగా లేదు ' అని వైసిపి అధినేత జగన్ విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు చాలా కష్టాలు పడుతున్నారని అన్నారు. ఏ ఒక్క రైతూ సంతోషంగా లేదని చెప్పారు. ఏ పంటకూ గిట్టుబాటు లేకుండా పోయిందని, దీంతో రైతులు బతికే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం పెట్టుబడి సాయం ఇవ్వలేదనీ, రైతులకు సున్నా వడ్డీ రాని పరిస్థితి నెలకొందని అన్నారు. మిర్చి రైతుల అవస్థలను చంద్రబాబు ఏమాత్రం పట్టించుకోవడం లేదని జగన్ ధ్వజమెత్తారు. రైతులు పండించిన పంటను కూడా అమ్ముకోలేని పరిస్థితి ఏర్పడిరదన్నారు. ఈ ఏడాది దిగుబడి కూడా బాగా తగ్గిపోయిందన్నారు. రైతులను దళారీలకు అమ్మేసే పరిస్థితి కనిపిస్తోందని, ఎరువులను బ్లాక్‌లో కొనాల్సిన పరిస్థితి ఏర్పడిరదని అన్నారు. చంద్రబాబు ఇప్పటికైనా కళ్లు తెరవాలని జగన్ అన్నారు. రాబోయే రోజుల్లో రైతులకు అండగా వైసిపి ఉద్యమిస్తుందని వైఎస్ జగన్ తెలిపారు.

**ఎన్నికల కోడ్.... నిబంధనలు బేఖాతర్**

వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు బుధవారం గుంటూరు పర్యటనలో భాగంగా మిర్చి యార్డ్ కు వెళ్లి రైతులను పరామర్శించారు. ఎన్నికల కోడ్ కారణంగా రాజకీయ సమావేశాలు, సభలకు అనుమతి లేదని, జగన్ గుంటూరు పర్యటనకు రావద్దని, ఈసీ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినా వాటిని జగన్ భేఖాతరు చేశారు. జగన్ రాక నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు జై జగన్ అంటూ వీరంగం సృష్టించారు.రైతులను పరామర్శించి.. వారితో మాట్లాడిన అనంతరం ప్రతిపక్ష నేతకు ప్రోటోకాల్ ఇవ్వటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆరోపించారు. ఎన్నికల కోడ్ అంటూ కనీసం పోలీస్ అధికారులు లేకుండా చేశారని అన్నారు. రాష్ట్రంలో ఏ పంటకు కనీసం మద్దతు ధర లేదని, మిర్చి రైతుల పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు. తమ ప్రభుత్వంలో అత్యధిక మద్దతు ధర ఇచ్చి రైతుల్ని ఆదుకున్నామని చెప్పారు. ఇప్పుడు రైతు సమస్యలపై మాట్లాడటానికి వస్తుంటే అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ 'తప్పకుండా మా ప్రభుత్వం వస్తుంది.... ఆరోజు చంద్రబాబుకి కనీసం సెక్యూరిటీ లేకుండా చేయగలం.. సచివాలయానికి మిర్చి యార్డ్‌కు ఎంత దూరం ఉంది... రైతుల కష్టాలు కనీసం నీకు పట్టడం లేదు'

అని జగన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. కృష్ణా, గుంటూరు జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉందని రాజకీయ నేతలు ఎలాంటి సభలు, సమావేశాలు నిర్వహించరాదని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో జగన్ గుంటూరు పర్యటన కోసం మంగళవారం ఈసీకి అనుమతి కోరారు. అందుకు ఈసీ నిరాకరించింది. ఎన్నికల కోడ్ అమలులో ఉందని పర్యటించవద్దని ఆదేశించింది. ఈసీ ఆదేశాలను జగన్ ఉల్లంఘించి.. బుధవారం గుంటూరులో పర్యటించారు. యార్డ్‌లోకి వస్తే కేసులు నమోదవుతాయని గుంటూరు జిల్లా కలెక్టర్ హెచ్చరించినా వాటిని జగన్, వైఎస్సార్‌సీపీ నేతలు పట్టించుకోలేదు. అధికారుల ఆదేశాలు లెక్కచేయకుండా జగన్ గుంటూరు మిర్చి యార్డ్‌కు వెళ్లారు. ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో మిర్చి యార్డులో రాజకీయ ఫోటోలు, ఫ్లెక్సీలు, సమావేశాలు నిర్వహించడం నిషేధం అంటూ అధికారులు మైకులో ప్రచారం చేశారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామంటూ ఎన్సౌన్‌మెంట్ చేశారు. అయితే జగన్ పర్యటన జరిపేందుకు పార్టీ నేతలు ఏర్పాట్లు చేశారు. ఎలాగైనా జగన్ గుంటూరు పర్యటనకు వస్తారని ఆ పార్టీ నేతలు స్పష్టం చేశారు.

# యమునా నదికి మహర్దశ పట్టనుంది

నదీ జన్మస్థానం నుంచి సముద్రంలో కలిసే వరకు అడుగడుగునా దేవతగానే భావించాలి. అప్పుడే నదిని కలుషితం చేయకూడదన్న భావన ప్రతి ఒక్కరిలోనూ కలుగుతుంది. ఒకసారి నదిని శుభ్రంగా కాపాడుకోగల్గితే.. ఆ తర్వాత సుందరీకరణ పనులు కూడా చేపట్టేందుకు ఆస్కారం ఉంటుంది. యమునా నదిలో కాలుష్యం స్థాయిలు నానాటికీ పెరిగిపోయింది. చఠ్ పూజ, మౌని అమావాస్య వంటి పర్వదినాల్లో నదీ స్నానాలు చేసే ఉత్తరాదివాసులకు మురికి కాలువను తలపించేలా మారిన యమునా నది ఒక శాపంగా మారింది. దీన్ని దృష్టిలో పెట్టుకున్న కమలదళం, ఎన్నికల్లో ఈ అంశాన్ని విస్తృతంగా ప్రస్తావించి తాము అధికారంలోకి వచ్చిన వెంటనే యమునా నది శుద్ధి పనులు చేపడతామని ప్రకటించింది. ఈ నెల 16 నుంచే యమునా నది శుద్ధి పనులను ప్రారంభించింది. ఢల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన ప్రచారాంశంగా మారిన యమునా నది శుద్ధి పనులు ప్రభుత్వం ఏర్పాటు కంటే ముందు నుంచే ప్రారంభమయ్యాయి. ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ యమునా నది శుద్ధి చేస్తామంటూ హామీ ఇచ్చింది. 2020లో ఆమ్ ఆద్మీ పార్టీఈ హామీ ఇచ్చినప్పటికీ.. ఐదేళ్లలో అమలు చేయలేకపోయింది. ఈ నెల 20న కొత్త ముఖ్యమంత్రి సహా మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేయనుంది. ఈలోగా ఢల్లీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కీలక నిర్ణయాలు తీసుకుని అమలు చేస్తున్నారు. యమునా నది ఉత్తరాఖండ్‌లో హిమాలయాలను వీడిన తర్వాత హర్యానా, యూపీ సరిహద్దుల మీదుగా ప్రవహించి ఢల్లీనగరాన్ని చేరుకుంటుంది. ఇక్కడి వరకు సాగించే ప్రయాణంలో నది పెద్దగా ఎక్కడా కలుషితం కావడం లేదు. కానీ ఎప్పుడైతే ఢల్లీలోకి ప్రవేశిస్తుందో.. అక్కణ్నుంచే నదికి కష్టాలన్నీ మొదలవుతున్నాయి. 3 కోట్లకు పైగా జనాభా నివసిస్తున్న ఢల్లీ–నేషనల్

క్యాపిటల్ రీజయన్ నుంచి అనునిత్యం మురుగు, పారిశ్రామిక వ్యర్థాలు వచ్చి నదిలో కలుస్తున్నాయి. ఢల్లీని దాటిన తర్వాత మథుర, ఆగ్రా నగరాల నుంచి కూడా పెద్ద మొత్తంలో మురుగు, పారిశ్రామిక వ్యర్థాలు వచ్చి చేరుతున్నాయి. ఢల్లీలో 57 కి.మీ మేర ఈ నది ప్రవహిస్తోంది. ప్రభుత్వం ఢల్లీలో ప్రవహించినంత మేర శుభ్రం చేయాలని నిర్ణయించుకుంది. ఇందుకోసం 4 అంచెల ప్రణాళికతో ప్రభుత్వం ముందుకెళ్తోంది. వాటిలో ఇప్పటికే కలగలిసిపోయిన కాలుష్యం చెత్తను తొలగించడం ఒకెత్తయితే, ఇకపై నదిలో కలుషిత జలాలు, మురుగు చేరకుండా నిరోధించడం మరో ఎత్తు. ఇప్పటికే టన్నుల కొద్దీ చెత్త యమునా నదిలో ఉంది. దాన్ని శుభ్రం చేయడం కోసం ఫిబ్రవరి 16న యంత్రాలతో క్లీనింగ్ ఆపరేషన్ మొదలుపెట్టారు. ట్రాష్ స్కిమ్మర్లు, వీడ్ హార్వెస్టర్లు, డ్రెడ్జి యుటిలిటీ యూనిట్లతో నదిని శుభ్రం చేయడం ప్రారంభించారు.

# కాళ్లకు సంకెళ్లు..చేతులకు బేడీలు

**వాషింగ్టన్:** విమానం ఎక్కే ముందు వలసదారులకు సంకెళ్లు వేయడాన్ని వీడియోలో చూడవచ్చు. 41 సెకన్ల వీడియోను ఎక్స్ సిఈఓ ఎలెన్ మస్క్ తన ఖాతాలో షేర్ చేస్తూ.. 'హహా వావ్' అనే వ్యాఖ్య చేశారు. చేతులు, కాళ్ళు కట్టి వలసదారులను బందీ లుగా ఉన్నట్లుగా, కఠినంగా తనిఖీ చేస్తున్నట్లు వీడియోలో ఉంది. మానవ హక్కులను పూర్తిగా ఉల్లంఘించే షాకింగ్ దృశ్యాలు బయటకు వచ్చాయి. ట్రంప్ వలసదారులను బహిష్కరించే విధానానికి వ్యతిరేకంగా అనేకచోట్ల నిరసనల జరుగుతున్న నేపథ్యంలో ఈ వీడియోను విడుదల చేశారు. అదే సమయంలో ట్రంప్ ప్రభుత్వం 300 మందికి పైగా వలసదారులను పనామాలోకి అక్రమంగా తరలించింది. బహిష్కరించబడిన వారిలో ఎక్కువ మంది ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్, చైనా వంటి దేశాల నుండి వచ్చారు. వారి మొబైల్ ఫోన్లు, పాస్‌పోర్ట్‌లు జప్తు చేయబడ్డాయి. వారిని పనామాలో నిర్బంధంలో ఉంచారు. నివేదికల ప్రకారం, పనామాను స్వాధీనం చేసుకునేందుకు ట్రంప్ ఒత్తిడి వ్యూహంలో భాగంగా వలసదారులను పనామాలోకి అక్రమంగా తరలించారు. భారతదేశంతో సహా ఆసియా దేశాల నుండి వలస వచ్చిన వారిని అమెరికా బహిష్కరిస్తున్నందున, తాత్కాలిక ఆశ్రయాన్ని సిద్ధం చేయడానికి సిద్ధంగా ఉన్నామని కోస్టారికా మంగళవారం అధికారికంగా ప్రకటించింది. మొదటి దశలో 200 మంది ప్రయాణికులతో కూడిన విమానం బుధవారం దేశంలోని జువాన్ శాంటామారియా అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటుంది.

# మిర్చి రైతులను ఆదుకోండి



గుర్తించాలని కోరారు. 50 శాతం నిష్పత్తిలో కాకుండా వందశాతం నష్టాన్ని కేంద్రం భరించాలని పేర్కొన్నారు. ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రైతులను ఆదుకోవాలని చంద్రబాబు కోరారు. గడిచిన 10 ఏళ్లుగా మిర్చి ఉత్పత్తి, ధరలపై వివరాలను సీఎం సమర్పించారు. ఇదిలా వుంటే ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నత విద్య సరికొత్త అధ్యాయాన్ని సూచిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. వైస్ ఛాన్సలర్లను పూర్తి మెరిట్ ఆధారంగా నియమించామని తెలిపారు. భావి పౌరులను తీర్చిదిద్దడంలో ఉన్నత విద్య కీలక పాత్ర పోషిస్తోందన్నారు. గత పాలనలో రాజకీయ ప్రభావం, లాబీయింగ్‌తో వీసీల నియామక పక్రియ బలహీనపడిరదని విమర్శించారు. తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెరిట్ ఆధారిత వ్యవస్థ.. సేవ చేయడానికి అర్హులైన వ్యక్తులను నియమించేలా చేస్తుందన్నారు. సామాజిక న్యాయాన్ని ప్రోత్సహిస్తూనే ఈ విధానం ఇప్పటికే ఫలితాలను అందిస్తోందని సీఎం వెల్లడిరచారు. మొదటిసారిగా ఎస్టీ మహిళ ప్రొఫెసర్ ప్రసన్నశ్రీ వైస్ ఛాన్సలర్‌గా నియమితుల య్యారన్నారు. ఇది విద్య, సామాజిక న్యాయానికి గర్వకారణమైన మైలురాయిగా సీఎం పేర్కొన్నారు. కొత్తగా నియమితులైన వైస్ ఛాన్సలర్లందరినీ సీఎం అభినందించారు. విద్య, విజ్ఞానాన్ని అభివృద్ధి చేయడంలో వారి పదవీకాలం విజయవంతం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు.

# పాక్ బలోచిస్థాన్‌లో కిరాతకం

**లాహోర్:**

పాకిస్థాన్ లో దారుణం చోటుచేసుకుంది. ఓ దుండగుడు పంజాబ్ ప్రావిన్స్‌కు చెందిన ఏడుగురిని వరుసగా నిలబెట్టి కాల్చి చంపాడు. బలూచిస్థాన్‌లోని రక్నీలో ఈ ఘటన చోటుచేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. పంజాబ్ ప్రావిన్స్‌కు చెందిన 45 మంది బస్సులో ప్రయాణిస్తున్నారు. ఆ సమయంలో ఓ దుండగుడు బస్సు ఆపి టైర్లలోని గాలి తీసేశాడు. వాహనంలోకి ప్రవేశించి.. అందరినీ గుర్తింపుకార్డులు చూపించాలని డిమాండ్ చేశాడు. అనంతరం ఏడుగురుని బస్సు నుంచి కిందికి దింపి.. వరుసగా నిలబెట్టి కాల్చి చంపేశాడు. ఈ దాడిని తామే చేసినట్లు ఇప్పటివరకు ఏ సంస్థ ప్రకటించలేదని అక్కడి సీనియర్ ప్రభుత్వాధికారి తెలిపారు. ఇటీవల పాక్ సైన్యంపై బలోచ్ లిబరేషన్ ఆర్మీ భారీ ఆత్మహుతి దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో ఆరుగురు సైనికులు మరణించారని ఇస్లామాబాద్ పేర్కొనగా.. 47 మందిని మట్టుబెట్టామని బలోచిస్థాన్ తెలిపింది.

# అబద్ధాలతో జగన్ రాజకీయ డ్రామాలు

సాగు ఖర్చులు పెరిగాయి. పని లేకపోవడంతోనే జగన్ అనవసర విమర్శలు చేస్తున్నారు. ఐదేళ్లూ నాటకాలాడి ఇప్పుడేమో ప్రేమ ఒలకబోస్తున్నారు. జగన్ పాలనలో వ్యవసాయశాఖను పట్టించుకున్న పాపానపోలేదని విమర్శించారు. ఆదాయం తెచ్చే శాఖలకు జగన్ తాళం వేసి బిగించారు. ఇప్పుడు ఆయన వాటి గురించి మాట్లాడుతున్నారు. ఐదేళ్ల పాలనలో జగన్ రైతుల కోసం ఒక్క మంచి పని చూడా చేయలేదు. ఈ 8 నెలల్లో ఎరువులు బఫర్ స్టాక్ పెట్టాం. ప్రకృతి విపత్తుల సమయంలో జగన్ ఏనాడూ పైసా ఇవ్వలేదు. మేం వెంటనే పరిహారం చెల్లించాం. రైతులకు మేలు చేయాలనేదే కూటమి ప్రభుత్వం ఆలోచన' అని అచ్చెన్నాయుడు అన్నారు.

# విజయగౌరిని గెలిపించడి

**విశాఖపట్టణం,(నినాదం):** ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ప్రజాపక్షంగా ఉండే అభ్యర్థిని ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిపించాలని పిడిఎఫ్ మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం విజ్ఞప్తి చేశారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పదవికి పోటీ చేస్తున్న పిడిఎఫ్ బలపరిచిన కోరెడ్ల విజయ గౌరి ప్రజాపక్షంగా ఉంటారని ఆయన చెప్పారు. బుధవారం అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ? 2007లో శాసన మండలి పునరుద్ధరించిన తర్వాత గెలుపొందిన ఎమ్మెల్సీలు ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్)గా ఏర్పడి ఉపాధ్యాయులు, అధ్యాపకులు, లెక్చరర్ల సమస్యలు, వారి ఉద్యోగ భద్రతపై ఎంతగానో కృషి చేశారన్నారు. పిడిఎఫ్ తరపున పోటీ చేసే ఏ ఒక్క అభ్యర్థి కూడా ఎన్నికల్లో డబ్బు ఖర్చు చేయబోరని, విరాళాలు వసూలు చేయరన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు రాజకీయాలతో ఎటువంటి సంబంధం లేదన్నారు. పిడిఎఫ్ తరపున గెలుపొందే అభ్యర్థి భిన్నమైన వాణిని మండలిలో వినిపిస్తారని, ఇది తమ విధానం అన్నారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీగా పనిచేసిన తాను, అలాగే మిగిలిన పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఇదే విధానాన్ని అమలు చేసి నిరూపించడం జరిగిందన్నారు. ఎన్నికలలో విలువలను ప్రచారం చేస్తామన్నారు. ఇష్టం వచ్చిన విధంగా పాఠశాలల విలీనం సరికాదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా, ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులు, లెక్చరర్లు 1,24,000 మంది ప్రైవేటు టీచర్ల సమస్యలు దారుణంగా ఉన్నాయన్నారు. వీరికి పిఎఫ్, ఇన్సూరెన్స్, హెల్త్ కార్డులు వంటి సౌకర్యాలు లేవన్నారు. వీరిని కనీసం ఉద్యోగులుగా ప్రభుత్వం గుర్తించడం లేదన్నారు. గతంలో తాను ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు 2018లో ప్రైవేటు టీచర్ల సమస్యలపై తీవ్ర స్థాయిలో పోరాటం చేయడం జరిగిందన్నారు. వీరికి సంక్షేమ బోర్డు, వేతన బోర్డు, ప్రత్యేక పెన్షన్, హెల్త్ కార్డులు ఇవ్వాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీలు పోరాటం చేయడం జరిగింది అన్నారు. వీటిలో కొన్ని అమలు చేసేందుకు ఇస్తామని అంగీకరించిన ప్రభుత్వం ఇంతవరకు ఇవ్వలేదు అన్నారు. ఇటువంటి సమస్యలను పరిశీలించి, పరిష్కారం కోసం కృషి చేసే పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి విజయ గౌరీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పైన, ప్రజా సమస్యల పైన ధర్నాలు, పికెటింగులు వంటి కార్యక్రమాల్లో పాల్గొని అరెస్టు అయిన సందర్భాలు ఉన్నాయన్నారు. మరో ఆరు సంవత్సరాల పాటు ఉపాధ్యాయురాలిగా కొనసాగే అవకాశం ఉన్నప్పటికీ, ఉపాధ్యాయ రంగానికి ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందుకోవాలని ఉద్దేశంతో ఆమె తన ఉద్యోగానికి రాజీనామా చేసి పోటీలో ఉన్నారని చెప్పారు. ఆమెకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు మురళీధర్ పాల్గొన్నారు.

# 11 సీట్లు ఇచ్చి ప్రజలే జగన్ బట్టలూడదీశారు

ఆయన మారలేదన్నారు. వినుకొండలో కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మీడియాతో మాట్లాడుతూ మంగళవారం జగన్ చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ప్రజలు అధికారం నుంచి దించి రోడ్డుపై నిలబెట్టినా జగన్‌కు బుద్ధి రాలేదు. హత్యలు, కిడ్నాప్‌లు, దుర్మార్గాలు చేసిన వాళ్లను జైలుకెళ్లి మరీ ఎవరైనా పరామర్శిస్తారా? జగన్ చట్టాన్ని గౌరవించేవాడైతే ఇలాంటి సంఘ విద్రోహశక్తులను వెనకేసుకొస్తారా?వైకాపా పాలనలో ఏనాడూ పోలీసులు, ఉద్యోగులను గౌరవించలేదు. ఐఏఎస్, ఐపీఎస్‌లనూ ఇబ్బంది పెట్టారు. పోలీసులపై జగన్ నోరు పారేసుకోవడాన్ని ఎట్టి పరిస్థితుల్లో క్షమించలేం. ఆయన్ను నమ్మిన విశాల్ గున్నీ, పీఎస్ఆర్ ఆంజనేయులు, కాంతి రాణా టాటా పరిస్థితి ఏమైందో గమనించాలి. నటి జెత్వానీ, రఘురామకృష్ణరాజు కేసుల్లో తప్పులు చేసిన అధికారులు జైలుకు వెళ్లాల్సి వచ్చింది. రాష్ట్రంలో రౌడీయిజం, గూండాయిజం, గుట్కాలు, గంజాయి కనపడకుండా చేసిన పోలీసుల్ని శభాష్ అనాల్సింది పోయి దుర్భాషలాడడం దుర్మార్గం. చంద్రబాబు పాలనలో పోలీసు విభాగం గౌరవం పెరిగింది. కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు, అభివృద్ధితో పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఆలపాటి గెలుపు ఎప్పుడో ఖాయమైంది. పట్టభద్రులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులంతా ఆలపాటికి, కూటమి ప్రభుత్వానికి అండగా ముందుకు రావడం మంచి పరిణామం. గత ప్రభుత్వంలో నిరుద్యోగులను గాలికి వదిలేస్తే కూటమి ప్రభుత్వం వచ్చాక జాబ్ మేళాలు పెట్టి ఉద్యోగాలు ఇప్పిస్తున్నాం. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుతో 4 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించనున్నాం' అని జీవీ ఆంజనేయులు తెలిపారు.

# వీడిన ఉత్కంఠ

ఆమె ఢిల్లీ సీఎంగా ప్రమాణస్వీకారం చేస్తారు. ముందునుంచీ ఆమె పేరుపైనే ప్రధాని మోడీ, అమిత్ షాలు మొగ్గు చూపారు. విద్యార్థి దశ నుంచి బిజెపి రాజకీయాలతో పెనవేసుకున్న రేఖాగుప్తాను బిజెపి అధిష్టానం గుర్తించి సిఎం పీఠంపై కూర్చోబెట్టింది. ఢిల్లీఎన్నికలు 5న జరగగా ఫిబ్రవరి 8వ తేదీన ఫలితాలు వెల్లడైనప్పటినుంచి ఢిల్లీసీఎంగా బీజేపీ ఎవరిని ఎంపిక చేస్తుందనే ఉత్కంఠ కొనసాగుతూ వచ్చింది.ఈ క్రమంలో బుధవారం సమావేశమైన బీజేపీ శాసనసభ పక్షం సీఎం అభ్యర్థిని ఎన్నుకుంది. రేఖాను ఎంపిక చేసినట్లు ప్రకటించారు. గురువారం రామ్‌లీలా మైదానంలో జరిగే ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో పాటు ఎన్డీయే పాలిత రాష్ట్రాల సీఎంలు హాజరవుతారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొంటారు. ఢిల్లీ సీఎం ఎంపిక కోసం కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్, బీజేపీ జాతీయ కార్యదర్శి ఓపీ దన్కర్‌ను బీజేపీ అధిష్టానం నియమించింది. ఢిల్లీ బీజేపీ ఎమ్మెల్యేలతో సమావేశమైన ఈ ఇద్దరు పరిశీలకులు శాసనసభ్యుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అదే సమయంలో అధిష్టానం నిర్ణయాన్ని సభ్యుల ముందుంచారు. చివరిగా ఏకగ్రీవంగా రేఖా గుప్తా పేరును ఢల్లీ సీఎంగా ఎన్నుకున్నారు.

# మనవసేవే మాధవసేవ అన్నది మన హైందవర ధర్మం

సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో గొప్పవని అన్నారు. ఇప్పుడు ప్రపంచం మొత్తం మన వైపు చూస్తుందన్నారు.. మన సంస్కృతిలో ఆలయాలు, పండుగలు, పూజలు అనేది కీలకమైన భాగం అని వెల్లడిరచారు.. ఎంత టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వచ్చినా మానవ సమాజాన్ని నడిపించేది ఆ దేవదేవుడేనని అన్నారు. ఇస్రో శాస్త్రవేత్తలు సైతం.. వారి ప్రయోగం సక్సెస్ కావాలని చెంగాలమ్మ ఆలయంలోనో.. తిరుమల శ్రీవారి ఆలయంలోనో ముందు రోజు పూజలు చేస్తారు. నమ్మకం మాత్రమే గాక ఇదొక నిజం. అందుకే ప్రజల్లో భక్తి భావాన్ని పెంచేందుకు ప్రభుత్వాలు, దేవాలయ వ్యవస్థలు, సంస్థలు కృషి చేయాలి.. దీని ద్వారా సమాజంలో మంచిని పెంచవచ్చన్నారు. పిల్లలకు గంటలకు గంటలు ఫోన్లు, ట్యాబ్ లు ఇచ్చే పద్ధతికి స్వస్తి చెప్పాలని సూచించారు నారా లోకేష్.. ఆ సమయంలో మన పురాణాలు, మన దేవుళ్లు, మన పండుగలు, ఆచారాల గురించి చెప్పే పుస్తకాలు ఇవ్వాలని.. సూపర్ మ్యాన్, స్పైడర్ మ్యాన్ ల కంటే మన హనుమాన్ శక్తివంతుడు అని చెప్పాలన్నారు. హారీపోర్టర్ కథల కంటే మన పురాణాల్లో ఉన్న కథలు ఇంకా బాగుంటాయని వివరించాలి. ఎవెంజర్స్ ఎండ్ గేం, క్యాప్టెన్ అమెరికా, అవతార్ సినిమాల కంటే.. మన శ్రీకృష్ణుడి లీలలు, మన శ్రీ రాముడి గొప్పతనం గురించి చెప్పాలి. అందరం కలిసి సంస్కృతిని కాపాడుకోవాలన్నారు.. వాట్సాప్ ద్వారా ఆలయాల సేవలు, డ్రోన్ నిఘా వంటి సాంకేతిక ఆధారిత కార్యక్రమాలతో మన ఆధ్యాత్మిక సంప్రదాయాలను కాపాడుతూ.. ఆలయాల పాలనా వ్యవస్థను ఆధునీకరించడంలో ఏపీ ప్రభుత్వం ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. శ్రీవారి దర్శనానికి భక్తులు బారులు తీరకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేశ్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ ఎక్స్‌పోలో భాగంగా నిపుణుల మధ్య ఆలయాలపై చర్చలు, వర్క్‌షాపులు నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. తిరుమలలో టికెట్ బుకింగ్, ఆలయ సర్వీసులు మరింత సరళతరం చేస్తామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి వచ్చాయని, భక్తులను ఆలయాలకు మరింత చేరువ చేసే దిశగా చర్యలు చేపడతామన్నారు. డ్రోన్లు, ఏఐ వినియోగంతో భక్తుల రద్దీ నియంత్రణకు చర్యలు తీసుకుంటామన్నారు. తిరుపతి ఘటన దృష్ట్యా భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎం ఆదేశించారని తెలిపారు.

# శ్రీశైలంలో శివరాత్రి శోభ


బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. భారీగా భక్తులు తరలిరానున్న నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లు చేశారు. భక్తులకు అదనపు క్యూ లైన్ల నిర్మాణం, తా త్కాలిక వసతి, పార్కింగ్ ఏర్పాటు చేశారు. ఆల య పరిధిలో స్వాగత తోరణాలను ఏర్పాటు చేయ డంతో కొత్త కళను సంతరించుకుంది. బుధవారం రాత్రి 7 గంట లకు బ్రహ్మోత్సవాలకు సకల దేవతలను ఆహ్వానిస్తూ ఆలయ ప్రధాన ధ్వజ స్తంభంపై ధ్వజపటాన్ని ఆవిష్కరించనున్నారు. ఉత్సవాలు ఫిబ్రవరి 19 నుంచి మార్చి ఒకటో తేదీ వరకు.. అంటే మొత్తం 11 రోజుల పాటు కొనసాగనున్నా యి. ఈ వేడుకల కోసం ఆలయ యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. శ్రీశైలం ఆలయం రంగురంగుల విద్యుత్ దీపాలతో పెయింటింగ్‌లతో సర్వాం గ సుందరంగా ముస్తాబయింది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు భక్తులు తెలుగు రాష్ట్రాల నుంచే కుండా దేశంలోని వివిధ ప్రాం తాల నుంచి సైతం లక్షలాదిగా పాదయాత్ర చేస్తూ నల్లమల కొండలు దాటుకుని శ్రీశైలం తరలివస్తారు. శ్రీశైలం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బం దులు కలుగకుండా భక్తుల సౌకర్యార్థం దేవస్థానం అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. తాగు నీరు, వసతి, వైద్యం, శ్రీస్వామి అమ్మవారి దర్శనానికి ప్రత్యేక క్యూలైన్లు.. వారికోసం శ్రీశైలానికి 10 కిలోమీటర్లు దూరంలోని కైలాశ ద్వారం, భీమునికొలను, హటకేశ్వరం మెట్ల మార్గంలో వచ్చే భక్తులు సేద తీరేందుకు భారీ షెడ్లు నిర్మించారు. తాగేందుకు చినీటి ట్యాంకర్లను సిద్ధం చేశారు. పాదయాత్రతో వచ్చే భక్తుల కోసం మట్టి రోడ్లను మరమ్మత్తులు చేసి రోడ్డుపొడువున గ్రావల్ పోసి ట్రాక్టర్లతో చదును చేయించారు. పలుసార్లు భక్తు లు పాదయాత్రగా నడిచి వచ్చే బైర్లుటి, నాగులుటి వెంకటాపురం కైలాసద్వారం, భీముని కొలనను ఈవో శ్రీనివాసరావు అధికారులతో స్వయంగా వెళ్లి పర్యవేక్షించారు. దీంతోపాటు ఈ సంవత్సరం భక్తులకు 24 తేదీ నుంచి 27వ తేదీ వరకు ఉచితంగా లడ్డును ఇవ్వనున్నట్లు యువ శ్రీనివాసరావు తెలిపారు ఉత్సవాలలో రోజుకు కోటి 35 లక్షల లీటర్ల నీటిని భక్తులు కు సరఫరా చేయనున్నట్లు తెలిపారు. టూరిస్ట్ బస్టాండు, శివదీక్ష శిబిరాలు, ఆలయ ముందు భాగంలో భక్తులు విశ్రాంతి కోసం భారీ షేడ్లు, షామియానలు ఏర్పాటు చేసారు.

# నాటు సారాపై యుద్ధానికి నవోదయం

ఒంగోలు: నాటు సారాపై యుద్ధం చేయడానికి 'నవోదయం 2.0' కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.నాటుసారా తయారీ, వినియోగాన్ని నిర్మూలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నవోదయం -2.0 కార్యక్రమాన్ని ఒంగోలు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి తో కలిసి ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. 2016లో నవోదయం కార్యక్రమంతో దాదాపు 10 జిల్లాల్లో నాటు సారాను నిర్మూలించామన్నారు. తరువాత వచ్చిన ప్రభుత్వం నవోదయాన్ని పట్టించుకోలేదని తెలిపారు. గంజాయి, డ్రగ్స్, నాటుసారా విషయంలో యువత అప్రమత్తంగా ఉండాలని, గంజాయి, డ్రగ్స్ ఎక్కడ కనిపించినా, ఎక్కడ అమ్మకాలు జరుగుతున్నా టోల్ ఫ్రీ నెంబర్ 14405, 1972కు సమాచారం అందించాలని కోరారు. మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ.. యువత నిర్వీర్యం కాకూడదనే ఆలోచనతోనే ప్రభుత్వం ఇన్ని చర్యలు చేపట్టిందని, ఎక్సైజ్ అధికారులు ఇదే స్ఫూర్తితో క్షేత్రస్థాయిలో పనిచేయాలని కోరారు. ముందుగా నాటు సారా, డ్రగ్స్, గంజాయి వినియోగించడం వలన కలిగే దుష్ప్రభావాలను తెలియజేస్తూ సమాజంలో చైతన్యం నింపేలా రూపొందించిన ప్రత్యేక గీతాన్ని మంత్రులు విడుదల చేశారు.



# ప్రయాణికులకు శుభవార్త




హైదరాబాద్: ప్రయాణికులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ) విజయవాడ రూట్‌లో ప్రయాణించే వారికి ఈ గుడ్‌న్యూస్ అందించింది. హైదరాబాద్–విజయవాడ మార్గంలో ప్రత్యేక రాయితీలను ప్రకటిస్తున్నట్లు తెలంగాణ ఆర్టీసీ వెల్లడిరచింది. లహరి– నాన్ ఏసీ స్లీపర్ కమ్ సీటర్, సూపర్ లగ్జరీ సర్వీసుల్లో 10 శాతం రాయితీ, అదే రాజధాని ఏసీ బస్సుల్లో 8 శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు టీజీఆర్టీసీ తెలిపింది. ఈ మేరకు బుధవారం ఆర్టీసీ యాజమాన్యం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ రాయితీతో కల్పించే డిస్కౌంట్ సదుపాయాన్ని ప్రయాణికులు వినియోగించుకోవాలని సూచించింది. టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ కోసం అధికారిక వెబ్‌సైట్‌ని సందర్శించాలని సూచించింది. ఈ విషయాన్ని టీజీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ (ట్విట్టర్) వెల్లడిరచారు. విజయవాడ రూట్‌లో ప్రయాణించే వారికి టికెట్లపై ఆర్టీసీ డిస్కౌంట్ ఇస్తున్నట్లు తెలిపారు.



## సమర్థ నాయకత్వమే
# కాంగ్రెస్ సమస్య !

గుర్రం ఎంత వడిగలదైనా..రౌతు సరిగా లేకపోతే అది కుంటుతూ నడుస్తుందని సామెత. ఇప్పుడు కాంగ్రెస్ పరిస్థితి అదే. కాంగ్రెస్ పార్టీకి సమర్థ నాయకత్వమే ఇప్పుడు లోపం. దానిని అందిపుచ్చుకునే ప్రయత్నం చేయడంలో రాహుల్ పెద్దగా పని చేయడం లేదు. ఆయన ఛరిష్మా పనిచేయడం లేదు. గత పార్లమెంట్‌లో ప్రతిపక్షహోదా కూడా దక్కని పార్టీకి ప్రజలు ఈ ఎన్నికల్లో ప్రతిపక్ష మోదా కల్పించారు. లోక్‌సభలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రతిపక్షనేతగా ఉన్నారు. అయితే ఆయనక ఈ దేశంపైనా, సమస్యలపైనా పెద్దగా అవగాహన లేకపోవడం ప్రజలు చేసుకున్న దురదృష్టంగా చెప్పుకోవాలి. సమర్థత లేకపోవడం వల్లనే లోక్‌సభలో ప్రజల సమస్యలపై గట్టిగా నిలదీయలేక చతికిల పడుతున్నారు. విపక్షనేత ఎంత సమర్థుడ యితే అంతగా అధికార పక్షం ఒళ్లు దగ్గర పెట్టుకుని పాలన చేస్తుంది. కాంగ్రెస్‌లో ఆ లక్షణాలు కనిపించడం లేదు. అలాంటి లక్ష్యం కూడా కానరావడం లేదు. కేవలం సొంత ఎజెండాతో పోవడం వల్లనే మోడీ మరింత బలోపేతం అవుతున్నాడు. కూటమిగా ఏర్పడ్డ ఇండియా కూటమి ఓ రకంగా చెప్పాలంటే విచ్ఛిన్నం అయ్యిందనే చెప్పాలి. ఆప్ అంటే కాంగ్రెస్‌కు పడదు. కాంగ్రెస్ అంటే మమతా బెనర్జీకి పడదు. నాయకుడు అన్నవాడు విపక్షంలో ఉంటే విపక్ష పార్టీలను కలుపుకుని పోవాలి. కానీ ర ఆహుల్‌లో అలాంటి నాయకత్వ లక్షనాలు మచ్చుకైనా కానరావడం లేదు. ఇకపోతే ప్రాంతీయ పార్టీలు అధికారం వెలగబెట్టడం, అప్పులు చేయడం, రాష్ట్రాలను దివాళా తీయించడం అలవాటుగా చేసుకున్నాయి. కెసిఆర్, జగన్ పాలనతో ఉభయ తెలుగు రాష్ట్రాలు ఆర్థికంగా దివాళా తీసాయి. క్రమక్రమంగా ఆయా ప్రాంతీయ పార్టీలను, వాటి నాయకులు రాష్ట్రాలను తమ సొంత ఆస్తులుగా,జాగీర్లుగా మార్చి ఏలుతున్నారు. అయితే వాటిని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారు. దానికి స్పష్టమైన సంకేతంగా మన ఉమ్మడి ఎపి అని వేరుగా చెప్పనక్కరలేదు. ఈ రెండు రాష్ట్రాల్లో కుటుంబ పెత్తనం, నేతల అహంకారం పెరిగిపోవడంతో ప్రజలు వారిని అధికారం నుంచి దూరం పెట్టారు. కర్నాటకలో ఓ వెలుగు వెలిగిన దేవెగౌడ, కుమారస్వామిల జేడీఎస్ ఇప్పుడు బిజెపికి తోకపార్టీగా మిగిలిపోయింది. ఇక మొన్నటి ఢల్లీ ఎన్నికల్లో ఆప్‌ను కూడా ప్రజలు ఊడ్చిపడేశారు. ఈ పరిస్థితులు చూస్తుంటే భవిష్యత్తులో పశ్చిమబెంగాల్లో మమత సారథ్యంలోని తృణమూల్ కాంగ్రెస్, బిహార్‌లో నితీష్ సారథ్యంలోని జేడీయూలకు ఇదే గతిపట్టినా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు. 2014కు ముందు దేశంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ స్థానాన్ని ఒక దశాబ్దం నుంచి ఆయా ప్రాంతీయ పార్టీలు ఆక్రమించు కున్నాయి. యూపిఎ కూటమిలోని పార్టీల అవినీతిని భూతద్దంలో చూపెట్టి రాజకీయాల్లోకి గోబెల్స్ ప్రచారంతో వచ్చిన అర్వింద్ కేజ్రీవాల్ సైతం నేడు అదే అవినీతి కేసులతో ప్రజల చేతిలో దెబ్బతిన్నాడు. ఇప్పుడు అవినీతి వ్యతిరేకత నినాదాన్ని తుడిచిపెట్టేశాడు. దేశానికి దిశా నిర్దేశం చేయగల సమర్థుడని నమ్మిన ప్రజలను కేజ్రీవాల్ మోసం చేశాడు. కాంగ్రెస్ ముక్త్ భారత్ అనే నినాదాన్ని నిజం చేయాలనే మోడీ కలలు ఏమాత్రం నెరవేరడం లేదు. ఎందుకంటే ప్రజలు మోడీ విధానాల పైనా గుర్రుగా ఉన్నారు. నిత్యావసర ధరల పెరుగుదల,నిరుద్యోగం, జిఎస్టీ వంటి సమస్యలను పట్టించుకోక పోవడంతో ప్రజలు మరోమారు కాంగ్రెస్‌కు ఊపిరి పోశారు. మోడీ సరిగా వ్యవహరించివుంటే కాంగ్రెస్‌కు ఈ అవకాశం కూడా వచ్చివుండేది కాదు. ఉత్తరాది హిందీ రాష్ట్రాల్లో బీజేపీకి కొంత అనుకూలించి అధికారంలోకి రాగలిగి నప్పటికీ బిజెపిలో భయాందోళనలను కలిగిస్తోంది. ఎందుకంటే దాదాపు పదేళ్ల తర్వాత పార్లమెంట్లో ప్రతిపక్ష హోదాను కాంగ్రెస్ దక్కించుకుంది. ఈ పరిణామాలు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ను బలీయ శక్తిగా నిలిపి జాతీయ రాజకీయాల్లో తన పూర్వవైభవానికి తీసుకొని రాకున్నా బిజెపికి డేంజర్ బెల్స్ కనిపించేలా చేశాయి. అయితే ఈ పరిణామాలతో బిజెపి మేల్కోవడం లేదు. అలాగే కాంగ్రెస్ కూడా సమర్థంగా పనిచేయడం లేదు. అవినీతి వ్యతిరేక ప్రచారంతో దూసుకువచ్చిన కేజ్రీవాల్ సైతం కొట్టుకు పోవడంతో భారత రాజకీయాల్లో ఇప్పుడు పెద్ద అగాథం ఏర్పడిరది. దేశంలో కాంగ్రెస్, బీజేపీలను ఎదుర్కొనే సత్తా ప్రాంతీయ పార్టీలకు లేదు. ఉమ్మడిగా పోరాడలన్న ధైర్యం కాంగ్రెస్‌లో లేదు. సామర్థ్యం ఉన్న నాయకుడు గా రాహుల్ గాంధీ రాణించడం లేదు. పెద్ద రాష్ట్రమైన యూపీలో బీఎస్పీ పూర్తిగా చతికిలపడిపోయింది, దీంతో అక్కడి దళిత, మైనార్టీలంతా కాంగ్రెస్,సమాజ్‌వాది లను అక్కున చేర్చుకున్నారు. అయితే యోగి ఆదిత్యనాథ్ పాలన బాగున్నా జాతీయస్థాయి సమస్యలు ఆయనకు కూడా మింగుడు పడడం లేదు. విపక్ష నేతగా రాహుల్ గట్టిగా నిలబడాలంటే ఆయన చుట్టూ ఉన్న కోటరీ మారాలి. మంచి విపక్షనేతగా ఎదగాలి. సమసయలపై అధ్యయనం చేయాలి. కేవలం మోడీని తిడుతూ కూర్చోకుండా ఆయా సమస్యలను ముందుకేసుకుని పోరాడాలి. ప్రజల్లో అప్పుడే రాహుల్ పట్ల నమ్మకం ఏర్పడగలదు. ప్రతిపక్ష నేత పాత్రను పోషిస్తున్న రాహుల్ గాంధీకి ఆదరణ పెరగాలంటే పోరాటాలు చేయాలి. ఎక్కడ సమస్యలు ఉన్నా పరుగెత్తాలి. సమస్యల మూలాలను పసిగట్టాలి. ప్రజలకు అండగా పోరాడాలి. పెరిగిపోతున్న అసమానత లను, కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వం దాసోహం అవుతున్న తీరును మరింత సమర్థవంతంగా ప్రజలకు తెలియజేస్తూ పోరాట పంథాను మార్చుకోగలగాలి. రాహుల్ ఈ సమర్థ పోరాటమే కాంగ్రెస్ పార్టీ పునాదుల్ని మరింత సుస్థిరం చేస్తుంది. కర్నాటక, తెలంగాణల్లో అధికారం దక్కినా కాంగ్రెస్ పాలనా తీరులో మాత్రం మార్పు రాలేదు. రాబోయే రోజుల్లో ఉత్తరాదిలోనూ ప్రాంతీయ పార్టీల స్థానాన్ని తిరిగి కైవసం చేసుకోవ డానికి అన్ని అవకాశాలు అధికంగా ఉన్నాయి. కావాల్సిందల్లా కార్యాచరణ. ధృఢసంకల్పం మాత్రమే.ఇది తక్షణం బీజేపీకి నష్టం కలిగించకున్నా.. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ తన సామర్థ్యాన్ని, బలాన్ని పెంచుకో వడానికి ఉపయోగపడ్తుంది. దీన్ని అందిపుచ్చుకునే సమర్థ నాయకత్వం రాహుల్ గాంధీకి ఉందా లేదా అన్నది ఆయన చేసే పోరాటంతో మాత్రమే తెలుస్తుంది.

## నవ సమాజ నిర్మాణంలో
# సామాజిక న్యాయం పాత్ర

ఫిబ్రవరి 20 ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా...

**ఒక దేశం అభివృద్ధి బాటలో పయనించాలంటే అక్కడ ఉండే ప్రజల సహకారం అవసరం. దీనికి ప్రజలందరికీ వివక్ష లేకుండా సామాజిక న్యాయం అందించబడాలి. ఒకవేళ సరైన రీతిలో సామాజిక న్యాయం అమలుకాకపోతే అక్కడ ప్రజలలో అసంతృప్తి పేరుకొని ఆందోళనలు, పోరాటాలు, ఉద్యమాలు చెలరేగుతాయి.**

**సామాజికన్యాయం:**

సమాజంలో వనరులు, అవకాశాలు, విశేషాధికారాల నిష్పాక్షిక, సమాన పంపిణీని సామాజిక న్యాయం అంటారు. దీనిని పంపిణీ న్యాయం అని కూడా అంటారు. ఈ భావన ప్లేటో తాను వ్రాసిన " ది రిపబ్లిక్ " గ్రంథంలో ప్రస్తావించారు. ఆధునిక కాలంలో ఈ భావన పంతొమ్మిదివ శతాబ్దం ప్రారంభంలో పారిశ్రామిక విప్లవ అనంతరం పెట్టుబడిదారీ దోపిడీకి బలైపోతున్న మానవ శ్రమకు పరిష్కారం చూపించి సమానత్వ సమాజాలను సృష్టించే లక్ష్యంగా యూరప్ అంతటా జరిగిన పౌర విప్లవాల సమయంలో ఉద్భవించింది. సామాజిక న్యాయం అంటే వ్యక్తికి సమాజానికి మధ్య న్యాయమైన సంబంధం. సరళంగా చెప్పాలంటే, సమాజంలో సంపద, అవకాశాలు, హక్కుల పంపిణీ పరంగా న్యాయాన్ని సూచిస్తుంది. ఇది జాతి, లింగం, మతంతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ సమానత్వంతో జీవిస్తున్నారనే భరోసా ప్రజలలో కలగాలి. చట్టబద్ధమైన పాలన ద్వారా సామాజిక ఆర్థిక అసమానతల సవాలును ఎదుర్కోవడం దీని లక్ష్యం.

**సామాజిక న్యాయం ఎందుకు?**

సామాజిక న్యాయం సమాజాలు, ఆర్థిక వ్యవస్థలు మెరుగ్గా పనిచేసేలా చేస్తుంది. పేదరికం, అసమానతలు, సామాజిక ఉద్రిక్తతలను తగ్గిస్తుంది. సామాజిక న్యాయం యొక్క ఆలోచన ఏమిటంటే చట్టపరమైన, రాజకీయ, ఆర్థిక, ఇతర పరిస్థితులతో సంబంధం లేకుండా ప్రజలు సంపద, ఆరోగ్యం, శ్రేయస్సు, న్యాయం, సమాన ప్రాప్తిని కలిగి ఉండాలి. ఆర్థిక పరంగా, సామాజిక న్యాయ ప్రయత్నాలు సాధారణంగా జాతి, లింగం మతం వంటి సమూహ గుర్తింపు లేదా జనాభా లక్షణాల ద్వారా నిర్వచించబడిన వివిధ సమూహాల ఆర్థిక స్థితిని పెంచడానికి ప్రయత్నిస్తాయి.

**సామాజికన్యాయ దినోత్సవం:**

ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 20న నిర్వహించబడుతుంది. చట్టపరంగా ఎలాంటి వివక్షత, తారతమ్యం లేకుండా ప్రజలందరికి సమన్యాయం జరగాలని ఐక్యరాజ్య సమితి పిలుపునిచ్చిన రోజుకు గుర్తుగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. పేదరికం, నిరుద్యోగం వంటి సమస్యలను అధిగమించడానికి చేయవలసిన కృషికోసం ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటారు. "సామాజిక న్యాయం కోసం ప్రపంచ కూటమి: అంతరాలను తగ్గించి పొత్తులను నిర్మించడం." అనే ఇతివృత్తాన్ని ఈ ఏడాది తీసుకున్నారు. దేశాలలో అంతర్గతంగా, విభిన్న దేశాల మధ్య శాంతి, భద్రతను సాధించడానికి, నిర్వహించడానికి సామాజిక అభివృద్ధి, సామాజిక న్యాయం ఎంతో అవసరమని, అన్ని మానవ హక్కులు, ప్రాథమిక స్వేచ్ఛల పట్ల గౌరవం లేనప్పుడు సామాజిక అభివృద్ధి, సామాజిక న్యాయం పొందలేమని ఈ దినోత్సవం గుర్తిస్తుంది. న్యాయమైన, మరింత సమానమైన సమాజాలను నిర్మించాల్సిన అవసరం గురించి అవగాహన పెంచడం ఈ రోజు లక్ష్యం. పేదరిక నిర్మూలన, పూర్తి ఉపాధి, గౌరవప్రదమైన పనిని ప్రోత్సహించడం, లింగ సమానత్వం, సామాజిక శ్రేయస్సు, అందరికీ న్యాయం పొందడంలో అంతర్జాతీయ సమాజం యొక్క ప్రయత్నాలను మరింత బలోపేతం చేయడానికి ఈ దినోత్సవం దోహదపడుతుంది. సమాజం తన సామాజిక వనరులను ఎలా విభజిస్తుందో దానిలో న్యాయాన్ని ఇది నొక్కి చెబుతుంది. సామాజిక న్యాయం సామాజిక సంస్థలలో హక్కులు బాధ్యతలను ఏర్పరుస్తుంది. సహకార ప్రయోజనాలు, ఖర్చులలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావడానికి అనుమతిస్తుంది. పన్నులు, సామాజిక బీమా, ప్రజారోగ్యం, ప్రజా విద్య, ప్రజా సేవలు, కార్మిక చట్టం, మార్కెట్ నియంత్రణ అనేవి సమాన అవకాశాలు, సంపద పంపిణీని నిర్ధారించడంలో సహాయపడే కొన్ని సంబంధిత సంస్థలు.

**మన దేశంలో సామాజిక న్యాయం:**

సామాజిక న్యాయం సమస్య సామాజిక సమానత్వంతో ముడిపడి ఉంది. స్వాతంత్ర్యం సమయంలో సామాజిక సమానత్వం, సామాజిక న్యాయం అనే భావన రాజ్యాంగ నిర్మాతలను బాగా ప్రభావితం చేసింది. సోషలిస్ట్, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర వంటి పదాలను అదే కారణంతోనే రాజ్యాంగ ప్రవేశికలో చేర్చారు. సామాజిక న్యాయం అంటే అన్ని వర్గాల ప్రజలను ఎటువంటి సామాజిక భేదం లేకుండా న్యాయంగా చూసుకోవడం. ఇది సమాజంలోని పేద తరగతులు (ఎస్సీలు, ఎస్టీలు, ఓబీసీలు), మహిళల పరిస్థితులు బలోపేతం అవుతాయని నిర్ధారిస్తుంది. ఇది సంపద, జీతం, ఆస్తిలో స్పష్టమైన అసమానతలను తొలగిస్తుంది.

**"పంపిణీ న్యాయం" అని పిలువబడేది సామాజిక, ఆర్థిక న్యాయాల కలయిక. ప్రవేశిక కింద భారతీయులందరికీ అవకాశం, హోదాలో సమానత్వం హామీ ఇవ్వబడింది. సామాజిక పురోగతికి సామాజిక న్యాయాన్ని ఒక సమర్థవంతమైన సాధనంగా మార్చడానికి, విధానాలు సరిగ్గా, నిష్పాక్షికంగా అమలు చేయబడతాయని పాలకులు హామీ ఇవ్వడం చాలా ముఖ్యం. మన దేశంలో సామాజిక న్యాయం రాజ్యాంగం ఆర్టికల్స్ ద్వారా దేశ ప్రజలకు హామీ ఇస్తుంది.**

ఆర్టికల్ 15(1) మతం, జాతి, కులం, లింగం లేదా పుట్టిన ప్రదేశం ఆధారంగా వివక్షను నిషేధిస్తుంది. ఆర్టికల్ 16(1) అందరికీ సమానావకాశాలు కల్పిస్తుంది. ఆర్టికల్ 17 అంటరానితనాన్ని నిర్మూలించి దాని ఉనికిని నిషేధించింది. ఆర్టికల్ 19 దేశ ప్రజల ప్రాథమిక హక్కులను ప్రతిబింబిస్తుంది. 23, 24 ఆర్టికల్స్ దోపిడీకి వ్యతిరేకంగా ప్రాథమిక హక్కులను కల్పిస్తున్నాయి. ఆర్టికల్ 38 ప్రజల సంక్షేమాన్ని పెంపొందించడానికి ఒక సామాజిక క్రమాన్ని రూపొందించాలని రాష్ట్రాన్ని నిర్దేశిస్తుంది. జీవితం అర్థవంతంగా, గౌరవంతో జీవించగలిగేలా ఉండాలంటే, మన రాజ్యాంగంలో పొందుపరచబడిన విధంగా అందరికీ న్యాయం చేయడం, వారి హక్కులను కాపాడడం చాలా ముఖ్యం. ఇది సమాజంలోని పేదలు, బలహీన దళితులు, గిరిజనులు, అణగారిన వర్గాల బాధలను తగ్గించడానికి ఒక సాధనం. ఇది ఆరోగ్యం, విద్య సౌకర్యాలను అందించడం ద్వారా మానవ వనరుల పరిరక్షణకు సహాయపడుతుంది. సమాజంలో కుల వ్యవస్థ, అంటరానితనం, ఇతర వివక్షత వంటి సవాళ్లను నిర్మూలించడానికి సహాయపడుతుంది. మహిళల పట్ల దుర్వినియోగాన్ని పరిష్కరించడానికి సామాజిక న్యాయం తప్పనిసరి.




వరకట్నం, ఆడ భ్రూణహత్య వంటి దురాచారాలు తగ్గుతాయి. ఇది తగ్గుతున్న లింగ నిష్పత్తి, బాలికలకు పరిమిత విద్యా అవకాశాల సమస్యలను కూడా పరిష్కరిస్తుంది. అన్ని వర్గాల ప్రజలకు వారి సామాజిక, ఆర్థిక స్థితి, వారి ఆర్థిక వనరులతో సంబంధం లేకుండా సామాజిక న్యాయాన్ని అందించాలి. దీనిని పూర్తిగా అమలు చేస్తే సమాన అవకాశాలను నిర్ధారించడంలో సహాయపడుతుంది. పిల్లలకు సంబంధించి బాలకార్మికత, బాల్యవివాహం, పోషకాహార లోపం, ఆడపిల్లల పట్ల లింగ వివక్షత, పిల్లలపై వేధింపులు, పిల్లల అశ్లీలత, శిశు మరణాలు లేకుండా ఉండాలి. మైనారిటీలకు సంబంధించి ఏటువంటి సమస్యలు లేకుండా చూడాలి.

**ముందుకు సాగాలి:**

సామాజిక సమస్యలను, సవాళ్లను పరిష్కరించి ముందుకు పోవాలి. అందరికీ అందుబాటులో విలువలతో కూడిన విద్యను అందించాలి. దళితులు, గిరిజనులుకు రాజ్యాంగ పరమైన హక్కులు కల్పించబడాలి. మహిళలకు అన్ని హక్కులు అమలుకావాలి. ఎటువంటి వివక్ష లేకుండా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించాలి. అప్పుడే సమసమాజం నిర్మితమవుతుంది.

**జనక మోహన రావు దుంగ**
**ఫోన్: 8247045230**



## భారతజాతి
# ముద్దుబిడ్డ ...శివాజీ

**పుణె :** భారత జాతి సగర్వంగా చెప్పుకునే ధీరుడు.. యావత్ భారతం వీరత్వానికి ప్రతీకగా కొలుచుకునే చత్రపతి శివాజీ జయంతి నేడు. మరాఠా రాజ్య స్థాపకుడు శివాజీ గొప్ప యోధుడు. అలాంటి యోధుడి జన్మధినాన్ని భారత్?లో వేడుకగా జరుపుకుంటుంటారు. మరీ ముఖ్యంగా మహారాష్ట్రలో పండగలాగా జరుపుకుంటారు. మాస్టర్ స్ట్రాటజిస్ట్?గా పేరుగాంచిన ఛత్రపతి శివాజీ మొఘలులపై అనేక యుద్ధాలు చేసి మరాఠా సామ్రాజ్యాన్ని రూపొందిచాడు. 1674లో శివాజీకి చక్రవర్తిగా పట్టాభిషకం జరిగింది. అలాంటి గొప్ప వీరయోధుడి 395 వ జయంతి నేడు.ఛత్రపతి శివాజీ క్రీ.శ. 1630 ఫిబ్రవరి 19వ సంవత్సరం వైశాఖమాసపు శుక్లపక్ష తదియనాడు పూణే జిల్లాలోని జున్నార్ పట్టణం దగ్గర గల శివనేరి కోటలో షాహాజీ, జిజియాబాయి పుణ్యదంపతులకు జన్మించాడు. వీరు మహారాష్ట్రలోని వ్యవసాయ బొస్లే కులానికి చందినవారు.శివాజీ దేశ, కాల పరిస్థితులను అర్థం చేసుకుని దేశాన్ని కాపాడాడు. శివాజీ ఎంతటి ధీరాగ్రేసరుడో అంతటి దయామూర్తి కూడా. హిందూ దేశంలో హిందువులు సగర్వంగా జీవించగలిగే స్థితిని నిర్మాణం చేసినవాడు శివాజీ.

## యమునా నదికి
# మహర్దశ పట్టనుంది




### కాలుష్యం నుంచి బయటపడేసే ప్రయత్నం

న్యూఢిల్లీ :

నదులను దేవతలుగా కొలిచే మన దేశంలో జీవనదులు మురికి కూపాలుగా మారుతున్నాయి. ఇలాంటి సెంటిమెంట్లు ఏవీ లేని యూరప్, అమెరికా వంటి పశ్చిమ దేశాల్లో నదులను అత్యంత శుభ్రంగా కాపాడుకుంటున్నారు. ఆ దేశాల్లో అనుసరిస్తున్న విధానాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మన దేశంలోనూ అందిపుచ్చుకుని నదులను కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. నదీమతల్లులకు ప్రతిరోజూ హారతి ఇస్తున్న దేశంలో.. నదీ జన్మస్థానం నుంచి సముద్రంలో కలిసే వరకు అడుగడుగునా దేవతగానే భావించాలి. అప్పుడే నదిని కలుషితం చేయకూడదన్న భావన ప్రతి ఒక్కరిలోనూ కలుగుతుంది. ఒకసారి నదిని శుభ్రంగా కాపాడుకోగల్గితే.. ఆ తర్వాత సుందరీకరణ పనులు కూడా చేపట్టేందుకు ఆస్కారం ఉంటుంది. యమునా నదిలో కాలుష్యం స్థాయులు నానాటికీ పెరిగిపోయింది. చత్ పూజ, మౌని అమావాస్య వంటి పర్వదినాల్లో నదీ స్నానాలు చేసే ఉత్తరాదివాసులకు మురికి కాలువను తలపించేలా మారిన యుమునా నది ఒక శాపంగా మారింది. దీన్ని దృష్టిలో పెట్టుకున్న కమల దళం, ఎన్నికల్లో ఈ అంశాన్ని విస్తృతంగా ప్రస్తావించి తాము అధికారంలోకి వచ్చిన వెంటనే యమునా నది శుద్ధి పనులు చేపడతామని ప్రకటించింది. ఈ నెల 16 నుంచే యమునా నది శుద్ధి పనులను ప్రారంభించింది. ఢల్లీఅసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన ప్రచారాంశంగా మారిన యమునా నది శుద్ధి పనులు ప్రభుత్వం ఏర్పాటు కంటే ముందు నుంచే ప్రారంభమయ్యాయి. ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ యమునా నది శుద్ధి చేస్తామంటూ హామీ ఇచ్చింది. 2020లో ఆమ్ ఆద్మీ పార్టీఈ హామీ ఇచ్చినప్పటికీ.. ఐదేళ్లలో అమలు చేయలేకపోయింది. ఈ నెల 20న కొత్త ముఖ్యమంత్రి సహా మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేయనుంది. ఈలోగా ఢల్లీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కీలక నిర్ణయాలు తీసుకుని అమలు చేస్తున్నారు. యమునా నది ఉత్తరాఖండ్‌లో హిమాలయాలను వీడిన తర్వాత హర్యానా, యూపీ సరిహద్దుల మీదుగా ప్రవహించి ఢల్లీనగరాన్ని చేరుకుంటుంది. ఇక్కడి వరకు సాగించే ప్రయాణంలో నది పెద్దగా ఎక్కడా కలుషితం కావడం లేదు. కానీ ఎప్పుడైతే ఢల్లీలోకి ప్రవేశిస్తుందో.. అక్కణ్ణుంచే నదికి కష్టాలన్నీ మొదలవుతున్నాయి. 3 కోట్లకు పైగా జనాభా నివసిస్తున్న ఢల్లీ-నేషనల్ క్యాపిటల్ రీజియన్ నుంచి అనునిత్యం మురుగు, పారిశ్రామిక వ్యర్థాలు వచ్చి నదిలో కలుస్తున్నాయి. ఢల్లీని దాటిన తర్వాత మథుర, ఆగ్రా నగరాల నుంచి కూడా పెద్ద మొత్తంలో మురుగు, పారిశ్రామిక వ్యర్థాలు వచ్చి చేరుతున్నాయి. ఢల్లీలో 57 కి.మీ మేర ఈ నది ప్రవహిస్తోంది. ప్రభుత్వం ఢల్లీలో ప్రవహించినంత మేర శుభ్రం చేయాలని నిర్ణయించుకుంది. ఇందుకోసం 4 అంచెల ప్రణాళికతో ప్రభుత్వం ముందుకెళ్తోంది. వాటిలో ఇప్పటికే కలగలిసిపోయిన కాలుష్యం చెత్తను తొలగించడం ఒకెత్తయితే, ఇకపై నదిలో కలుషిత జలాలు, మురుగు చేరకుండా నిరోధించడం మరో ఎత్తు. ఇప్పటికే టన్నుల కొద్దీ చెత్త యమునా నదిలో ఉంది. దాన్ని శుభ్రం చేయడం కోసం ఫిబ్రవరి 16న యంత్రాలతో క్లీనింగ్ ఆపరేషన్ మొదలుపెట్టారు. ట్రాష్ స్కిమ్మర్లు, వీడ్ హార్వెస్టర్లు, డ్రెడ్జి యుటిలిటీ యూనిట్లతో నదిని శుభ్రం చేయడం ప్రారంభించారు. ఈ యంత్రాలు నదిలో అడ్డదిడ్డంగా పెరిగిన కలుపు మొక్కలను తొలగించడంతో పాటు నదిలో పేరుకుపోయిన చెత్తను తొలగిస్తాయి. అలాగే మురుగునీటితో పేరుకుపోయిన మేటలను కూడా డ్రెడ్జింగ్ యంత్రాలు తొలగిస్తాయి.

**సాధారణంగా నగరాల్లో మురుగు నీరు నేరుగా నదిలో కలపకుండా శుద్ధి చేసిన తర్వాతనే విడుదల చేయాలి. పైపెచ్చు అవి సరిగా పనిచేయడం లేదు. దీంతో ఉన్న వాటిని పూర్తి సామర్థ్యంతో పనిచేయించడంతో పాటు కొత్తగా మరో 6 ఎస్టీపీలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అధికారులు గ్రహించారు.**

# కాశ్మీర్‌పై మరోమారు పాక్ అక్కసు




**ధీటుగా తిప్పికొట్టిన భారత్**

న్యూఢిల్లీ :

అంతర్జాతీయ వేదికలపై ప్రతిసారీ భారత్‌పై తమ అక్కసు వెళ్లగక్కడం పాకిస్థాన్‌కు ఓ దురలవాటుగా మారింది. దాయాది దేశం తోకముడిచేలా చెంపచెళ్లుమనిపించే సమాధానం మనం ఇస్తున్నా దానికి బుద్ధి మారడం లేదు. తాజాగా మరోసారి పాక్ చేసిన ఆరోపణలను భారత్ ఖండిరచింది. ఆ దేశం ఎగదోస్తున్న ఉగ్రవాదానికి తాము బాధితులమని వెల్లడిరచింది. జైషే మహమ్మద్ వంటి సంస్థలను ప్రోత్సహించే పాక్.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్నామని చెప్పడం అత్యంత హాస్యాస్పదమని ఆగ్రహం వ్యక్తంచేసింది. చైనా అధ్యక్షతన జరిగిన భద్రతా మండలి సమావేశంలో జమ్మూకశ్మీర్‌ను ఉద్దేశించి పాక్ విదేశాంగ మంత్రి మహమ్మద్ ఇషక్ దార్ వ్యాఖ్యలు చేశారు. ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీస్ వాటికి దీటుగా బదులిచ్చారు. ‘ఐరాస ఉగ్రవాద సంస్థల జాబితాలో ఉన్న 20 సంస్థలను పాక్ పెంచి పోషిస్తోంది. సీమాంతర ఉగ్రవాదాన్ని ఎగదోస్తోంది. అలాంటి దేశం ఉగ్రవాద వ్యతిరేక పోరులో ముందువరుసలో ఉందని చెప్పుకోవడం హాస్యాస్పదం. ఈ దేశ ఉగ్ర కార్యకలాపాలకు మేం బాధితులం. అమాయక పౌరులపై జరిగే ఉగ్రవాద చర్యలకు ఎలాంటి సమర్థన ఉండదు. ఉగ్రవాదుల్లో మంచి, చెడు అని తేడా ఉండదు. ఇక ఇలాంటి మాటలతో మండలి సమయాన్ని వృథా చేయొద్దు‘ అని పాక్ మంత్రికి హితవు పలికారు. జమ్మూకశ్మీర్ ఎప్పుడూ భారత్‌లో అంతర్భాగ మేనని తేల్చిచెప్పారు. కొన్ని నెలల క్రితం జమ్మూకశ్మీర్‌లో నిర్వహించిన ఎన్నికలు, కొత్త ప్రభుత్వం ఏర్పడటం గురించి ప్రస్తావించారు. ‘కశ్మీర్ ప్రజల ఎంపిక చాలా స్పష్టంగా ఉంది. పాకిస్థాన్ మాదిరిగా కాకుండా అక్కడ ప్రజాస్వామ్యం బలంగా ఉంది‘ అని సోదాహరణంగా పాక్‌కు మొట్టికాయలు వేశారు. కశ్మీర్ అంశానికి సంబంధించి పాకిస్థాన్ తన మొండి వాదనను వినిపిస్తూనే ఉంది. కశ్మీరీలు తమ ప్రజాస్వామ్య హక్కులు వినియోగించుకునేందుకు వీలుగా ఐరాస భద్రతా మండలి తీర్మానాలను భారత్ అమలుచేయాలని కోరింది. కశ్మీర్‌లో ప్రజాభిప్రాయ సేకరణకు అనుమతించాలని కోరుతూ చేసిన ఓ తీర్మానాన్ని పాక్ పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదించింది. అయితే, కశ్మీర్‌కు మద్దతుగా పాకిస్థాన్ తీర్మానం చేయడం ఇదే మొదటిసారి కాదు. ఈ తీర్మానం సందర్భంగా కశ్మీర్ వ్యవహారాల మంత్రి ఇంజనీర్ అమీర్ ముకమ్ మాట్లాడుతూ.. కశ్మీరీ ప్రజల హక్కుల కోసం పాకిస్థాన్ నైతిక, రాజకీయ, దౌత్యపరమైన మద్దతు ఇస్తుందన్నారు. మానవ హక్కుల పరిస్థితులను మెరుగుపరచాలని, నిర్బంధించిన నేతలను విడుదల చేయడంతో పాటు అణచివేత ధోరణిని విడనాడాలని భారత్‌ను కోరుతున్నట్లు తీర్మానంలో పేర్కొన్నారు.

## దాతృత్వాన్ని మించింది లేదు



**వైరా, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):** దాతృత్వాన్ని మించిన సంపద ఏదీ లేదని స్థానిక వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు. కళాశాలలో కీర్తిశేషులు కొప్పురావూరి పురుషోత్తం జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులతో పునరుద్ధరించబడిన వాటర్ ట్యాంక్ ప్రారంభ కార్యక్రమం సందర్భంగా కళాశాలలో జరిగిన సభకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కీర్తిశేషులు కొప్పు రావూరి పురుషోత్తం జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులైన భార్య శ్రీమతి లక్ష్మీ మరియు కుమారుడు రఘువీర్ కుమార్తెలు విద్యార్థులకి ఎంతో ఉపయోగపడే వాటర్ ట్యాంకు పునరుద్ధరణకు ఎంతో ఖర్చు చేసి విద్యార్థులకు అందుబాటులో తేవటం చాలా మంచి పని అని తెలుపుతూ దాతృత్వాన్ని మించిన ఆనందం ఏదీ లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కీర్తిశేషులు పురుషోత్తం భార్య లక్ష్మీ కుమారుడు రఘువీర్ మాట్లాడుతూ తమ కుటుంబం కష్టపడి పైకి వచ్చిందని నాన్నగారు ఈ కళాశాలలోనే చదువుకోవడం జరిగిందని కళాశాల విద్యార్థులకు పురుషోత్తం పేరు మీద వాటర్ ట్యాంకు పునరుద్ధరణ కార్యక్రమం చేయటం తమకు కూడా ఆనందంగా ఉందని తెలుపుతూ భవిష్యత్తులో కళాశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొని వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## పెద్దగట్టు లింగ మంతులస్వామి జాతరలో పాల్గొన్న యాదవ నాయకులు



**ఖమ్మం, ఫిబ్రవరి18(నినాదం న్యూస్):** సూర్యాపేట జిల్లా దురాజ్ పల్లి గ్రామంలోని పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతర కార్యక్రమంలో ఈరోజు ఖమ్మం జిల్లా అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ దంపతులు కుటుంబ సమేతంగా మరియు జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య దంపతులు కుటుంబ సమేతంగా పాల్గొని మొక్కులు చెల్లించారు.. జాతర చైర్మన్ పోలేపల్లి నరసయ్య వారికి ఘనస్వాగతం పలికి జాతర వైభవాన్ని దగ్గరుండి చూపించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రెండో అతిపెద్ద జాతరైన లింగమంతుల స్వామి జాతర అభివృద్ధి కొరకు ఈ సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు కోట్లు రూపాయలు కేటాయించిందని, కానీ ఈ సంవత్సరం అంచనాలకు మించి జాతరకు భారీ ఎత్తున భక్తులు పాల్గొనడం వలన సౌకర్యాలు పూర్తిస్థాయిలో సరిపోలేదని, మాట ఇస్తే ప్రాణం పోయినా మాట తప్పని యాదవ జాతి కొలుచుకునే లింగమంతుల స్వామి ఆలయాన్ని ఇంకా ప్రభుత్వం శ్రద్ధ పెట్టి అభివృద్ధి చేయాలని, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఐదు రోజులు జరిగే ఈ పెద్ద జాతర కార్యక్రమానికి భారీ ఎత్తున యాదవులు పాల్గొనే అవకాశం ఉందని, దీని రాష్ట్ర ప్రభుత్వం పండుగగా గుర్తించి రెండు రోజులు ప్రభుత్వ సెలవు దినాలుగా ప్రకటించాలని, వచ్చే ఏడాది జరిగే జాతరకు భారీ ఎత్తున సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో , లోడిగ వెంకన్న, చేతుల నాగేశ్వరరావు మొరిమేకల కోటయ్య, పొదిల భూపతి మేకల నాగేశ్వరరావు మలుపుల గణేష్, మెరిగల తిరుపతిరావు, మల్లేశం సత్తి వెంకన్న పల్లెబోయిన శ్రీను, పొదిలి సతీష్, తెల్లబోయిన రమణ, పారి నాగేశ్వరరావు, దాసరి వెంకన్న, చెన్ను వెంకటరమణ బొల్లి సైదులు పల్లెబోయిన పుల్లారావు కుటుంబాలతో మరియు యాదవులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## పెసర సాగుతో అధిక దిగుబడి

- జిల్లా వ్యవసాయ అధికారి పుల్లారావు



**ఖమ్మం, ఫిబ్రవరి18 (నినాదం న్యూస్):** పెసర సాగుతో రైతులు అధిక దిగుబడి సాధించవచ్చు అని జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య అన్నారు. మంగళవారం ఖమ్మం నియోజవర్గం పదిలోని రఘునాధ పాలెం మండలం మండలంలోని మంచుకొండ గ్రామంలో సాగుచేసిన పెసర పంటలను జిల్లా వ్యవసాయ అధికారి పరిశీలించడం జరిగింది, పెసర పంటలో ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో మారుక మచ్చల పురుగు ఉధృతి గమనించడం జరిగిందని ఈ పురుగు ఉధృతి వలన పూత పిందె రాలిపోవడం జరుగుతుందని తెలియజేశారు. సమగ్ర సస్యరక్షణ విధానాలు అవలంబించి ఈ పురుగు ఉధృతిని అరికట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కర్నాటి ఉమామహేశ్వర్ రెడ్డి రైతులు పాల్గొన్నారు

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

- పాఠశాలను ఆకస్మికంగా తనిఖీచేసిన ఐటీడీఏ పీవో రాహుల్





**దమ్మపేట, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):** గిరిజన విద్యార్థులకు విద్యను భాలోపేతం చేయడంలో ఉపాధ్యాయులు విఫలం అయ్యారని ఐటీడీఏ పీవో రాహుల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని కొడిశలగూడెం గ్రామంలో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ జిపిఎస్ పాఠశాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బోర్డుపై అక్షరమాల మరియు అధికారుల యొక్క పేర్లు ఎలా రాయాలో విద్యార్థుల చేత రాయించారు. ఈ క్రమంలో పిల్లలు రాయడం చదవడం పట్ల వెనుకబడి ఉన్నారని గ్రహించిన పిఓ ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు తెలుగులో కనీసం తమ పేర్లను రాసుకోలేని పరిస్థితిలో ఉన్నారని, కేవలం ఉపాధ్యాయులు కాలయాపన కొరకే పాఠశాలకు వస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. అక్షరమాలకు సంబంధించిన అక్షరాలు రాయకపోవడం మరియు బాలశిక్ష పుస్తకాల్లోని పాఠ్యాంశాలను చదవకపోవడంతో పాఠశాల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఇద్దరి ఉపాధ్యాయులపై శాఖా పరమైన చర్యలు తీసుకుని వారిని ఆ పాఠశాల నుండి తొలగించి వారి స్థానంలో వేరే ఉపాధ్యాయులను నియమించాలని దమ్మపేట ఏటీడీవో చంద్రమోహన్ కు ఆదేశించారు. అలాగే సంబంధిత ఎస్ సి ఆర్ పి ల పర్యవేక్షణ సక్రమంగా ఉండాలని, జిపిఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులు పిల్లలకు ఏ విధంగా బోధిస్తున్నారో పరిశీలించాలన్నారు. ఉద్దీపకం వర్క్ బుక్స్ తప్పనిసరిగా విద్యార్థులకు చదవడం రాయడం వచ్చే విధంగా చూడాలన్నారు. ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఇంగ్లీష్, గణితం కు సంబంధించిన ఉద్దీపకం వర్క్ బుక్స్ పిల్లల చేత రాయించాలని సూచించారు.

**విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు.....**

ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల చదువుల పట్ల ఉపాధ్యాయులు అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అలాంటి వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉపాధ్యాయులు పనితీరు మార్చుకొని విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి మంచి విద్యను పిల్లలకు బోధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్ రాజ్, ఎస్ ఓ ఉదయ్ భాస్కర్, ఏటీడీవో చంద్రమోహన్, ఎస్ సి ఆర్ పి రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# మండలానికో నమూనా ఇందిరమ్మ ఇల్లు..

- మేస్త్రీలకు ఇంజనీరింగ్ నిపుణులతో కలెక్టరేట్‌లో శిక్షణ అందించేందుకు ఏర్పాట్లు
- ఇందిరమ్మ ఇల్లు గృహ మోడల్ నమూనా ఇల్లు నిర్మించేందుకు స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**ఖమ్మం, ఫిబ్రవరి19(నినాదం న్యూస్):** ఇందిరమ్మ ఇంటి నిర్మాణం ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా మండలానికో నమూనా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలం తరుణిహాట్ ఆవరణలో ఉన్న ఖాళీ స్థలంలో ఇందిరమ్మ ఇండ్ల నమూనా ఇల్లు నిర్మించే స్థలాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నమూనా ఇళ్ళు నిర్మాణం ప్రతి లబ్దిదారులకు మంచి మంచి భరోసా ఇచ్చే విధంగా ఉండాలని అన్నారు. మండల ప్రజలు ఇక్కడకి వచ్చి నిర్మించిన ఇంటిని పరిశీలించి వారి స్థలాల్లో నిర్మించుకునేందుకు వీలుగా నమూనా ఇల్లు ఉండాలని తెలిపారు. స్వంత ఇల్లు, ప్రతి పేదవాని కల అని, అది నెరవేరే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ళు పద్ధతి ప్రకారం నిర్మించేందుకు మేస్త్రీలకు అవసరమైన శిక్షణను ఇంజనీరింగ్ నిపుణులతో అందించే విధంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ పరిశీలన సందర్భంగా హౌజింగ్ ఇఇ శ్రీనివాసరావు, పీఆర్ ఇఇ వెంకట రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసిల్దారు రాంప్రసాద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ బారిన పడకుండా ప్రచారం చేయాలి

- ప్రతి తహసీల్దార్, మున్సిపల్, ఎంపిడిఓ కార్యాలయాల్లో చలివేంద్రాలు ఏర్పాటు
- టాస్క్‌ఫోర్స్ కమిటీతో సమీక్షించిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం, ఫిబ్రవరి 19(నినాదం న్యూస్):** వడదెబ్బ బారిన పడకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో వడ గాల్పుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి వైద్యశాఖ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని, గత సంవత్సరం దాదాపు 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని కలెక్టర్ తెలిపారు. లేబర్ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, డిఆర్డీవో, రెవెన్యూ ఆధ్వర్యంలోఎండ తీవ్రతను ఎదుర్కొనే వల్నరబుల్ ప్రజల వివరాలు సేకరించాలని, అధికంగా ఎండలో పనిచేసే వృత్తుల వారీగా ఆ వివరాలు ఉండాలని కలెక్టర్ తెలిపారు. వడ గాల్పుల వల్ల వచ్చే ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. వడదెబ్బ తగిలిన వ్యక్తికి ఎటువంటి ప్రథమ చికిత్స అందించాలి, సమీప ఆసుపత్రికి ఎలా తరలించాలి అనేదానిపై ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డిసిపి నరేష్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. కళావతి బాయి, డి.సి.హెచ్.ఎస్. డా. రాజశేఖర్, అర్డిఓలు నరసింహా రావు, ఎల్. రాజేందర్, డిపిఓ ఆశాలత, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, అడిషనల్ డి.ఆర్.డి.ఓ. నూరువుద్దీన్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. కె. వెంకట నారాయణ, విద్యా శాఖ సిఎమ్ఓ రాజశేఖర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే బంగారు భవిష్యత్

- డాక్టర్ కాపా మురళీకృష్ణ



**వైరా, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):** విద్యతోనే బంగారు భవిష్యత్తు అని ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాప మురళీకృష్ణ అన్నారు వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైరా మండలం ఖానాపురం గ్రామంలో మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వర చొరవతో దాతలు లయన్స్ సభ్యులు కొణతాలపల్లి వేణు షేక్ లాల్ అహ్మద్ మరి కొంతమంది దాతలు ద్వారా పాఠశాలకు 20,000 రూపాయలు విలువైన వాటర్‌కూలర్‌ను ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిలారు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పిల్లలకు బంగారు భవిష్యత్తును అందించేది చదువు మాత్రమేనని అది నలుగురు ఉపయోగపడినప్పుడే సార్థకత అవుతుందని ఆయన అన్నారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే విజయం తప్పక వరిస్తుందని పిల్లలందరూ శ్రద్ధగా ఇష్టపడి చదివి పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకునిరావాలని ఆయన ఆకాంక్షించారు. సూరీడు కంటే ఎవరు ముందు నిద్రలేచి చదువు తారో వారి విజయం సాధిస్తారని ఓటమి గురించి ఆలోచించ కుండ గెలుపు పరిగెత్తాలని అన్నారు పిల్లలందరూ గెలుపే లక్ష్యంగా లక్ష్యంగా చదవాలని సూచించారు. వైరా మండలంలో అనేక పాఠశాలలకు 25 సంవత్సరాలుగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మౌలిక సదుపాయాలు అందించామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఏదైనా సమిష్టి కృషితో ప్రయత్నిస్తే సాధించలేనిది ఏమీ లేదని ఆయన అన్నారు. ఖానాపురం ప్రాథమిక పాఠశాలలో ప్రత్యేక శ్రద్ధతో పిల్లలకు విద్యాబోధన నేర్పిస్తున్న ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జీఎస్టీ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు సెక్రటరీ అబ్బూరి రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజ్ నాగేశ్వరరావు లయన్స్ క్లబ్ సభ్యులు పులి కృష్ణార్జునరావ్ వై బుచ్చి రామారావు ఉపాధ్యాయులు జరీనా రాము మౌనిక మల్లికార్జునరావు పర్వీన ఎస్కే మైసూర్ స్థానిక గ్రామ పెద్దలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు అనంతరం స్వచ్ఛందంగా పిల్లలకు విద్యాబోధన నేర్పుతున్న ఉపాధ్యాయురాలని ఘనంగా సన్మానించారు.

# మిస్సింగ్ మర్డర్ కేసు ఛేదించిన పోలీసులు





- వివరాలు వెల్లడించిన ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి

**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ నగరంలో సంచలనం రేపిన మిస్సింగ్ మర్డర్ కేసును పోలీసులు 24 గంటల్లోనే ఛేదించారు. జల్సాలకు అలవాటుపడిన పాత నేరస్తుడు డబ్బులు లేకపోవడంతో స్నేహితుడు వద్ద ఉన్న ఆటోను దొంగిలించి అమ్ముకునేందుకు అతన్ని దారుణంగా హత్య చేసినట్లు పోలీసుల విచారణ వెల్లడయింది. నిజామాబాద్ ఎసిపి రాజా వెంకట్ రెడ్డి హత్య కేసు వివరాలను విలేఖరుల సమావేశంలో వెల్లడించారు. ఇందల్వాయి అటవి ప్రాంతంలో గుర్తు తెలియని యువకుడి హత్య చేసి దహనం చేసిన వివరాలను స్థానికుల ద్వారా తెలుసుకొని పోలీసులు అక్కడికి చెరుకుని దర్యాప్తు ప్రారంభించారు. అది వరకు 15న తన భర్త కందేలా సందీప్ (28) కనిపించడం లేదని నిజామాబాద్ నగరంలోని నాగారం బ్రహ్మణ కాలనీకి చెందిన కందేలా లత ఐదవ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదైంది. మిస్సింగ్ కేసుకు అటవీ ప్రాంతంలో హతుని వివరాలను పోలికలు ఉండటంతో నిజామాబాద్ నార్త్ రూరల్ సిఐ శ్రీనివాస్, ఎస్ఐ గంగాధర్ లు ప్రతిష్టాత్మకంగా తీసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసులో నాగారంకు 80 క్వార్టర్స్ కు చెందిన బైరగోని సతీష్ గౌడ్ ను బుదవారం మాదవనగర్ వద్ద అదుపులోకి తీసుకోవడంతో సందిప్ హత్య కేసు కోలిక్కి వచ్చింది. బైరగోని సతీష్ గౌడ్ పాత నేరస్తుడు. అతనిపై 2020 నుంచి దొంగతనం కేసులు నాలుగు నమోదయ్యాయి. దానితో పాటు వనస్థలిపురంలో బంగారు నగల కోసం మహిళను హత్య చేసిన కేసు విచారణలో ఉంది. సతీష్ గౌడ్ కు ఇదివరకే వివాహం జరిగిన భార్య భర్తల మద్య విబేదాలతే అతని బార్య హైద్రాబాద్ లో పుట్టింటిలో ఉంటుంది. ఎ పని చేయని సతీష్ గౌడ్ జల్సాల కోసం దొంగతనలు చేయడం అప్పుడప్పుడు నాగారం కు వస్తుపోతుండేవారు. నాలుగు సంవత్సరాల క్రితం ఆటో డ్రైవర్ గా పనిచేసే సందిప్ తో సతీష్ గౌడ్ కు స్నేహం కుదిరింది. కాని ఇటీవల కాలంలో సతీష్ గౌడ్ వద్ద డబ్బులు లేకపోవడంతో ఇబ్బందులకు గురయ్యడు. డబ్బులు సులువుగా సంపాదించాలని ప్రయత్నిస్తుండగా ఇటీవల సందిప్ ఆటో కోనుక్కుని తింపుతున్నట్టు గుర్తించాడు. అతనివద్ద ఉన్న ఆటోను దొంగలించి అమ్ముకోవాలని ప్లాన్ వేశాడు సతీష్ గౌడ్. ఈ నెల 15న ఉదయం వేళ సందిప్ ఆటోలో ఎక్కి నగరం తో పాటు చుట్టు ప్రక్కల ప్రాంతాలలో మద్యం , కల్లు సేవించారు. కామారెడ్డి వేలితే మంచి గిరాకి దొరుకుతుందని సందిప్ ను నమ్మించి ఆటోలో సతీష్ గౌడ్ కామారెడ్డికి పయనమయ్యారు. అప్పటికే మద్యం, కల్లు విపరీతంగా సేవించడంతో సందిప్ మత్తులో జోగుతున్నాడు. ఈదే అదనుగా ఇందల్వాయి మండలం చాంద్రయాన్ పల్లి ఆటవి ప్రాంతంలో ఉన్న కుంటవద్దకు ఆటోను తీసుకువేళ్లారు. అక్కడ కాల్ల క్రుత్యాలు తీర్చుకునే నేపంతో కిందకు దిగిన సతీష్ అక్కడ అదను కోసం వేచి ఉన్నాడు. సందిప్ ఆటో దిగి కుంటవద్దకు వెల్లగా అతడిని వెనుకనుండి తోసేసాడు. కిందపడిన సందిప్ పై బండరాయితో చాతీపై మోది హత్య చేశాడు. అక్కడే ఉన్న కట్టేలు, చేత్తతో సందిప్ డేడ్ బాడిని దహనం చేసి ఆటోను, సందిప్ మొబైల్ ను తీసుకుని హైద్రబాద్ కు పరారి అయ్యారు. బుదవారం మాదవనగర్ వద్ద దొరికిన సతీష్ ను పోలీసులు తమదైన శైలిలో విచారించగా తానే సందిప్ ను హత్య చేసినట్లు ఒప్పుకోగా అతడివద్దనుంచి సందిప్ కు చెందిన ఆటో, సెల్ పోన్ స్వాధినం చేసుకున్నారు. మిస్సింగ్, మర్డర్ కేసును 24 గంటల వ్యవధిలో చెందిన నార్త్ రూరల్ సిఐ, ఐదవ టౌన్ ఎస్ ఐలను సిబ్బందిని ఎసిపి రాజావేంకట్ రెడ్డి అభినంధించారు.

# గ్రాడ్యుయేట్ బోర్డ్ ఏర్పాటుకు కృషి

- ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పులగం దేవిదాస్




**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్) :** గ్రాడ్యుయేట్ బోర్డ్ ఏర్పాటుతో ఉచిత విద్య ఉచిత వైద్యం అందించేందుకు కృషి చేస్తానని మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ కరీంనగర్ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పులగం దేవిదాస్ అన్నారు. నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పులగం దేవిదాస్ మాట్లాడారు. గ్రాడ్యుయేట్ బోర్డ్ స్వయం ప్రతిపత్తి సంస్థ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. బోర్డులో ఐఏఎస్, ఐపిఎస్ ఆఫీసర్ల పాలనలో ప్రత్యేక అధికారాలతో పర్యవేక్షణకు కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్రంలోని గ్రాడ్యుయేట్ లకు బోర్డు పరిధిలోకి తీసుకువచ్చి వారి సంక్షేమానికి కృషి చేస్తానని చెప్పారు. గ్రాడ్యుయేషన్ తరువాత మూడేళ్ల పాటు రూ.10 వేల నిరుద్యోగ భృతి చెల్లించేందుకు కృషి చేస్తానని తెలిపారు. విదేశాల్లో ఉన్నత చదువులకు పేద విద్యార్థులకు ఫీజులు ప్రభుత్వం చెల్లించేలా కృషి చేస్తానని చెప్పారు. పోటీ పరీక్షలు ఉద్యోగ పరీక్షలకు వెళ్లే నిరుద్యోగ గ్రాడ్యుయేట్లకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. కార్పోరేట్ విద్యా సంస్థల్లో బిపిఎల్ విద్యార్థులకు ఉచిత విద్య అమలుకు కృషి చేస్తానని తెలిపారు. గిరిజన ఏజెన్సీలో నిరుద్యోగ గ్రాడ్యుయేట్లకు ప్రత్యేక డి.ఎస్.సి. నిర్వహణకు కృషి చేస్తానని చెప్పారు. ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్ ఏజెన్సీ పరిధిలో లిగ్విస్టిక్స్, లిటరేచర్, ఆర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. నాలుగు జిల్లాల పరిధిలో ఉన్న ఐఐటి లోని విద్యార్థులకు కనీస సౌకర్యాలతో పాటు విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

## గంజాయి పట్టివేత

- టాటా సఫారీ కారు, ఒకరు అరెస్టు



**మణుగూరు, ఫిబ్రవరి 19( నినాదం న్యూస్):** ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు ప్రాంతం నుంచి బెంగళూరుకి అక్రమంగా తరలిపోతున్న గంజాయి వాహనాన్ని మణుగూరులో బుధవారం ఎక్సైజ్ పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. ఎక్సైజ్ పోలీసులు అందించిన వివరాలు ప్రకారం ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు ప్రాంతం నుంచి బెంగళూరుకి తరలి వెళ్తున్న అక్రమ గంజాయి రవాణా చేస్తున్న టాటా సఫారీ కార్ ను 64 కేజీల గంజాయిని వ్యక్తిని సహా అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు ప్రాంతము నుంచి బయలుదేరిన సఫారీ టాటా కారు ఖచ్చితమైన సమాచారం మేరకు మణుగూరు ప్రాంతంలో రథం గుట్ట వద్ద కారును అరెస్టు చేయడం జరిగిందని ఎక్సైజ్ అసిస్టెంట్ సూపర్నెంట్ కరంచంద్ తెలిపారు. అనంతరం కారులో ఉన్న వ్యక్తిని కారును ఎక్సైజ్ స్టేషన్కు తరలించి విచారణ చేయగా ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు ప్రాంతం నుంచి తరలిస్తున్నట్లు నిందితుడు మహమ్మద్ జమీర్ అంగీకరించినట్లు వారు పేర్కొన్నారు. నిందితుడు కేరళ రాష్ట్రానికి చెందిన వ్యక్తిగా గుర్తించినట్లు ఆయన పేర్కొన్నారు. కారులో స్వాధీనం చేసుకున్న 64 కేజీల గంజాయి విలువ 19 లక్షల పదివేల రూపాయలు ఉన్నట్లు అంచనా వేశారు. ఈ దాడిలో కొత్తగూడెం ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ మణుగూరు ఎక్సైజ్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి భారీ ఎత్తున గంజాయి పట్టుకోవడం జరిగినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ లో సీఐ రాజిరెడ్డి ఎస్సై గౌతమ్ కిషోర్ పాల్గొనగా సిబ్బంది హబీబ్ పాషా వెంకటనారాయణ సుమంత్ ప్రసన్న శ్రీను ఆంజనేయులు పార్థసారథి సిబ్బంది పాల్గొన్నారు.


## గద్దెలపైకి కొమరం వారి ఇలవేల్పు రెక్కల రామక్క

- జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):** గిరిజనుల ఆరాధ్య దేవతలైన కొమరం వారి ఇలవేల్పు శ్రీ రెక్కల రామక్క జాతర ఆళ్లపల్లి మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీ పరిధిలో గల పెద్దూరు గ్రామంలో అత్యంత వైభవంగా జరగనున్న శ్రీ రెక్కల రామక్క జాతర మహోత్సవం మంగళవారం ప్రారంభమైంది. మంగళవారం రాత్రి ఆలయం వద్ద పూజారులు మండే మెలుగు కార్యక్రమం నిర్వహించారు. ఆదివాసి సాంప్రదాయాలతో పెద్దూరు గ్రామంలో ఎదురుకోలు నిర్వహించి వేల్పులొద్ది గుట్ట నుండి సాయంత్రం 6 గంటలకు గర్భగుడికి వచ్చింది. రెక్కల రామక్క గద్దెలపై కొలువు తీరగా బుధవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కుంకుమ పూజలు, అర్చనలు, ఒక్కపొద్దు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు జిల్లాలను నుంచి వచ్చే వడ్డెలు వేల్పులను గుడికి చేర్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొమరం హనుమంతరావు, కొమరం సత్యనారాయణ, మంగపేట మాజీ ఎంపీపీ కొమరం రామ్మూర్తి, కొమరం సురేందర్, కొమరం వెంకటేశ్వర్లు, కొమరం రాంబాబు,పాయం నరసింహారావు, రామ్మూర్తి, సతీష్, పూజారులు కొమరం కనకయ్య, కొమరం సీతయ్య, లాలయ్య, రఘు బాబు,రవి, ఎమ్మెల్యే పిఏ రాజేష్ కొమరం వారి ఇలవేల్పు ఆలయ నిర్వహన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ స్వరాజ్య స్థాపనకు ప్రాణాలర్పించిన యోధుడు ఛత్రపతి శివాజీ



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్) :** హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ హిందూ ధర్మ రక్షణ కోసం మొఘలులను ఎదిరించి, హిందూ స్వరాజ్య స్థాపనకు తన ప్రాణాలను అర్పించిన యోధుడని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ అన్నారు. నగరంలో బుధవారం ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా బోర్గం ప్రాంతంలో కొత్తగా ఏర్పాటు చేసిన శివాజీ మహారాజ్ విగ్రహాన్ని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఆవిష్కరించి, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం గాజుల్ పేట్, నాందేవాడ శివాజీ చౌక్ వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి, శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. శివాజీ మహారాజ్ వీరత్వానికి తల్లి జిజియా బాయ్ గొప్ప స్ఫూర్తి, చిన్నతనం నుంచే ఆయనను శత్రువులను ఎదిరించేలా తీర్చిదిద్దారని కొనియాడారు. మొఘలుల కాలంలో హిందువులను బానిసలుగా చేసి, మత మార్పిడులు బలవంతంగా జరిగించిన రోజుల్లో శివాజీ మహారాజ్ 17వ ఏటనే కత్తి చేతపట్టి జై భవాని అంటూ మొఘలులపై తిరుగుబాటు చేశారని తెలిపారు. నేటి యువత మొఘల్ చరిత్ర కంటే, ఛత్రపతి శివాజీ, వీరసావర్కర్, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ లాంటి మహానుభావుల చరిత్ర తెలుసుకోవాలని సూచించారు. హిందూ యువత మేల్కొని హిందూ ధర్మాన్ని పరిరక్షించాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. 2048 నాటికి హిందూ దేశంగా మార్చడానికి ప్రతి హిందూ యువకుడు ప్రతిజ్ఞ చేయాలని, ఛత్రపతి శివాజీ మహారాజ్ మార్గంలో నడవాలని కోరారు. లవ్ జిహాద్ హిందూ మతాన్ని టార్గెట్ చేసే కుట్రలను గుర్తించి, ప్రతి హిందువు తన ధర్మాన్ని పరిరక్షించాలన్నారు. స్వామి వివేకానంద చెప్పినట్టు “ఉక్కు నరాలు, ఇనుప ఖండరాలు, వజ్ర సంకల్పం” కలిగిన యువతనే భవిష్యత్తు భారతదేశాన్ని నిర్మించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివాజీ ఉత్సవ సమితి సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం



# విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912 టోల్ ఫ్రీ నంబర్

- వినియోగదారులకు అందుబాటులో 24గంటల సేవలు
- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



ములుగు ప్రతినిధి, (నినాదం) : విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన సేవలు అందించడంలో భాగంగా ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తినా 1912 టోల్ ఫ్రీనంబర్ కు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912 టోల్ ఫ్రీ నంబర్, 24గంటలు వినియోగదారులకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తారని ఆయన తెలిపారు. విద్యుత్ సరఫరాలో తలెత్తే ఇబ్బందులైన ట్రాన్స్ఫార్మర్ల ఫేయిల్యూర్లు, ఫ్యూజ్ ఆఫ్ కాల్స్ , లోవోల్టేజి , బ్రేక్ డౌన్స్, , ప్రమాదభరింతగా ఉన్న స్థంబాలు, వైర్లు తదితర సమస్యలపై టోల్ ఫ్రీ నంబర్‌ను వినియోగించుకోవా లన్నారు. విద్యుత్ బిల్లుల సమస్యలైన వినియోగదారుడి పేరు మార్పు, బిల్లులలో తేడాలు, బిల్లులో ఏమైనా హెచ్చుతగ్గులు, ఆగిపోయిన మీటర్లు, పోయిన మీటర్లు. నూతన సర్వీసు మంజూరు, సర్వీస్ క్యాన్సలేషన్ లాంటి అన్ని రకాల విద్యుత్ సేవలో ఉన్న సమస్యలు టోల్ ఫ్రీ నంబర్ 1912 సంప్రదించి సేవలు పొందగలరని కోరారు. ప్రతి ఒక్క వినియోగదారుడు గుర్తు పెట్టుకునేలా టోల్ ఫ్రీ నంబర్ 1912 ను విస్తృతంగా ప్రచారం చేపడుతున్నామని చెప్పారు. అలాగే రైతులకు అవగాహన కల్పించడం కొరకు ఈ నంబర్ ను ప్రతి ట్రాన్స్ఫార్మర్ల పై ముద్రించామని తెలిపారు. వినియోగదారుల ఫిర్యాదులు సత్వర పరిష్కారం కావడానికి టోల్ ఫ్రీ నంబర్లు ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. వినియోగదారుల అభిప్రాయం కూడా తీసుకోబడుతుందని అన్నారు. ముఖ్యమైన కార్యాలయాలకి నిరంతర విద్యుత్ సరఫరాకి తగిన చర్యలు తీసుకోవాలని విద్యుత్ అదికారులని నిర్దేశించడం జరిగిందని ఆయన తెలిపారు.

## దశ దిన కార్యక్రమానికి హాజరైన మోకుదెబ్బ రమేష్ గౌడ్



నర్సంపేట, ఫిబ్రవరి 19(నినాదం) : నర్సంపేట మండలం కమ్మపల్లి గ్రామానికి చెందిన వేముల కట్టస్వామి గౌడ్, చీకటి ఓదెలు గౌడ్, పోశాల మహేందర్ గౌడ్ ల మామ గారైనా సార సాంబయ్య గౌడ్ దశ దిన కార్యక్రమం బుధవారం ఆయన స్వగృహంలో జరిగింది. ఈ కార్యక్రమానికి గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరయ్యారు.సాంబయ్య గౌడ్ చిత్ర పటానికి రమేష్ గౌడ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, నాంపల్లి వెంకట్ గౌడ్,ఆర్టిసి జేఏసీ నాయకులు వేముల రవి గౌడ్, వేముల సారంగం గౌడ్, వేముల కృష్ణ ప్రసాద్ గౌడ్, వేముల సుదర్శన్ గౌడ్,వేముల శంకర్ గౌడ్,వేముల రమేష్ గౌడ్, మునిసిపల్ బిల్ కలెక్టర్ విలాసారపు సరేందర్ గౌడ్, వేముల కృష్ణ గౌడ్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## సీసీఐ ద్వారా పత్తిని కొలుగోలు చేయాలి

- రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజాద్ పాషా



ములుగు ప్రతినిధి, (నినాదం) : ఏజెన్సీ ప్రాంతమైన ములుగు ములుగు జిల్లాలో పండిన పత్తి పంటను సీసీఐ ద్వారా కొనుగోలు చేయాలని తెలంగాణరాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ అంజాద్ పాషా డిమాండ్ చేశారు. జిల్లాలో సుమారు 15వేల ఎకరాల్లో పత్తి పంట సాగు చేశారని, ఈసారి కొంత ఆలస్యంగా పత్తి తీశారని ఆయన తెలిపారు. సీసీఐ కొనుగోళ్లు సాంకేతిక కారణాలతో బంద్ చేశారని, తద్వారా అమాయక రైతులు ఆర్థిక బలహీనలతో తక్కువ ధరకే స్థానిక వ్యాపారస్తులకు అమ్ముకోవడం జరుగుతుందని, సరైన మద్దతు ధర పొందక అనేక మంది రైతులు అప్పుల పాలవుతున్నారన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా జిల్లాలో ఫిబ్రవరి నెల పూర్తి వరకు కొనుగోలు జరిగేటట్లుగా వెంటనే ప్రారంభించేలా జిల్లా అధికారులు చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. అధికారులు చర్యలు తీసుకోని పక్షంలో రైతులతో కలిసి ఆందోళనలు చేస్తామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్

ఎల్కతుర్తి, ఫిబ్రవరి 19(నినాదం) : పెకాట రాయుళ్లను చేసినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన సమాచారం మేరకు తమ సిబ్బంది తో కలిసి కోతులనడుమ రైతు వేదిక దగ్గరలో, కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని సమాచారం రాగ, అక్కడికి వెళ్ళగా, అక్కడ ఏడుగురు పేకాట ఆడుతూ కనిపించారు. అందులో ఆరుగురు వ్యక్తులు దొరికినారు మరోక వ్యక్తి పారిపోయినాడు. సల్ల రాజు తోకలపల్లి 2) పంద్రాలబిక్షపతి హుజురాబాద్ 3). బండ రాజయ్య, హుజురాబాద్ 4). పల్లెబోయిన రవి కోతుల నడుమ 5). కాశరాజు, కోతుల నడుమ6)కొమ్మరాజు మల్లయ్య, వీరు ఆరుగురు దొరకగా, వీరి వద్ద నుండి 3070 రూపాయల నగదు మరియు 3 సెల్ ఫోన్లు, 1 ఆటో,2 టూ వీలర్స్,పేక ముక్కలు. స్వాధీనపరచుకొన్నము.మరోక వ్యక్తి అక్కడి నుండి పారిపోయినాడు. అతని వివరాలు తెలుసుకోగా అతని పేరు 7) హుజురాబాద్ తెలిపారు. ఎస్ఐ తోపాటు, ప్రొబేషనరీ ఎస్ఐ గోవర్ధన్ , హెడ్ కానిస్టేబుల్ విటల్ రావు, బుచ్చి లింగం, పీసీ భాస్కర్ రెడ్డి, హెచ్ జి వీరస్వామి ఉన్నారు.

## వివాహా వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



చింతపల్లి, ఫిబ్రవరి 19(నినాదం న్యూస్) : మండలంలోని గడియ గౌరారం గ్రామానికి చెందిన జక్కుల వెంకటయ్య, వెంకటమ్మ ల కుమారుడు నాగరాజు , పుష్పలత వివాహా వేడుకల్లో ఆ గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు ఉజ్జిని హేమలత నరేందర్ రావు బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో లింగం , రమేష్ , సంతోష్ రావు , అంజల్ రావు , అదిరాల కృష్ణయ్య ,జెనిగల యాదయ్య , గండికోట కృష్ణయ్య , జక్కుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపార రంగంలో దూసుకుపోతున్న మరిపెడ మున్సిపాలిటీ

- బొమ్మరిల్లు ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించిన సీఐ రాజ్ కుమార్ గౌడ్



డోర్నకల్ /మరిపెడ ఫిబ్రవరి 19(నినాదం న్యూస్) : మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ వ్యాపార రంగంలో దినదిన అభివృద్ధి చెందుతుందని సీఐ రాజ్ కుమార్ గౌడ్ అన్నారు..మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని రాజీవ్ సెంటర్ లో ప్రోప్రేటర్ వూరుకొండ గణేష్ బొమ్మరిల్లు ఫ్యామిలీ రెస్టారెంట్ ను సీఐ రాజ్ కుమార్ గౌడ్ ప్రారంభించారు.యువత వ్యాపార రంగాన్ని ఎంచుకొని స్వయం ఉపాధి పొందే దిశగా అడుగులు వేయాలన్నారు. బొమ్మరిల్లు ఫ్యామిలీ రెస్టారెంట్ నూతనంగా ప్రారంభమైన సందర్భంగా కస్టమర్లకు మూడు రోజుల పాటు ప్రారంభోత్సవ ఆఫర్లను ప్రకటించారు..ఈ కార్యక్రమంలో కారంపూడి భద్రాచలం,వూరుకొండ శ్రీనివాస్,కారంపూడి లింగన్న,స్టాలిన్, ప్రశాంత్,అరుణ్ కుమార్,సరేష్ రెడ్డి,ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి



ఎల్కతుర్తి, ఫిబ్రవరి 19(నినాదం) : చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి పురస్కరించుకొని మండలంలోని, దామెర, చింతలపల్లి, సూరారం, ఎలుకతుర్తి, ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. దామర గ్రామస్తులు బైకు ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన,ఆరె కుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సుఖినే సంతాజీ, మాట్లాడుతూ,ఆరెకుల ఆరాధ్య దైవ సమానులు మహారాష్ట్ర కుంబి కులంలో జన్మించి స్వసక్తితో మారాట సామ్రాజ్యం స్థాపించి, దేశంలోని బహుజనులకు చీకటి బతుకుల్లో వెలుగులు నింపిన వ్యక్తి చత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. మండల కేంద్రంలోని ఆరెకులస్తుల మండల అధ్యక్షులు కుడితాడి రాజు ఆధ్వర్యంలో, జరిగినటువంటి చత్రపతి శివాజి మహారాజ్ జయంతి వేడుకలను పార్టీలకతీతంగా జయంతి వేడుక నిర్వహించారు. అనంతరం చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ, దేశంలోని రైతులు స్త్రీలు ఉన్నత వర్గాలు నిమ్మ వర్గాలకు భాగస్వామ్యం చేసి, ఆదర్శ బహుజన రాజ్యం స్థాపించిన యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు. చిన్నతనంలోనే యుద్ధం చేసి కోటలను గెలుస్తూ మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి,వారికి చరమ గీతం పాడి భారతదేశంలో మరాఠా సామ్రాజ్యం స్థాపించి, స్త్రీని గౌరవించి హిందూ ధర్మానికి వన్నెతెచ్చిన వీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరె సంఘం మండల అధ్యక్షుడు కుడితాడు రాజు, జిల్లా నాయకులు, హింగే భాస్కర్, సుక్కిన సుధాకర్ రావు, హంబీర్ శ్రీనివాస్, హింగే రవీందర్, వరికల కృష్ణ, కదం రాజు, రాజేశ్వరరావు, కృష్ణ గోలి రాజేశ్వర్ రావు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్ బక్కి, రవీందర్ రెడ్డి, రాజేందర్, బిక్షపతి, రమేష్,హింగేశ్రీకాంత్, రమేష్ బాబు, సురేందర్, సతీష్, తదితరులు పాల్గొన్నారు..

## దొరికితే దొంగ... లేదంటే దొర...!

- అక్రమాన్ని సక్రమం చేసేందుకు రైతుతో మంతనాలు
- మహాదేవపూర్ రేంజ్ పరిధిలో అటవీ శాఖ అధికారుల తీరు



మహాదేవపూర్, ఫిబ్రవరి19 (నినాదం న్యూస్) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల అటవీ శాఖ రేంజ్ పరిధిలోని అటవీ శాఖ అధికారులు దొరికితే దొంగ.... లేదంటే దొర అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. వివరాల్లోకి వెళితే... మంగళవారం రైతు వద్ద 3500 రూపాయలు లంచం తీసుకున్న విషయం నినాదం న్యూస్ లో ( లంచాల మత్తులో అటవీ శాఖ అధికారులు) అనే శీర్షిక న బుధవారం వెలువడిన వెంటనే లంచం తీసుకున్న మహదేవపూర్ బీట్ ఆఫీసర్ ఉదయం నుండి ఆ రైతుకు ఫోన్ చేసి నీవు వెంటనే ఆధార్ కార్డు తీసుకొని రావాలి రిసిప్ట్ రాసి ఇస్తామంటూ రైతుకు పదే పదే ఫోన్ చేయటం తీసుకున్న లంచం రూపాయలను సక్రమం చేసేందుకు ఆ రైతుతో ఫోన్లో మంతనాలు జరపటం చర్చనీయాంశమైంది. లంచం విషయం కాస్త బహిర్గతం కావడంతో ఉన్నతాధికారుల ఒత్తిడి మూలంగానో రైతుతో బుజ్జగింపుల కార్యక్రమాన్ని నిర్వహిస్తుండటం, ఆ రైతు ససేమిరా అనటం కొనసాగుతుంది. ధైర్యంగా ఓ ప్రైవేట్ వ్యక్తిని పంపి లంచం తీసుకున్న రూపాయలను తాను ఏ తప్పు చేయలేదని ఆ బీట్ ఆఫీసర్ ఉన్నతాధికారులకు సర్ది చెప్పుకోవడానికి రైతుతో ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాడు. ఈ విషయం కాస్త సి సి ఎఫ్, డీఎఫ్ఓ లకు తెలియడంతో ఆ బీట్ ఆఫీసర్ లంచం డబ్బులను ప్రభుత్వ నికి ఫైన్ వేసినట్లు చూపించడానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నాడు.

**ఫైన్ వేసే వారైతే.. ప్రైవేట్ వ్యక్తిని ఎందుకు పంపినట్లు**

వంట చెరుకుతో దొరికిన ఎద్దులబండికి ఫైన్ వేసే వారే అయితే వెంటనే అటవీ శాఖ కార్యాలయానికి తీసుకువెళ్లి ఆ రైతు వద్ద రూపాయలు తీసుకుని ఫైన్ రిసిప్ట్ ఇవ్వాల్సింది పోయి ఓ ప్రైవేటు వ్యక్తిని పంపి లంచం తీసుకొని మరునాడు పేపర్లో వార్త వచ్చిన తర్వాత రైతుకు ఫోన్ చేసి ఆధార్ కార్డు తీసుకుని రా ఫైన్ రిసిప్ట్ రాసిస్తా అంటూ బ్రతిమిలాడటం ఎందుకని ఆ రైతు ప్రశ్నిస్తున్నాడు. ఈ విషయమై మహాదేవపూర్ ఎఫ్ఆర్ఓ రవీందర్ ను వివరణ కోరడానికి ఫోను చేయగా ఫోన్ లిఫ్ట్ చేయకపోవడం కొసమెరుపు.

## ఏండ్లు గడుస్తున్న రోడ్డు లేకపాయే

- కోదాడకు కూతవేటు దూరంలో ఉన్న
- నోచుకోని రహదారి
- అజ్మీర తండా రోడ్డు లేక పరిస్థితి అధ్వానం
- కాంగ్రెస్ నాయకుడు బానోతు కాంతారావు ఆరోపణ



కోదాడ/అనంతగిరి, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్): అనంతగిరి మండల పరిధిలోని ఖానాపురం ఆవాస గ్రామమైన అజ్మీర్ తండా కు రోడ్డు మార్గం లేక నిత్యం నరకయాతనతో అనుభవిస్తున్నామని కాంగ్రెస్ నాయకుడు బానోతు కాంతారావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ...ఎన్నో సంవత్సరాల నుంచి ఈ రోడ్డు మార్గాన నిత్యం నరకం అనుభవిస్తున్నామన్నారు. అజ్మీర్ తండ గ్రామంలో రోజు కూలి పనికి వెళ్లే కార్మికులు వ్యవసాయ కూలీలు విద్యార్థులు ప్రతిరోజు మట్టి రోడ్డు పైనే ప్రయాణం కొనసాగిస్తున్నారు.రోజు ఖానాపురం గ్రామం నడిచి వెళ్లి అక్కడ నుంచి ప్రయాణం కొనసాగిస్తున్నారు .రాత్రిపూట రోడ్డు మార్గాన రావాలంటే పరిస్థితి చాలా దయనీయంగా ఉందని, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చొరవ చూపి రోడ్డు సౌకర్యం కల్పించాలని కాంతారావు విజ్ఞప్తి చేశారు.

## రైతు భరోసా నిధులు వెంటనే అకౌంట్లో జమ చేయాలి

- బిఆర్ఎస్ జిల్లా నాయకులు మట్టపల్లి పుల్లయ్య గౌడ్



కోదాడ/అనంతగిరి, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్): ఖాతాల్లో జమ కానీ రైతు భరోసా నిధులు వెంటనే అకౌంట్లో జమ చేయాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు మట్టపల్లి పుల్లయ్య గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ...గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ అధికారుల పరిస్థితి అడకత్తెరలో పోక చెక్కలగా మారింది అని. ఎకరాకు రూ.6,000 చొప్పున రైతు భరోసా రైతుల ఖాతాల్లో జమ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినా ఆచరణలో వారి ఖాతాల్లో జమ కావడం లేదు అని. తత్ఫలితంగా కొద్ది రోజులుగా రైతుల నుంచి వచ్చే ప్రశ్నలకు వ్యవసాయ అధికారులు సమాధానం చెప్పలేకపోతున్నారు అని అన్నారు. కొంతమంది రైతులకు ఎకరా పొలం ఉంటే అందులో ఒకటి కంటే ఎక్కువగా ఉన్న సర్వే నంబర్లు గల భూముల్లో కొన్ని సర్వే నంబర్లు గల రైతుల ఖాతాల్లో మాత్రమే రైతు భరోసా నిధులు జమ అవుతున్నాయి అని అన్నారు. అంతేకాకుండా 6 గ్యారెంటీల పేరుతో అధికారులకు వచ్చి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందిందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి రైతులకు పూర్తిస్థాయిలో రైతు బంధు నిధులను విడుదల చేయాలని ప్రభుత్వని డిమాండ్ చేశారు. లేని పక్షాన రైతులందరినీ ఏకం చేసి బొల్లం మల్లయ్య యాదవ్ సారధ్యంలో నియోజక వర్గం మొత్తం రైతుల ఉద్యమాన్ని చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## రాణి రుద్రమ, రాణా ప్రతాప్ రెడ్డిలను పరామర్శించిన గరికపాటి



నర్సంపేట, ఫిబ్రవరి19 (నినాదం) : బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ దేవి,వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డిల మాతృమూర్తి గోగుల జయశ్రీ ఇటీవల మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకొని నర్సంపేటలోని వారి స్వగృహానికి వెళ్లి కీశే. జయశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్ రావు బుధవారం పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపెల్లి నరసింహరములు, జిల్లా నాయకులు అజ్మీర శ్రీనివాస్, ఆబోతు రాజు యాదవ్, బాదం రంజిత్, యువ మోర్చ నాయకులు కొంకిస విఘ్నేష్ గౌడ్, సన్నిహితులు, నియోజకవర్గ నాయకులు రావడం జరిగింది.

## ఇసుక క్వారీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్



మహాదేవపూర్ ఫిబ్రవరి19 (నినాదం న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో నిర్వహిస్తున్న ఇసుక క్వారీ యజమాన్యాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఒక ప్రకటనలు డిమాండ్ చేశారు. ఇసుక క్వారీ యజమాన్యాలు ఇప్పటివరకు అక్రమంగా వసూలు చేసిన సొమ్మును రికవరీ చేయాలని లేదంటే వారి క్వారీలను రద్దు చేయాలని అన్నారు. పేదవాళ్లు చిన్న చిన్న తప్పులు చేస్తే అధికారులు కఠిన శిక్షలు వేస్తున్నారు కానీ ప్రభుత్వానికి భారీ ఎత్తున నష్టం చేస్తూ కోట్లలో దండుకొని తిరుగుతున్న వారి పై నామ మాత్రపు విచారణలు కాకుండా అట్టి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తెలిపారు. ఇసుక క్వారీలలో ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టిన వారిని వెంటనే గుర్తించి ప్రభుత్వం వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

## సామాన్యుల గుమ్మం వద్దకే న్యాయసేవలు

- అండగా నిలుస్తున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ
- డిఫెన్స్ కౌన్సిల్ కంప అక్షయ



భూపాలపల్లి, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్) : సామాన్యుల గుమ్మం వద్దకే న్యాయసేవలు తీసుకెళ్లడంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ చొరవ తీసుకుంటుందని డిప్యూటీ, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ కంప అక్షయ, జి. ప్రియాంక తెలిపారు. వేశాలపల్లి గ్రామ చౌరస్తాలో బుధవారం ప్రజలకు న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మొబైల్ వ్యాన్లో వేశాలపల్లి కి చేరుకున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ బృందం గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఆర్థికంగా వెనకబడిన, నిమ్న కులాల వారికీ, మహిళలకు, వయో వృద్ధులకు ఉచిత న్యాయ సహాయం అందించడమే జిల్లా న్యాయసేవాధికార సంస్థ యొక్క లక్షమని వారు తెలిపారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణాల్లో మార్చి 08 న నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసులు పరిష్కరించబడతాయని, కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పోషకాహార లోపంతోనే కంటి సమస్యలు

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. గోపాల్‌రావు



ములుగు ప్రతినిధి, (నినాదం): పోషకాహర లోపంతోనే కంటి సమస్యలు ఏర్పడుతాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాల్‌రావు అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పాఠశాల విద్యార్థుల ఐ రీ స్క్రీనింగ్కు కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కంటి సమస్యలు రాకుండా పోషకాలు ఉండే ఆకుకూరలు ,గుడ్లు ,పాలు మాంసకృతులతో పాటు పసుపు రంగు గల పండ్లను ఎక్కువగా తీసుకోవాల న్నారు. ఎక్కువ సమయం టీవీల ముందు గడపకూడదని, సెల్ ఫోన్లను వాడకూడదని విద్యార్థులకు సూచించారు. జిల్లాలో ఒకటి రెండు దఫాలలో ప్రతి పాఠశాల విద్యార్థులకు కంటి సమస్యలపై స్క్రీనింగ్ చేశామని ,అందులో 1427 పిల్లలకు కంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించామని, వీరికి రోజుకు 100 విద్యార్థుల చొప్పున ఆర్బిఎస్కే వాహనాల ద్వారా స్కూళ్లకు వెళ్లి విద్యార్థులకు కంటి స్క్రీనింగ్ పరీక్షలు చేయించి అద్దాల కొరకు ఆర్డర్లు చేస్తున్నామని తెలిపారు. అనంతరం ఆర్బి ఎస్కే కార్యక్రమ వైద్యాధికారులు, ఫార్మసిస్టులు , ఆరోగ్య కార్యకర్తలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. వైద్య ఆరోగ్యశాఖ, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశానుసారం స్కూల్ విద్యార్థుల కంటి రీబి స్క్రీనింగ్ పరీక్షలను, నిర్దేశించిన కాలంలో నిర్దిష్టమైన ప్రణాళికలతో సిబ్బంది సమన్వయంతో పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉప వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్, ప్రధాన ఆస్పత్రి ఆర్ఎంఓ కంటి వైద్య నిపుణులు డాక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా ఆర్బీఎస్కే ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రణధీర్ మాత సంరక్షణ పోషకాహార ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ ఆప్రిన్ ,ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ నరహరి ఆర్బిఎస్ కే వైద్యాధికారులు డాక్టర్. శ్రీనివాస్ డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ శ్రీలత డాక్టర్. జయప్రద, డాక్టర్ సుజాత డాక్టర్ సప్న, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ ప్రత్యూష, ఆప్తాలిమిక్ ఆఫీసర్స్ తిరుపతి, గోపాల్ రెడ్డి, ఫార్మసిస్టులు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం

గురువారం, తెలంగాణ
20 ఫిబ్రవరి 2025
www.ninadam.co.in

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి19 (నినాదం న్యూస్):** ధైర్యసాహసాలకు మారు పేరు ఎత్తుకు పైఎత్తు వేసే అపర చాణక్యుడు హిందుధర్మం కాపాడిన దురంధరుడు,పరాయిలకు సింహస్వప్నం అయిన చత్రపతి శివాజీ మహారాజ్ గారి 395'వ జయంతి ఉత్సవాలను మియాపూర్ లో ఘనంగా నిర్వహించారు. మియాపూర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు బిఎస్ఎన్ కిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీకి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయన స్ఫూర్తితో యువత ముందుకు నడవాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. స్వరాజ్యం కోసం, ధర్మస్థాపన కోసం మొఘలులను, ఎంతో మంది కరుడుగట్టిన రాజుల్ని సైతం ఎదిరించి మట్టికరిపించిన యోధుడు.దేశం కోసం ప్రాణాలను సైతం అర్పించాలని సందేశాన్నిచ్చిన దేశభక్తుడు. అలాంటి గొప్ప యోధుడి అడుగు జాడల్లో మనం అంతా నడవాలని కిరణ్ యాదవ్ తెలిపారు. మరోవైపు ప్రియతమ నాయకుడు బిఆర్ఎస్ కూకట్పల్లి శాసనసభ్యులు శేర్లింగంపల్లి ఇన్చార్జి మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు స్కూలు విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కలిదిండి రోజా గోప్రారాజు శ్రీనివాస రావు,రాజేష్, మెడిప్లస్ శ్రీను, శ్రీశైలం, చిన్న ,జాంగిర్ బిఆర్ఎస్ శేర్లిలింగంపల్లి నాయకులు రాజు వడ్డే రాజ్, రాజు యాములవలస ముజీబ్ ,రోహిత్, జస్వంత్, తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన యువజన కాంగ్రెస్ శిక్షణ శిబిరం



**మహేశ్వరం, ఫిబ్రవరి 18 నినాదం న్యూస్):** సోనియమ్మ కుటీరంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యువజన కాంగ్రెస్ శిక్షణ శిబిరం నేడు ముగియనున్న సందర్భంగా మంగళవారం ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి యువజన కాంగ్రెస్ నాయకులకు దిషా నిర్దేశం చేసిన ఏఐసీసీ కార్యదర్శి మహబూబ్ నగర్ పార్లమెంట్ ఇం చార్జి చల్లా వంశీ చందర్ రెడ్డి, టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, ఏఐసిసి మెంబర్ డాక్టర్ కోట నీలిమ, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి,ఫిషర్స్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి ముదిరాజ్, బడంగ్ పేట మున్సిపాలిటీ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాతరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి నాయకులకు ఘన స్వాగతం పలికిన యువజన కాంగ్రెస్ నాయకులు పెద్దలకు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ.. గత రెండు రోజులుగా శిక్షణ శిభిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ యువజన కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కోసం సైనికుల్లా పనిచేయాలని అన్నారు, అదేవిధంగా రానున్న లోకల్ బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం యువజన కాంగ్రెస్ కీలక పాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది నాయకులు పెద్దలు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆర్టిఏ సభ్యునిగా జైపాల్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ (ఆర్టిఏ) సభ్యునిగా తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి నియమితులైనారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని భీమిడి జైపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం భీమిడి జైపాల్ రెడ్డి కి కొలను హనుమంత రెడ్డి శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పదవి రావడానికి భీమిడి జైపాల్ రెడ్డి కి సహకరించిన హన్మంత రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతా రామ స్వామి దేవస్థానం చైర్మన్ పేండం లక్ష్మి నారాయణ (నాని), ధర్మకర్తలు భీమిడి సంజీవ రెడ్డి (కొండల్ రెడ్డి), గుడిసెనీ హరికృష్ణ, తూంకుంట జగదీశ్ గౌడ్, అల్వాల్ సొసైటీ మాజీ డైరెక్టర్ మొగుళ్ళ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు జాఫర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వజ్జల శేశాంత్(బన్నీ), యూత్ నాయకులు భీమిడి బాల్ రెడ్డి, సందీప్ రెడ్డి, ప్రదీప్, వెంకటేశ్, భాను చందర్, భరత్ పాల్గొన్నారు.

## చెరువులో పడి ఇద్దరు యువకులు మృతి

**జిన్నారం/ పటాన్ చెరు 19 (నినాదం న్యూస్)**



ఈత సరదా ఇద్దరి నిండు ప్రాణాలను బలితీసుకుంది. ఈత కోసం వెళ్లి ఇద్దరు యువకులు చెరువులో పడి మృతి చెందారు. ఈ విషాదకర సంఘటన సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం వావిలాల గ్రామంలో చోటుచేసుకుంది. మంగళవారం సాయంత్రం 5 గంటల సమయంలో చర్చి గాగిల్లాపూర్ కి చెందిన వల్లపు నరేష్(26) S/o రాంబాబు మరియు అతని స్నేహితుడు పల్లపోలు శంకర్(22) S/o రాజు జిన్నారం మండలంలోని వావిలాల గ్రామంలో గల పీర్ల చెరువు వద్దకు నరేష్ యొక్క స్కూటీ మీద వచ్చి కల్లు తాగి అనంతరం దుస్తులు తీసి స్కూటీ మీద పెట్టి చెరువులో ఈత కొట్టడానికి దిగగా చెరువు లోతు ఎక్కువగా ఉండడంతో ప్రమాదవశాత్తూ చెరువులో మునిగిపోయినారు. అదే సమయంలో బర్లు మేపుకుంటూ అటుగా వెళుతున్నటువంటి వ్యక్తి చూసి కాపాడటానికి ప్రయత్నించినప్పటికీ ఫలితం లభించలేదు. నిన్నటి నుండి జంగంపేట్ మరియు వావిలాల గ్రామస్తులు ఈతగాళ్ల సహాయంతో శవాల కోసం గాలించగా ఈరోజు మధ్యాహ్నం అందాజుగా 1.30 ప్రాంతంలో బాడీలను వెలికి తీసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చత్రపతి శివాజీ యువతకు ఆదర్శనీయుడు

- సొంటిరెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ మహదేవపురం చౌరస్తా, శ్రీరామ్ నగర్ లలో మధుసూదన్ వారి మిత్రమండలి, జగద్గిరిగుట్ట 126 డివిజన్ లో మహేష్ గౌడ్ , మరలింగ , పవన్ వారి మిత్రమండలి ఏర్పాటు చేసిన శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి హాజరై శివాజీ విగ్రహానికి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పున్నారెడ్డి మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ యువతతో పాటు మనందరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిత్రపత్ర శివాజీ జయంతి వేడుకల నిర్వాహకులు, అభిమానులు పాల్గొన్నారు.

# దేవాలయాలు ఆధ్యాత్మిక నిలయాలు

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**జిన్నారం /పటాన్చెరు, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):** దేవాలయాలు ఆధ్యాత్మిక నిలయాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ అక్క మహంకాళి సహిత కామారతి బీరప్ప విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరూ దైవ చింతన అలవర్చుకోవాలని కోరారు. దేవాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు. స్వామి వారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ






కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ ఉపేందర్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కుమార్ గౌడ్, లింగారెడ్డి, మెరాజ్ ఖాన్, సందీప్, రామకృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం నిర్వహించాలి

**అల్వాల్, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):** అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చ బొల్లారంలో ఉచిత మెగా వైద్య శిబిరము నిర్వహించాలని ఉచిత సేవలు అందించే అరుంధతి ఆసుపత్రి వ్యవస్థాపకుడు మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని నార్ల సురేష్తో పాటు మచ్చ బొల్లారం ప్రాంతవాసులు కోరారు. దానికిగాను ఎమ్మెల్యే మరియు రాజశేఖర్ రెడ్డి సానుకూలంగా స్పందించారన్నారు.సురేష్ సేవాసమితి వ్యవస్థాపకుడు బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు నల్ల సురేష్ మాట్లాడుతూ పేదలను దృష్టిలో పెట్టుకొని అరుంధతి ఆసుపత్రి ద్వారా చేయుచున్న ఉచిత సేవలు పేదవాళ్లందరికీ ఎంతో ఉపయోగపడుతున్నాయని 23 న ఆదివారం రోజున ఉచిత మెగా వైద్య శిబిరం మచ్చ బొల్లారం మార్కెట్ గణేష్ టెంపుల్ సమీపమున నిర్వహించబడుచున్నది కావున ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని మీ ఆరోగ్యాన్ని



మెరుగుపరుచుకోవాలని నర్ల సురేష్ కోరారు. ఈ కార్యక్రమంలో శోభన్, శరణ్ గిరి ,అరుణ్ ,రవి, దశరథ్, శ్రీరాములు, మనోజ్ ధనరాజ్, బాలేష్ పాల్గొన్నారు

## ఆపద మొక్కుల వాడు గోవిందుడు





- నీలం మధు ముదిరాజ్

**జిన్నారం/ పటాన్చెరు, ఫిబ్రవరి 29 (నినాదం న్యూస్):** ఆపద మొక్కుల వాడు అనాథ రక్షకుడు భక్తుల కోర్కెలు తీర్చే కలియుగ దైవం వేంకటేశ్వరుడు అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. బుధవారం పటాన్ చెరు నియోజకవర్గం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సుజాతమహేందర్ రెడ్డి, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ భూ సమేత వెంకటేశ్వర స్వామి అష్టాదశ వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆయన స్థానిక నాయకులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనకు నిర్వాహకులు ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయంలో నీలం మధు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ... దేవాలయాలలో నిర్వహించే ఉత్సవాలతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంటుందని తెలిపారు.ప్రతి ఒక్కరూ భక్తి భావం అలవర్చుకుంటే పోటీ ప్రపంచంలో పెరుగుతున్న ఒత్తిడిని జయించవచ్చన్నారు. వెంకటేశ్వర స్వామి కోరిన కోర్కెలు తీర్చే కోనేటి రాయుడని, ఆ బ్రహ్మాండ నాయకుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి, కార్మిక సంఘం నాయకులు వరప్రసాద్ రెడ్డి, సీనియర్ నాయకులు తలారి కృష్ణ,శంకర్, రాజ్ గోపాల్,ధర్మ రావు,బాలరాజు, ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ వీరత్వానికి ప్రతీక



- ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ మహదేవపురం,శ్రీరామ్ నగర్ లలో, కొంపల్లిలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలలో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛత్రపతి మహారాజ్ వీరత్వనికి ప్రతీక అన్నారు. అతని ధైర్యసాహసాలు మన అందరికీ ఆదర్శం అన్నారు. సమస్యలు ఉత్పన్నమైనప్పుడు వాటి పరిష్కారం కోసం చాణక్యుడిలా వ్యవహరించేవాడని కొనియాడారు. యువత ఛత్రపతి శివాజీ మహారాజ్ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చి రెడ్డి, శివకుమార్ గౌడ్,ప్రశాంత్ గౌడ్, జిమ్మి దేవేందర్, సాయిప్రసాద్, గుమస్త మధుసూదన్, గంగారాం, శ్రీనివాస్ రావు, దిలీప్, ప్రవీణ్, అశోక్, పులి రాజు, మురళి క్రిష్ణ, భాస్కర్, కృష్ణ యాదచ్, నరేష్ గౌడ్, సుజిత్ రెడ్డి, అఖిల్, సంతోష్ యాదవ్, నరేందర్, విష్ణు కాంత్, శివ, మాసన్న, పూర్ణ చందర్ గౌడ్, సుమంత్, అశోక్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## చిన్నారులను అభినందించిన ఎమ్మెల్యే

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్)**
జాతీయ, అంతర్జాతీయ స్థాయి మార్షల్ ఆర్ట్స్ విభాగం లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కుత్బుల్లాపూర్ ప్రాంతానికి చెందిన బ్రిలియంట్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ స్టూడెంట్ "చిన్నారి తేజశ్రీ, ఖుషీ శర్మ" లను పలువురు అభినందిస్తూ శుభాశీస్సులు అందజేశారు.ఇటీవల బిర్లా ప్లానిటోరియంలో కేశవ్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఇంటర్నేషనల్ రైజింగ్ స్టార్ మార్షల్ ఆర్ట్స్ 2025" అవార్డుతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బుధవారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో "ఇంటర్నేషనల్ రైజింగ్ స్టార్ మార్షల్ ఆర్ట్స్ 2025" అవార్డు గ్రహీతలు చిన్నారి తేజశ్రీ, ఖుషీ శర్మలు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిన్నారి తేజశ్రీ ని అభినందిస్తూ రానున్న రోజుల్లో కాలానుగుణంగా శిక్షణను పొంది అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మరిన్ని అవార్డులు సాధించి కన్న తల్లిదండ్రులకు, పుట్టిన ఊరుకు, చదువుకుంటున్న పాఠశాలకు, శిక్షకులకు మంచి పేరును తేవాలన్నారు.ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ మార్షల్ ఆర్ట్స్



అకాడమీ వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు దేవేందర్ గౌడ్, కుత్బుల్లాపూర్ కేబుల్ టీవీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ ప్రెసిడెంట్ టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా మెంబర్, సి 2 తెలంగాణ జర్నలిస్ట్ దుర్గారావు, టి యుడబ్ల్యూజే, ఐజేయు ప్రెస్ క్లబ్ మెంబర్, విజన్ ఆంధ్ర జర్నలిస్ట్ నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ సంఘాలు అభివృద్ధికి వారధులుగా నిలవాలి

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట126 డివిజన్ షిరిడీ హిల్స్ కాలనీ నూతన సంక్షేమ సంఘం అధ్యక్షులు బండ మహేందర్, కోశాధికారి కె.వినోద్ యాదవ్ లు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సంధర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ సంఘాలు ప్రజాప్రతినిధులకు, కాలనీవాసులకు నిత్యం అందుబాటులో ఉండి అభివృద్ధికి వారధులుగా నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామీ దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, బస్తీ వాసులు నగేష్ , పోచయ్య , స్వామీ దాస్, గోపాల్ ,విజయ్ , విష్ణు ,అనిల్, రాజు, బాబు నాయక్ , వీరారెడ్డి , లక్ష్మా రెడ్డి, సుందర్, కిషోర్, సాయి, జీవన్, నరేందర్ బండ, భాస్కర్, పవన్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దత్త దేవాలయ ప్రతిష్టాపనోత్సవం

**అల్వాల్, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్)**
ఓల్డ్ ఆల్వాల్ శ్రీ సాయి బృందావన్ కాలనీ జొన్న బండ శ్రీ షిరిడి సాయి దత్త దేవాలయం ప్రతిష్టాపన మహోత్సవ, 17వ సంవత్సరం నుండి 18 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా ఆలయ నిర్మాణ కర్త దాత మాచిరాజు జోగిరాజు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు .తదనంతరం అన్న ప్రసాద వితరణ గావించారు ,ఈ కార్యక్రమంలో రఘుపతి రెడ్డి, ,ఎల్లారెడ్డి, రామచందర్ గౌడ్, శ్రీనాథ్, ప్రధాన అర్చకులు రాఘవ శర్మ, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



## ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితం ఆదర్శప్రాయం

- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



**జిన్నారం/పటాన్చెరు, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):** మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అన్నారు. శివాజీ మహారాజ్ 395వ జయంతిని పురస్కరించుకొని.. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని పాశమైలారం గ్రామంలో గల శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శివాజీ తన పరిపాలనలో లౌకికవాదానికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు. శివాజీ అనుసరించిన పరిపాలన విధానాలు, వ్యక్తిత్వం నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు. భవిష్యత్ తరాలకు శివాజీ ఆదర్శాలను అందించాలన్న లక్ష్యంతో నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ గ్రామాలు, పట్టణాల పరిధిలో సొంత నిధులతో విగ్రహాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, గ్రామస్తులు వీరేశం గౌడ్, సంతోష్, భవేశ్, సందీప్, వేణుగోపాల్, వినోద్, బలరాం, అజయ్, నవీన్ రెడ్డి, లక్ష్మణ్, శివ, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## గౌతమ్ న్యూరో కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నూతన బ్లాక్ ప్రారంభం




**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లిలో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ గౌతమ్ న్యూరో కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నూతన బ్లాక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద ప్రజల కోసం సేవా దృక్పథంతో మెరుగైన చికిత్స అందించాలన్నారు. గౌతమ్ న్యూరో కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య బృందం అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకొని మెరుగైన సేవలందిస్తుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్,శివ కుమార్ గౌడ్,నరేందర్ గౌడ్,పూర్ణచందర్ రావు,గోపాల్ రెడ్డి,అంజి,ఖదీర్ హాస్పిటల్ మేనేజ్మెంట్ ఉదయ్ గౌతమ్,నిఖిల్, అక్షయ్ శశిధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లిఖార్జున స్వామి హుండీ లెక్కింపు



**జిన్నారం/ పటాన్చెరు ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):** తెలంగాణలో చిన్న శ్రీశైలం గా పేరుగాంచిన క్షేత్రంగా మన బీరంగూడ కమాన్ శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయానికి ప్రత్యేకమైన ప్రసిద్ధి ఉంది. అయితే 134 రోజుల వ్యవధిలో ఆలయంలో హుండీ ఆదాయం లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ...శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవస్థానం హుండీ లెక్కింపులో పాల్గొనాలంటే భక్తులు చాలా ప్రాధాన్యత ఇస్తారన్నారు. బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానానికి 11, 32,169.00/- రూ లక్షలతో నగదు రాబడిగా లభించిందని దేవస్థానం చైర్మన్ సుధాకర్ యాదవ్, ఆలయ అధికారులు తెలిపారు. ఈ ఆదాయాన్ని గత 134 రోజులులో మల్లికార్జున స్వామివారికి భక్తులు నగదును రూపంలో సమర్పించినట్లు ఈవో శశిధర్ గుప్తా వెల్లడించారు. కె. శ్రీధర్ రెడ్డి హుండీ సూపర్వైజింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ మల్లికార్జున్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు భక్తులు లెక్కింపులో పాల్గొన్నారు.

## ఘనంగా శివాజీ జయంతి వేడుకలు



**చేవెళ్ళ ఫిబ్రవరి 19(నినాదం న్యూస్):** భరతమాత నుదుటిపై తిలకం దిద్దిన మహావీరుని చత్రపతి శివాజీ అని పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతిని చేవెళ్ల మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో చత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని పురవీధుల మీదుగా జై భవాని వీర శివాజీ అంటూ నినాదాలు చేస్తూ పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి వారినిస్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనే ప్రతాపరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ1630, ఫిబ్రవరి19న శివాజీ జన్మించారని తెలిపారు.మొఘలుల బారి నుంచి మరాఠా సామ్రాజ్యాన్ని కాపాడటంలో శివాజీ మహారాజ్ విజయాన్ని సాధించారని అన్నారు. ఔరంగజేబును ముప్పతిప్పలు పెట్టి.. తన చివరి శ్వాసవరకూ మొఘల్ సైన్యాలను తరిమికొట్టి ఆయన ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచారన్నారు. ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శివాజీ యువసేన సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వీటితో హై బీపీకి చెక్!



అధిక రక్తపోటు.. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా హైబీపీ ఒక సాధారణమైన ఆరోగ్య సమస్యగా అత్యంత ప్రమాదకర స్థాయిలో విస్తరిస్తూ ఉంది. ఏ ఇంట్లో చూసినా బీపీ పేషెంట్ ఒక్కరైనా ఉంటున్న పరిస్థితి ఉంది. బీపీకి చికిత్స తీసుకోకపోతే అది తీవ్రమైన సమస్యగా మారుతుంది .ఈ ఐదు మూలికలు అధిక రక్తపోటును సహజసిద్ధంగా తగ్గించడంలో ఎంతగానో సహాయపడతాయి.

### తులసి



తులసిలో బీపీని తగ్గించే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. ఇవి మన శరీరంలో ఒత్తిడిని తగ్గించడానికి రక్తపోటును నివారించడానికి సహాయపడతాయి. రక్తనాళాలలో రక్త ప్రవాహాన్ని మెరుగుపరచడానికి తులసి టీ తాగడం లేదా తులసి ఆకులను నమలడం చేస్తే మంచి ఫలితం ఉంటుంది. ఈ చర్య మన బీపీని తగ్గిస్తుంది.

### దాల్చిన చెక్క



దాల్చిన చెక్కలో రక్తనాళాల పనితీరును మెరుగుపరిచే ఎన్నో సమ్మేళనాలు ఉంటాయి. ఇది సిస్టోలిక్, డయస్టోలిక్ రక్తపోటు రెండింటిని తగ్గించడంలో ఎంతగానో సహాయపడుతుంది డయాబెటిస్ ఉన్నవారికి కూడా దాల్చిన చెక్క చాలా బాగా పనిచేస్తుంది.

### వెల్లుల్లి



వెల్లుల్లి కూడా హైబీపీని తగ్గించడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. వెల్లుల్లిలో అల్లిసన్ వంటి సమ్మేళనాలు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ని తగ్గించి రక్త ప్రవాహాన్ని మెరుగుపరిచి రక్త పోటు స్థాయిలను వెల్లుల్లి నియంత్రిస్తుంది.

### అశ్వగంధ



అశ్వగంధలో కూడా అధిక రక్తపోటును తగ్గించే గుణాలు ఉన్నాయి. అశ్వగంధ ఒత్తిడిని తగ్గించడానికి దోహదం చేస్తుంది. ఇది శరీరాన్ని మనసును ప్రశాంతంగా ఉంచడంలో రక్తపోటును నార్మల్ కు తీసుకురావడంలో ఎంతగానో ఉపయోగపడుతుంది.

### ఉసిరి



ఉసిరిలో మన శరీరానికి, చర్మ ఆరోగ్యానికి, జుట్టు ఆరోగ్యానికి దోహదం చేసే ఎన్నో పోషకాలు ఉంటాయి. ఉసిరిలోని విటమిన్ సి గుండె కండరాలను బలోపేతం చేయడం ద్వారా రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది. రక్త పోటును తగ్గించడంలో ఉసిరి ఎంతగానో దోహదం చేస్తుంది.




# పచ్చి బొప్పాయితో పదిలం ఆరోగ్యం



బొప్పాయి పండు మాత్రమే కాదు పచ్చి బొప్పాయి కాయ కూడా మనకు ఎంతో ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తుంది. పచ్చి బొప్పాయి లో ఉండే పోషకాలు అన్ని ఇన్ని కాదు. పచ్చి బొప్పాయిలో కొవ్వులు, కార్బోహైడ్రేట్లను విచ్ఛిన్నం చేసే ఛైమో పాపైన్, పాపైన్ వంటి సహజ ఎంజైమ్స్ ఉంటాయి. పచ్చి బొప్పాయి కాయలో ఉండే ఫైబర్ న్యూట్రియంట్లు మన ఆరోగ్యానికి ఎంతగానో మేలు చేస్తాయి.



పచ్చి బొప్పాయితో ఈ హెల్త్ బెనిఫిట్స్ పచ్చి బొప్పాయిలో యాంటీ ఆక్సిడెంట్ లు, విటమిన్లు మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. పచ్చి బొప్పాయి తినడం వల్ల మన జీర్ణ ప్రక్రియ మెరుగుపడుతుంది. బొప్పాయి కాయ మన శరీరాన్ని శుభ్రం చేయడంలో ఎంతగానో దోహదం చేస్తుంది. గ్యాస్ సమస్యలను, అజీర్ణాన్ని, కడుపు ఉబ్బరాన్ని తగ్గిస్తుంది. పచ్చి బొప్పాయి కాయ మలబద్ధకాన్ని నివారిస్తుంది. మన శరీరంలో నుండి టాక్సిన్స్ ను బయటకు పంపుతుంది.

పచ్చి బొప్పాయితో ఈ సమస్యలకు చెక్ పచ్చి బొప్పాయి కాయ మన శరీర కొత్త కణాలను నిర్మించడానికి వాటిని మరమ్మతు



చేయడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. గొంతు ఇన్ఫెక్షన్, శ్వాసకోశ ఇన్ఫెక్షన్, రుతుస్రావ సమస్యల వల్ల శరీరంలో కలిగే నొప్పులు, వాపులు, మంటలను పచ్చి బొప్పాయి కాయ సమర్థవంతంగా తగ్గిస్తుంది. పచ్చి బొప్పాయి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. పచ్చి బొప్పాయిలో పొటాషియం, ఫైబర్, ఫోలేట్ ఉంటాయి. పచ్చి బొప్పాయితో క్యాన్సర్ నుండి రక్షణ పచ్చి బొప్పాయి కాయ రక్తపోటుని తగ్గించడంతో పాటు గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. పచ్చి బొప్పాయి కాయ మగవారికి ఎంతో ఉపయోగపడుతుంది. పురుషులలో వచ్చే ప్రోస్టేట్ క్యాన్సర్, పెద్ద పేగు క్యాన్సర్ వంటి క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇందులో ఉండే డైటరీ ఫైబర్ పెద్ద పేగుల్లో ఉండే టాక్సిన్స్ ను బయటకు పంపుతుంది.

ఆహారంలో పచ్చి బొప్పాయితో మేలు ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలను ఇచ్చే పచ్చి బొప్పాయి కాయను ఆహారంలో భాగంగా చేసుకుంటే ఎంతో మంచిది. పచ్చి బొప్పాయి కాయను కూరగా వండుకుని, పచ్చడి చేసుకుని, వివిధ రకాలుగా మనం ఆహారంలో భాగంగా చేసుకోవచ్చు.


# కొబ్బరితో డయాబెటిస్ దూరం!

### ఎలా తినాలంటే



కొబ్బరిలో ఎన్నో పోషకాలు ఉంటాయి. ఫైబర్, ఎసెన్షియల్ మినరల్స్, ఐరన్, మాంగనీస్, కాపర్లు ఉం టాయి. కొబ్బరిని తినడం వల్ల మనకి ఈ పోషకాలన్నీ శరీరానికి అందుతాయి. దీనికోసం మనం పచ్చి కొబ్బరిని ఉదయాన్నేతీసుకోవడం, లేదా రోజులో యాడ్ చేసుకోవడం వల్ల చాలా లాభాలు ఉంటాయి.సాధారణంగా కొబ్బరితో చట్నీలు, పొడులు, కూరలు వండుకుంటారు. ఇవి రుచిగా ఉండడమే కాదు. ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. దేవుడికి కొబ్బరి కొట్టగానే బెల్లం లేదా పంచదారతో కొబ్బరిని తింటుంటారు. అయితే, పంచదార, బెల్లం కాంబినేషన్‌తో ఎక్కువగా కాకుండా కొద్దిగా మొత్తంలోనే తీసుకోవాలి. దీని వల్ల సమస్యలు రావు. అదే విధంగా, కొబ్బరిని తింటే ఆరోగ్యకర మైన లాభాలే కాదు, అందానికి కూడా చాలా మంచిది. రెగ్యులర్‌గా కొబ్బరిని తింటే ఏయే లాభాలో తెలుసుకోండి.

### డయాబెటిస్ ఉన్నవారికి



కొబ్బరిలో కార్బోహైడ్రేట్స్ తక్కువగా, ఫైబర్, హెల్దీ ఫ్యాట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి బ్లడ్ షుగర్‌ని కంట్రోల్ చేస్తాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం, వర్జిన్ కొబ్బరి నూనెతో తీసుకుంటూ ఇతర ఫ్యాట్స్‌ని తగ్గిస్తే ఫాస్టింగ్ బ్లడ్ షుగర్ తగ్గినట్లుగా గుర్తించారు. కొబ్బరిలోనూ అదే గుణాలు ఉంటాయి. ఇందులోని ఫైబర్ జీర్ణక్రియని మెరుగ్గా చేసి రక్తంలో షుగర్ లెవల్స్‌ని తగ్గిస్తుంది. దీనిని డైట్‌లో యాడ్ చేయడం వల్ల ఇన్సులిన్ నిరోధకత పెరుగుతుంది. ఇది రక్తంలో షుగర్‌ని మరింతగా తగ్గిస్తుంది.

### ఇమ్యూనిటీ పెరగడం

కొబ్బరిని మనం స్నాక్‌లా తిన్నా కూడా ఇందులోని లారిక్ యాసిడ్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ గుణాలు ఇమ్యూనిటీని పెంచుతాయి. సిక్‌నెస్‌ని తగ్గిస్తాయి. కొబ్బరిలో యాంటీ ఆక్సిడెంట్స్, పాలీఫెనాల్స్ ఎక్కువగా ఉంటాయి. దీని వల్ల ఇమ్యూనిటీ బలంగా ఉంటుంది. నాటిమాటికీ సిక్ అవ్వరు.

బంగారం ప్రియులకు

# షాకింగ్ న్యూస్ .. మళ్ళీ పెరిగిన గోల్డ్ ధరలు



**ఇంట్లో ఏ చిన్న శుభకార్యం జరిగినా తెలుగు రాష్ట్రాల్లోని మహిళలు బంగారానికి అధిక ప్రాధాన్యతలను ఇస్తుంటారు. బంగారు ఆభరణాలు ధరించి అందరిలో తామే అందంగా ఉండాలని భావిస్తుంటారు. ఇక బంగారం ధరలు తగ్గితే మాత్రం కొనుగోలు చేసేందుకు షాపుల్లో ఎగబడుతుంటారు. అయితే, ఈ మధ్య కాలంలో బంగారం ధరల్లో హెచ్చు తగ్గులు కనిపిస్తున్నాయి.**

ఇక ఏడాది లోనైనా తగ్గుతాయని మహిళలు భావించారు. కానీ, ఒక రోజు తగ్గినా ఇంకో రోజు అమాంతం పెరుగుతున్నాయి. అయితే, నేడు రేట్లు భారీగా పెరిగాయి . ప్రధాన నగరాలైన హైద్రాబాద్, విజయవాడలో నిన్నటి ధరల మీద పోల్చుకుంటే 22 క్యారెట్ల బంగారం ధర రూ.650 కు పెరిగి రూ.80,350 ఉండగా.. అలాగే 24 క్యారెట్ల బంగారం ధర రూ.700 కు పెరిగి రూ.87,650 గా ఉంది. వెండి ధరలు కిలో రూ. 1,08,000 గా ఉంది.

**హైదరాబాద్లో ఎంతంటే**

22 క్యారెట్ల బంగారం ధర – రూ.80,350
24 క్యారెట్ల బంగారం ధర – రూ.87,650

**విజయవాడలో ..**

22 క్యారెట్ల బంగారం ధర రూ.80,350
24 క్యారెట్ల బంగారం ధర రూ.87,650

# భారత్‌లో అత్యంత విలువైన కంపెనీగా రిలియన్స్..

## హురున్ జాబితాలో వరుసగా నాలుగోసారి..!

రిలయన్స్ ఇండస్ట్రీస్ వరుసగా నాలుగో ఏడాది భారత్‌లో అత్యంత విలువైన కంపెనీగా నిలిచింది. కంపెనీ రూ.17.5లక్షల కోట్లతో బర్గండి ప్రైవేట్, హురున్ ఇండియా-500 జాబితాలో అగ్రస్థానంలో నిలిచింది. టీసీఎస్ కంపెనీ రూ.16.1లక్షల కోట్లతో రెండోస్థానంలో, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రూ.14.2లక్షల కోట్లతో మూడోస్థానంలో ఉన్నది. రిలయన్స్ వాల్యుయేషన్ ఏడాదిలో 12శాతం పెరగ్గా.. టీసీఎస్ వాల్యుయేషన్ 30శాతం, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 26శాతం పెరిగింది. మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ వాల్యుయేషన్ పరంగా అత్యధికంగా లాభపడింది. సంవత్సరంలో విలువ 297శాతం పెరిగింది. అలాగే, ఐనాక్స్ విండ్, జెప్టో వాల్యుయేషన్ సైతం దాదాపు మూడు రెట్లు పెరిగాయి.




భారతీయ ఎయిర్‌టెల్ రెండుస్థానాలు ఎగబాకి.. తొలిసారిగా తొలి ఐదుస్థానంలోకి దూసుకెళ్లింది. కంపెనీ విలువ 75శాతం పెరిగి.. రూ.9.74లక్షల కోట్లకు చేరింది. మరో వైపు ఐవోపీకి సన్నాహాలు చేస్తున్న ఎన్ఎస్ఈ సంస్థ విలువ రూ.4.7లక్షల కోట్లతో అన్‌లిస్టెడ్ కంపెనీల్లో అగ్రస్థానంలో ఉన్నది. సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, జోహో, జెరోధా, మేఘా ఇంజినీరింగ్, పార్లే ప్రొడక్ట్స్, ఇంటాస్ ఫార్మా, డ్రీమ్ 11, రేజర్ పే, అమాల్గమేషన్ ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. 2024 బర్గండి ప్రైవేట్ హురున్ ఇండియా 500 కంపెనీల మొత్తం విలువ రూ.324 లక్షల కోట్లు (సుమారు3.8 ట్రిలియన్ డాలర్లు). ఇది భారత్, యూఏఈ, ఇండోనేషియా, స్పెయిన్ ఆర్థిక వ్యవస్థల మొత్తం జీడీపీ కంటే ఎక్కువ. టాప్ 10 కంపెనీల మొత్తం విలువ సౌదీ అరేబియా జీడీపీ కంటే ఎక్కువకావడం గమనార్హం

# ఐఫోన్ ఎస్ఈ 4పై పెరుగుతున్న ఆసక్తి..

## రిలీజ్, ధర, ఇతర వివరాలు ఇవేనా?



బడ్జెట్‌లో అందరికీ అందుబాటులో ఉండే ఎస్ఈ 4 వెర్షన్‌ను అందుబాటులోకి తీసుకొస్తోంది. బుధవారం రాత్రి 10.30 గంటలకు ఈ ఫోన్ విడుదల కావొచ్చని వార్తలు వస్తున్నాయి.

విపరీతమైన ఆసక్తి నెలకొనడంతో ఎస్ఈ 4 వెర్షన్‌కు సంబంధించి ఇప్పటికే పలు లీక్‌లు వచ్చాయి. 2022లో విడుదలైన ఎస్ఈ 3 వెర్షన్ టచ్ ఐడీతో ఉంటుంది. అయితే తాజాగా విడుదల కాబోతున్న ఎస్ఈ 4 వెర్షన్ ఇతర ఐఫోన్ల తరహాలోనే ఫేస్ ఐడీతో ఉంటుదని సమాచారం అలాగే 6.1 అంగుళాల ఓఎల్ఈడీ స్క్రీన్, యాపిల్ లేటెస్ట్ బయానిక్ చిప్ ఏ18తో రాబోతున్నట్టు సమాచారం. ఇక, 3300 ఎంఏహెచ్ బ్యాటరీ, 48 ఎంపీ బ్యాక్ కెమేరా, 12 ఎంపీ ఫ్రంట్ కెమేరా, 20 వాట్స్ ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయం కూడా ఎస్ఈ 4 వెర్షన్‌లో అందుబాటులో ఉండబోతున్నట్టు సమాచారం.

ఐఫోన్ 15 నుంచి లైటినింగ్ కేబుల్ స్థానంలో టైప్-సి ఛార్జింగ్ సదుపాయాన్ని యాపిల్ అందిస్తోంది. ఈ ఎస్ఈ 4 వెర్షన్‌కు కూడా టైప్-సి ఛార్జింగ్ పోర్ట్‌నే ఇస్తున్నట్టు తెలుస్తోంది. ఇక, ధర విషయానికి వస్తే 2022లో ఎస్ఈ 3ని విడుదల చేసినపుడు దాని ధర రూ.43,999గా ప్రకటించారు. తాజా ఎస్ఈ 4 వెర్షన్ ధరను రూ.45 వేల నుంచి 50 వేల మధ్యలో నిర్ణయించవచ్చని వార్తలు వస్తున్నాయి. కాగా, ఈ మొబైల్ పేరును ఎస్ఈ 4 అని కాకుండా ఐఫోన్ 16ఈ  అని కూడా పెట్టవచ్చని కొందరు చెబుతున్నారు. ఏదేమైనా మరికొద్ది గంటల్లో పూర్తి వివరాలు బయటకు రాబోతున్నాయి.

## జియో నుంచి స్మార్ట్ టీవీ

# ఆపరేటింగ్ సిస్టమ్



హైదరాబాద్ : స్మార్ట్ టీవీల కోసం జియో టెలీ ఓఎస్ పేరిట ఆపరేటింగ్ సిస్టమ్‌ను ప్రారంభించినట్లు రిలయన్స్ జియో ప్రకటించింది. దేశంలో స్మార్ట్ టీవీలకు తొలి ఆపరేటింగ్ సిస్టమ్ ఇదే. స్మార్ట్ టీవీలకు పెరుగుతున్న డిమాండ్‌ను ఇది తీర్చుతుందని, టీవీ ఓఈఎంలు సరసమైన ధరల్లో ఈ అనుభవాన్ని అందించేందుకు సహాయపడుతుందని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. జియో టెలీ ఓఎస్ అమర్చిన స్మార్ట్ టీవీలు వచ్చే శుక్రవారం నుంచి మార్కెట్లో అందుబాటులోకి వస్తాయి. తొలుత థామ్సన్, కోడక్, బీపీఎల్, జేవీసీ బ్రాండ్ల టీవీలకు ఈ ఓఎసను ఉపయోగిస్తారు. జియో టెలీ ఎస్ ఇతర ఆపరేటింగ్ సిస్టమ్‌లు గూగుల్ ఆండ్రాయిడ్ టీవీ, వెబ్ ఓఎస్, శామ్‌సంగ్ టైజెన్‌కు పోటీ ఇస్తుంది.

# రూట్ మార్చిన ఎఫ్ఐఐలు..

**వరుసగా అమ్మకాలు సాగిస్తూ వస్తున్న విదేశీ సంస్థాగత మదుపర్లు మంగళవారం రూటు మార్చారు. మళ్లీ కొనుగోళ్లకు మొగ్గు చూపారు. ఆ సానుకూలాంశంతో బుధవారం ఉదయం దేశీయ సూచీలు లాభాలను ఆర్జించాయి. అయితే మధ్యాహ్నం తర్వాత కాస్త కుదుపునకు లోనై లాభాలను కోల్పోయాయి. చివరకు ఫ్లాట్‌గా రోజును ముగించాయి. వరుసగా నష్టపోతూ వస్తున్న మిడ్, స్మాల్ క్యాప్ ఇండెక్స్‌లు మాత్రం లాభాలను ఆర్జించాయి. సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప నష్టాలతో రోజును ముగించాయి.**




మంగళవారం ముగింపు (75, 967)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం దాదాపు 200 పాయింట్ల నష్టంతో రోజును ప్రారంభించిన సెన్సెక్స్ ఆ తర్వాత లాభాల బాట పట్టాయి. ఒక దశలో 350 పాయింట్లకు పైగా లాభంతో 76 వేల పైకి ఎగబాకింది. 76, 338 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరుకుంది. అయితే మధ్యాహ్నం తర్వాత ఆ

## ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు..

లాభాలను కోల్పోయింది. చివరకు 28 పాయింట్ల స్వల్ప నష్టంతో 75, 939 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 12 పాయింట్ల స్వల్ప నష్టంతో 22, 932 వద్ద స్థిరపడింది.

సెన్సెక్స్‌లో బీఎస్ఈ లిమిటెడ్, మనప్పురం ఫైనాన్స్, ఆర్బీఎల్ బ్యాంక్, హెచ్ఎఫ్‌సీఎల్ షేర్లు లాభాలను ఆర్జించాయి. అదానీ గ్రీన్ ఎనర్జీ, ఎల్‌టీఐ మైండ్ ట్రీ, ఫియోనిక్స్ మిల్స్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ షేర్లు నష్టాలను చవిచూశాయి. కాగా, వరుసగా భారీ నష్టాలను చవిచూస్తున్న స్మాల్, మిడ్ క్యాప్ ఇండెక్స్‌లు బుధవారం భారీగా లాభపడ్డాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ ఏకంగా 775 పాయింట్లు లాభపడింది. బ్యాంక్ నిఫ్టీ 482 పాయింట్ల లాభంతో రోజును ముగించింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 86.95గా ఉంది.

# రాష్ట్ర స్థాయి కుంగ్‌ఫూ.. కరాటేలో జిల్లా విద్యార్థినులు అద్భుత ప్రదర్శన

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- 10 బంగారు పతకాలు, 3 వెండి పతకాలు సాధన
- ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ఫిబ్రవరి19 (నినాదం) :** రాష్ట్ర స్థాయి కుంగ్ ఫూ,కరాటే పోటీలలో అద్భుత ప్రదర్శన కనబర్చిన జిల్లా విద్యార్థులను బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఫిబ్రవరి 16న రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ లో జరిగిన రాష్ట్ర స్థాయి కుంగ్ ఫూ,కరాటే ఛాంపియన్షిప్ 2025 పోటీలలో పెద్దపల్లి విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారని అన్నారు.రాష్ట్ర స్థాయి ఛాంపియన్షిప్ 2025 పోటీలకు 12 జిల్లాల నుంచి 1000 మందికిపైగా విద్యార్థిని విద్యార్థులు వచ్చి పోటీలలో పాల్గొన్నారని,గోదావరిఖనికి చెందిన 20 మంది విద్యార్థిని,విద్యార్థులు మాస్టర్ ఎం.రాజేశం ఆధ్వర్యంలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారని అన్నారు.వివిధ కేటగిరీలలో 10 బంగారు పతకాలు,3 వెండి పతకాలు సాధించారని అన్నారు. విద్యార్థినులకు కరాటే,కుంగ్ ఫూ,పై శిక్షణ అందించిన మాస్టర్లను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే కుంగ్ ఫు, మాస్టర్ ఎం.రాజేశం,విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకే మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

- బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు నర్ల గోపాల్ యాదవ్



**పెద్దపల్లి, ఫిబ్రవరి19 (నినాదం) :** బహుజన్ సమాజ్ పార్టీ బలపరిచిన పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ గౌడ్ మరియు టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి యటకారి సాయన్నను మొదటి ప్రాధన్యత ఓటువేసి గెలిపించాలని బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు నర్ల గోపాల్ యాదవ్ కోరారు.ఈ సంధర్భంగా గోపాల్ మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యలు తెలిసిన వ్యక్తి, పేదవర్గాల నుండి ఎదిగిన విద్యావంతుడు,మేధావి,బహుజన బిడ్డ,తన 19 సం,రాల అసిస్టెంట్ ప్రొపెసర్ ఉద్యోగాన్ని వదలి నిరుద్యోగులగొంతు,శాసన మండలిలో బలంగావినిపించి ప్రభుత్వన్నీ నిలదీసి ప్రశ్నించే సత్తా ఉన్న వ్యక్తి అని అన్నారు.నిరుద్యోగుల సమస్యల పరిస్కారంతో పాటు రాష్ట్రంలో ప్రభుత్వం మెరుగైన విద్యావిధానం కోసం,బడ్జెట్ కేటాయించేలా శాసనమండలిలో గళం వినిపించేందుకు నిరుద్యోగుల పక్షానఅండగా పోరాటం చేయడానికి పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో ఉన్న ప్రసన్నహరికృష్ణ కే మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరారు, విద్యను కార్పొరేట్ చేసి వ్యాపారంచేస్తూ ఆస్తులు సంపాదించుకోడానికి కొందరు ఎమ్మెల్సీగా కొందరు విద్యాసంస్థల యజమానులు పోటీ చేస్తున్నారని వారు స్వార్ధ ప్రయోజనాల పరమావధిగా భావించే వ్యక్తులను ఓడించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షులు బోంకూరి దుర్గయ్య , ప్రధానకార్యదర్శి సాతురి అనిల్,సుల్తానాబాద్ మండల అధ్యక్షులు బోయిని రంజిత్,సినియర్ నాయకులు పల్లె సుమన్,సాతురి సరేష్,ఏడేల్లి అశోక్,బివిఎఫ్ నాయకులు మచ్చ రహుల్, కన్నురి విజయ్, పాల్గోన్నారు.

## వేసవిలో రక్షణ చర్యలు చేపట్టాలి

- బాధ్యతలు చేపట్టిన జీఎం



**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి19 (నినాదం న్యూస్) :** వేసవిలో ఎండ తీవ్రత దృష్ట్యా సింగరేణి యాజమాన్యం కార్మికులకు రక్షణ చర్యలు చేపట్టాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ప్రధాన కార్య దర్శి సురేందర్ రెడ్డి పేర్కొన్నారు. శ్రీరాంపూర్ జీఎం గా శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. దీంతో టీబీజీకేఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. శుభాకాంక్షలు తెలియజేశారు. ఇక్కడ విధులు నిర్వహించిన జీఎం సూర్యనారాయణ డైరెక్టర్ గా పదోన్నతి పొందారు. ఈ కార్యక్రమం లో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు పెట్టం లక్ష్మణ్, నాయకులు బండి రమేష్, అన్వేష్ రెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## మహాశివరాత్రికి ముస్తాబవుతున్న శివాలయం

- ఉపవాసం ఉండే భక్తులకు ఉచితంగా పండ్లు పంపిణీ
- శివాలయ చైర్మన్ అల్లంకి సత్యనారాయణ





**సుల్తానాబాద్, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్) :** మహాశివరాత్రి పండగను పురస్కరించుకొని సు ల్తానాబాద్ మండల కేంద్రంలోని పురాతన శివా లయం ముస్తాబవుతుంది.ముఖ్యం గా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ప్రత్యేక ఏర్పాట్లను చేస్తున్నామని శివాలయ చైర్మ న్ అల్లంకిసత్యనారాయణతెలిపారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం మధ్యాహ్నం శివపార్వతుల కల్యాణోత్సవం, సాయంత్రం 6 గం టల నుండి 9 గంటల వరకు దీపారదణ అర్చన లు,రాత్రి 9:30 కు స్వామివారి సేవమూర్తుల ఊరే గింపు,రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాలయం దు అభిషేకం, బిల్వదళల సమర్పించుట కార్యక్ర మాలు నిర్వహించబడునని ఆలయ చైర్మన్ అన్నారు. ఇట్టి కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని శివుని ఆశీస్సులు పొందగలరని కోరా రు.మహాశివరాత్రి ఉపావాసం ఉండే భక్తులకు ఉ చితంగా పండ్లు పంపిణీ చేస్తామని పేర్కొన్నారు.

## ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య

**పెద్దపల్లి రూరల్, ఫిబ్రవరి19 (నినాదం) :** ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన యాదగిరి రవి-లక్ష్మి దంపతులకు ఒక కొడుకు ఒక కూతురు సంతనం కాగా కూతురికి వివాహమై అత్తవారింట్లో ఉంటుంది. కొడుకు అయినా యాదగిరి చందు తండ్రి రవి వ,27సం,అనుమతుడు ఎంబీఏ వరకు చదివి దాదాపు 2 సం,రాల నుండి ఇంటి వద్దనే ఖాళీగా ఉంటూ ఎక్కువగా ఫోన్ చూస్తుండేవాడని,అతని తల్లిదండ్రులు వివరించారు.పని చేయకుండా ఇంటి వద్దనే ఖాళీగా ఉంటున్నావు ఏదైనా పని చూసుకోవచ్చు కదా అని అప్పుడప్పుడు అడగగా,ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్నాను ఏదో ఒక పని చూసుకుంటాను అని చెప్పేవాడు.అదే క్రమంలో నిన్న సాయంత్రం సమయంలో చందు దాదాపు రెండు నెలల క్రితం ఫోన్లో ఒక అమ్మాయి పరిచయం అయిందని, మీరు ఒప్పుకుంటే ఆమెను పెళ్లి చేసుకుంటానని తన తండ్రి అయిన యాదగిరి రవితో చెప్పారు.దీంతో తన తండ్రి పెళ్లికి నిరాకరించగా,చందు కూడా అతను ప్రేమిస్తున్న అమ్మాయికి చెప్పినాడు.తను ఎంబీఏ చదివి రెండు సంవత్సరాల అవుతున్న ఉద్యోగం లేదని,ప్రేమ కూడా విఫలమైనదని మానసికంగా కుమిలిపోయి,జీవితం పై విరక్తి చెంది ఈరోజు తేదీ 19 శుక్రవారం రోజున ఉదయం అందాల 9 గంటల కు ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని,మృతుని తండ్రి యాదగిరి రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జూలపల్లి ఎస్సై సి.హెచ్, సమత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి


- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్
- 8వ వార్డులోని ఎస్సీ, బీసీ హాస్టల్ లను ఆకస్మిత తనిఖీ



**సుల్తానాబాద్, ఫిబ్రవరి19 (నినాదం న్యూస్):** విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం అందిం చాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియా జ్ హాస్టల్ వార్డెన్ లకు సూచించారు. బుధవారం సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని ఎనిమిదో వార్డు తనిఖీ లో భాగంగా అశోక్ నగర్ లోని ఎస్సీ, బీసీ హాస్టల్ లను ఆకస్మిత తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వినియోగిస్తున్న వాష్ రూమ్స్, కిచెన్ రూమ్స్, తో పాటు చుట్టుపక్కల ప రిసరాలను పరిశీ లించారు. అలాగే బిసి బాయ్స్ హాస్టల్లో పరిశుభ్రత పాటించడం లేదని హాస్టల్ వా ర్డెన్ మందలించారు.ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు క ల్పించేందుకు ప్రభుత్వంకృషి చేస్తుందనిఅన్నారు. దానికి అనుగుణంగా హాస్టల్ నిర్వహణలో పరిశు భ్రత పాటించాలని, నాణ్యత తో కూడిన భోజనం విద్యార్థులకు అందించాలని వార్డెన్లకు సూచించా రు.అనంతరం అశోక్ నగర్, మార్కండేయ కాలనీ లో శానిటేషన్ పరిశీలించారు. కమిషనర్ వెంట వి నోద్, రాజు సిబ్బంది పాల్గొన్నారు.

## యువ సంకల్ప ఫౌండేషన్ సేవలు అభినందనీయం

- మండల విద్యాధికారి ఆరేపల్లిరాజయ్య
- పూసల జెడ్పీహెచ్ఎస్‌లో 10 చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ



**సుల్తానాబాద్, ఫిబ్రవరి19 (నినాదం న్యూస్) :** యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ రా జ్ కుమార్ సేవలు అభినందనీయమని సుల్తానా బాద్ మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య కొ నియాడారు.బుధవారం సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని పూసాల జడ్.పి.హెచ్.ఎస్ లో పది చ దువుతున్న విద్యార్థులకు యువ సంకల్ప ఫౌండే షన్ అధ్యక్షుడు తో కలిసి పరీక్ష ప్యాడ్స్ పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ యువ సంకల్ప ఫౌండేషన్ ఎన్నో సేవా కార్యక్రమాలు చే స్తూ,నిరుపేదవిద్యార్థులకుబాసటగా నిలుస్తున్నా రని కొనియాడారు.అనంతరం తుమ్మ రాజ్ కుమా ర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకు నే నిరుపేద విద్యార్థులు అండగా ఉంటూ ప్రతి సం వత్సరం పరీక్ష ప్యాడ్లు,స్టేషనరీ అందిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోయువసంకల్పఫౌం డేషన్ ప్రధాన కార్యదర్శి తుమ్మ నిశాంత్ సభ్యులు గాలపల్లికుమార్, శివ,సదానందం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను కలిసిన రేషన్ డీలర్లు



**ధర్మారం, ఫిబ్రవరి19 (నినాదం న్యూస్) :** ఈరోజు మండలం నకు కొత్త గా వచ్చిన తహశీల్దార్ శ్రీఎండి వకీల్‌ను మర్యా దపూర్వ కంగా కలిసి శుభాకాంక్షలు తెలియ జేసిన మండల రేషన్ డీలర్ల సంఘం .అధ్యక్షులు దొని కెని తిరుపతి గౌడ్ మరియు రేషన్ డీలర్ల లు గౌరవ అధ్యక్షులు కల్లెం హన్మంతరెడ్డి మోహనరెడ్డి జమ్ముల రమేష్ కొత్తపల్లి శంకర్ సూరమల్ల భీమయ్య పుల్లకొల్ల లింగమూర్తి ఇంజపురిబాపు నార రమేష్ కొమ్మ కనుకయ్య మిట్ట తిరుపతి ధారవేని ఓదెలు తాల్లపెల్లి రమేష్ పేర్క బాణేష్ మల్లేశం తదితర రేషన్ డీలర్ల లు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్‌లో చత్రపతి శివాజీ జన్మదిన వేడుకలు

- చత్రపతి శివాజీ యువసేన అధ్యక్షుడు ఎనగందుల సతీష్



**సుల్తానాబాద్, ఫిబ్రవరి19 (నినాదం న్యూస్) :** చత్రపతి శివాజీ యువసేన అధ్యక్షుడు ఎనగందల సతీష్ ఆద్వర్యం లో చత్రపతి శివాజీ మహారాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బు ధవారం సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని పూ సాల రోడ్ వద్ద మహారాజ్ ఫోటోకు పూలమాల వే సిజయంతి వేడుకలునిర్వహించారు.ఈసందర్భం గా ఛత్రపతి శివాజీ దేశానికి, ధర్మం కోసం చేసిన వీరోచిత సాహసాలను వారి పుట్టిన రోజు సంద ర్భంగా వివరించారు. అనంతరం చత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు అన్ని పార్టీలు ప్రజలు సహక రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ యువసేన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా గాయత్రిలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**పెద్దపల్లి, ఫిబ్రవరి19 (నినాదం) :** పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల కరస్పాండెంట్ అల్లెంకి రజనీ శ్రీనివాస్ శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ,తన మతాన్ని కాపాడుకుంటూ,పరమత సహనంతో రాజ్యాన్ని పాలించిన లౌకిక పాలకుడు,ధీశాలి,రాజ నీతిజ్ఞుడు, పటిష్ట మరాఠా సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు.తన ధీరత్వంతో నియంతృత్వాన్ని ఎదిరించిన ఆయన ధైర్య సాహసాలు యువతకు ఆదర్శం. వారు చూపిన మార్గం ఆదర్శంగా నిలిచాయని అన్నారు.ధర్మ రక్షణే ధ్యేయంగా స్వాభి మానమే ఆయుధంగాజాతి పౌరుషాన్ని చాటిన మహనీయుడు ఛత్రపతి శివాజీ అని కొనియాడారు.ఇలాంటి గొప్ప వీరుల జీవిత చరిత్రను పిల్లలకు తెలియాలనే ఆలోచనతో బుదవారం శివాజీ జయంతి వేడుకలను పాఠ శాలలో నిర్వహించడం జరిగిందన్నారు.శివాజీ జీవిత చరిత్రను చెబుతుంటే పిల్లలంతా ఆసక్తిగా విన్నారు.ఈ సందర్భంగా ఎల్.కె.జి, విద్యార్థులు టి. నైసిక మరియు ఎన్.రిషిక లు ఛత్రపతి శివాజీ వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్,ప్రిన్సిపాల్ విజయ్,సృజన,స్రవంతి,ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మంథనిలో మృతి చెందిన మంచిర్యాల వాసి



**మంథని, ఫిబ్రవరి19 (నినాదం న్యూస్) :** మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన తిప్పని శంకరయ్య అనే వ్యక్తి మద్యానికి బానిసై దారితప్పి మంథని ఎస్సారెస్పీ కెనాల లో పడి మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం తిప్పని శంకరయ్య వీరయ్య ఏ ఎస్ ఆర్ నగర్ కు చెందిన వ్యక్తి ఇంట్లో నుండి వెళ్లిపోయి తిరిగి రెండు మూడు రోజులకు వచ్చేవాడనీ అదేవిధంగా గత 15 రోజుల కిందట మద్యం తాగి ఇంట్లో నుండి వెళ్లిపోయి రెండు మూడు రోజులైనా తిరిగి రాకపోయేసరికి తన పెద్ద కుమారుడు తిప్పని లక్ష్మణ్ సీసీ నస్పూర్ పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు చేశాడు. బుధవారం మంథని శివారులో పోచమ్మ వాడ కు చెందిన బిరుదు సతీష్ తన పొలం పక్కన ఉన్న కెనాల్ కాలువ కు వెళ్లి చూడగా అక్కడ గుర్తు తెలియని శవం కనిపించింది. దీంతో ఆయన వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు గుర్తుతెలియని వ్యక్తి కోసం సమాచారం సేకరించగా మంచిర్యాల జిల్లాకు చెందిన వ్యక్తిగా మిస్సింగ్ అయినట్లు గుర్తించారు. దీంతో మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా ఘటన స్థలానికి చేరుకొని కుటుంబ సభ్యులు మృతదేహాన్ని గుర్తు పట్టడంతో పోలీసులు కేసు నమోదు చేసినట్లు మంథని ఎస్ఐ రమేష్ తెలిపారు.

## ఓదెల మండల నూతన తహసీల్దార్

- బాధ్యతలు స్వీకరించిన ఎమ్మార్వో సునీత
- శాలువాతో సన్మానించిన బీజేపీ మాజీ మండల అధ్యక్షులు రమేష్



**పెద్దపల్లి రూరల్, ఫిబ్రవరి19 (నినాదం):** ఓదెల మండలం రెవెన్యూ తహశీల్దార్ గా సునీత బాధ్యతలు చేపట్టారు.అనంతరం బి.జె.పి.మాజీ మండల అధ్యక్షులు శనిగర రమేష్ ఎమ్మార్వో కు శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా నూతన తహశీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన ఆమె మాట్లాడుతూ,భూ సమస్యలు ఉన్నవారు దళారులను ఆశ్రయించకుండా నేరుగా కార్యాలయంలో ఫిర్యాదు చేసిన ఎడల తక్షణమే స్పందిస్తామని ఎమ్మార్వో సునీత పేర్కొన్నారు.

## మహిళల భద్రత కోసం షీటీంలు



**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి19 (నినాదం న్యూస్):** మహిళల భద్రత కోసం షిటీం లు పనిచేస్తున్నాయని సిబ్బంది జ్యోతి, సతీష్ పేర్కొన్నారు. బుధవారం నస్పూర్ లోని ప్రాణహిత మైదానంలో రామగుండం సిపి శ్రీనివాస్ ఆదేశాల మేరకు కబడ్డీ క్రీడాకా రులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళల భద్రత, మహిళా చట్టాలు, అమ్మాయిలపై వేధింపులు,ఆన్లైన్ మోసాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిఘా నిరంతరంగా ఉంచడం జరుగుతుందని పేర్కొన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లు గా పెట్టుకోవద్దని, మొబైల్ యాప్ లలో వచ్చే అనుమానాస్పద బ్లూ లింకులను క్లిక్ చెయ్యోద్దని తెలిపారు. నగదు లావాదేవీలను బ్యాంకుల ద్వారా నిర్ధారించుకోవాలి అని, వ్యక్తిగత సమాచారం,బ్యాంక్ వివరాలు, ఏటీఎం పిన్ సంబర్లు,సోషల్ మీడియాలో బహిర్గతం చేయవద్దని తెలిపారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు భయపడకుండా 6303923700 నంబర్ కు లేదా 100 నంబర్ కు డయల్ ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, టీ- సేఫ్ అప్లికేషన్ గురించి, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## ఆర్టీఏ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా నాన్ అఫీషియల్ మెంబర్ సురేష్



**మంథని, ఫిబ్రవరి19 (నినాదం న్యూస్) :** పెద్దపెల్లి జిల్లా ఆర్టిఏ కార్యాలయాన్ని జిల్లా ఆర్టిఏ నాన్ అఫీషియల్ మెంబర్ మంథని సురేష్ బుధవారం సందర్శించారు. ఆర్టిఏ రంగారావు, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, సిబ్బందిని మర్యాదపూర్వకంగా కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. సమస్యలను తెలంగాణ ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో నీటి ఎద్దడిని అధిగమించాలి..

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట ప్రతినిధి ఫిబ్రవరి 19 ( నినాదం న్యూస్): రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని నీటి ఎద్దడిని అధిగమించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఇమాంపేటలోని మిషన్ భగీరథ నీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మాట్లాడుతూ సూర్యాపేట, కోదాడ, చిలుకూరు మండలాలలో గల గ్రామాలకు మిషన్ భగీరథ తాగునీరు వేసవిలో నిరంతరంగా అందించాలని సూచించారు. అధికారులు నిరంతర క్షేత్రస్థాయి పర్యటనలను చేపట్టాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈ ఈ కరుణాకర్ రెడ్డి శ్రీనివాసరావు, డిపిఓ నారాయణరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మిషన్ భగీరథ డిఈ రాజేందర్, పాండు తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల కోసం వచ్చే పారాచుట్ లీడర్లను నమ్మవద్దు

- బిజెపికి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు
- ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి
- కాంగ్రెస్‌తోనే పట్టభద్రుల సమస్యల పరిష్కారం
- పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

కరీంనగర్, ఫిబ్రవరి 19(నినాదం న్యూస్): ఈనెల 27న జరిగే కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి పార్టీకి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్స్పష్టం చేశారు.. కామారెడ్డి జిల్లా కేంద్రంలో పట్టభద్రులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహేష్ కుమార్ గౌడ్, ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు , మాజీ మంత్రివర్యులు షబ్బీర్ అలీ పాల్గొని మాట్లాడారు.. పిసిసి చీఫ్ మాట్లాడుతూ, పట్టభద్రులు ఆలోచించి ఓటు వేయాలని, కాంగ్రెస్ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డిని గెలిపిస్తేనే సమస్యలు పరిష్కా రమవుతాయని పేర్కొన్నారు. కరీంనగర్- మెదక్ - ఆదిలాబాద్- నిజా మాబాద్ ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని ఆదరించి గెలిపిస్తే అన్ని విధాలా మేలు జరుగుతుందన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో నరేందర్ రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత పట్టభద్రులపై ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజలకు మెరుగైన పాలన అంది స్తుందన్నారు. నరేందర్ రెడ్డి స్థానికుడని, పట్టభద్రులంతా ఈ విషయాన్ని గమ నించి అందుబాటు లో ఉన్న వారిని ఎన్నుకోవాలని కోరారు. స్థానికేతరులకు ఓటు వేసి వృథా చేసు కోవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను దశల వారీగా అమలు



చేస్తూ వస్తుందని, విద్యావంతులంతా ఆలోచించి ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తుందన్నారు. ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ నరేందర్ రెడ్డి ని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.విద్యావేత్త నరేందర్ రెడ్డి కి ఉద్యోగ నిరుద్యోగ పట్టబద్రుల సమస్యలపై పూర్తిస్థాయిలో అవగాహన ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరికి తీసుకువెళ్లి పరిష్కరించే సత్తా ఆయనకే ఉందని అధికార కాంగ్రెస్ పార్టీతోనే పట్టభద్రుల సమస్యలు పరిష్కారం అవుతాయని అబద్దాలు,అసత్య ప్రచారాలు చేసుకుంటూ ఓట్ల కోసం వస్తున్న నాయకుల మాటలు నమ్మవద్దని, రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించా లని కోరారు.సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలు నమ్మవద్దు.

**పారాచుట్ లీడర్లను నమ్మవద్దు: ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి**

పట్టభద్రులు తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు తమ విద్యాసంస్థలు ద్వారా ఎందరో పేద విద్యార్థులకు చదువులు అందించామని, రానున్న రోజుల్లో పేద విద్యార్థులకు రాయితీ కల్పిస్తానని హామీ ఇచ్చాడు. తనపై సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలను ఖండించా రు. దాదాపు 5 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. గిట్టని వాళ్ళు చేసే అసత్య ఆరోపణలు పట్టభద్రులు నమ్మవద్దని కోరారు.ఈకార్యక్ర మంలో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్, మంత్రి జూపల్లి కృష్ణారావు, జుక్కల్ శాసనసభ్యులు లక్ష్మీకాంతారావు, ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్ కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

## పదిలో మెరుగైన ఫలితాల కోసం కృషి చేయాలి

- పాఠశాలల్లో మరమ్మతు పనులు వెంటనే ప్రారంభించాలి
- అభా రిజిస్ట్రేషన్‌లను కట్టుదిట్టంగా నమోదు చేయాలి
- ఎన్.సి.డి స్క్రినింగ్ 100 శాతం పూర్తిచేయాలి
- రామగిరి మండలంలో కలెక్టర్ కోయ శ్రీ హర్ష విస్తృతంగా పర్యటన






మంథని, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్): రానున్న 10వ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాల కోసం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం రామగిరి మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. మండలంలోని పన్నూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, రత్నాపూర్ గ్రామంలోని మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాల, నాగేపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,అంగన్వాడీ కేంద్రం, రామయపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,అంగన్వాడి కేంద్రం, బేగంపేట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తహసిల్దార్ కార్యాలయం, పన్నూర్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం, లను కలెక్టర్ తనిఖీ చేశారు.
ఆయన మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో విద్యార్థులకు అవసరమైన మేర వాటర్ హీటర్లు అందుబాటులో ఉండాలనీ తెలిపారు.మూడు వైపుల కాంపౌండ్ వాల్ ఏర్పాటుచేసి డ్యూయల్ డెస్క్ లకు ప్రతిపాదనలు అందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా చర్యలు తీసుకోవాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పిల్లలకు అర్థమయ్యే విధంగా పాఠ్యాంశాలను బోధించాలని, ప్రతి ఉపాధ్యాయుడు ఉత్తమమైన బోధన పద్ధతులను అనుసరించాలన్నారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమమైన ఫలితాలను సాధించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని అధికారులకు సూచించారు.

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ..**

బేగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎన్.సి.డి స్క్రిన్నింగ్ 100శాతం పూర్తిచేయాలని కలెక్టర్ సూచించారు. ఎన్‌సిడి. సర్వే చేసిన ప్రతిఒక్కరికి అబా నెంబర్ జెనరేట్ చేయాలని అన్నారు. మాతా శిశు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరిపేలా తల్లులను ప్రోత్సహించాలని, పిల్లలకు టీకాలు సరిగా అందులో ఉండేలా చూడాలని, ఆర్.బి.ఎస్.కే ద్వారా పిల్లలకు వైద్య పరీక్షలు సక్రమంగా జరపాలని, అనేమియా నిర్మూలనకు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని, అనేమీయాతో బాధపడుతున్న వారికి అవసరమైన చికిత్స అందించాలని అన్నారు.మేడిపల్లి గ్రామంలో పారిశ్రామిక పార్క్ ఏర్పాటుకు జారీ చేసిన ప్రాథమిక భూసేకరణ నోటిఫికేషన్ సంబంధించి ఎంజాయ్మెంట్ సర్వే చేసి రికార్డ్ నమోదు చేయాలని సూచించారు. జాతీయ రహదారి పెండింగ్ ట్రెంచ్ కటింగ్ పూర్తి చేయాలని, ఎవరికైనా పేమెంట్స్ పెండింగ్ ఉంటే తక్షణమే పూర్తి చేయాలని అన్నారు.ఆయన వెంట ఆర్డీవో సురేష్, తహసిల్దార్ సుమన్, ఎంపీడీవో శైలజా రాణి, ఎంఈఓ కొమురయ్య, ఎంపీ ఓ ఉమేష్, డాక్టర్ రవి సింగ్, డాక్టర్ ప్రవీణ్ కుమార్, సి.హెచ్.ఓ భరత్ కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హిందువుల ఐక్యతే శివాజీ జీవిత సందేశం

### కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



కరీంనగర్, ఫిబ్రవరి 19(నినాదం న్యూస్) : హిందువుల ఐక్యతే ఛత్రపతి శివాజీ జీవిత సందేశమని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. హిందూ రాజ్య స్థాపన కోసం, హిందూ ధర్మ పరిరక్షణ కోసం జీవితాంతం పాటుపడిన మహనీయుడు శివాజీ అని కొనియాడారు. ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు కరీంనగర్ లోని తన కార్యాలయంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణా రెడ్డితో కలిసి శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మీడియాకు ప్రకటన విడుదల చేశారు. శివాజీ మహారాజ్ జీవితం నుండి మనం స్ఫూర్తి పొందాల్సిన ప్రధాన అంశం హిందూ ఐక్యత. హిందువులందరూ సంఘటితంగా లేకపోతే ఎట్లాంటి ప్రమాదాలు వస్తాయనేది ఆ రోజే శివాజీ చెప్పిండు. హిందూ సమాజాన్ని విచ్చిన్నం చేసే కుట్రలు ఆనాటి నుండి ఈనాటి దాకా జరుగుతూనే ఉన్నయ్. శివాజీ మహారాజ్ చరిత్ర మీ అందరికీ తెలుసు. శివాజీ మహారాజ్ అందరిలాంటి మామూలు రాజు కాదు. అందరి రాజవంశీయుల్లాగే వారసత్వంతో సింహాసనం మీద కూర్చోలేదు. మొఘల్స్ చక్రవర్తులు ఆనాడు మత దురహంకారంతో భరతమాత మీద, హిందూ ధర్మం మీద దాడులు చేస్తుంటే ఎదిరించిన వీరుడు శివాజీ.తల్లి జిజియా బాయి, గురువు బాటలో నడిచిన శివాజీ హిందూ ధర్మ రక్షణ కోసం తన చివరి శ్వాస వరకు పోరాడారు. తన 17వ ఏటనే యుద్ధ భూమిలోకి అడుగుపెట్టి శత్రువులను చీల్చి చెండాడిన యోధుడు. ఔరంగజేబుకు చుక్కలు చూపించి హిందూ రాజ్యాన్ని స్థాపించిన మహనీయుడు. శివాజీ మహారాజ్ చరిత్ర నుండి నేటి తరం స్ఫూర్తి పొందాల్సిన అంశాలెన్నో ఉన్నాయి.
శివాజీ మహారాజ్ స్ఫూర్తితో మనమంతా ఐక్యంగా ఉండాలె. హిందువులంతా ఐక్యంగా ఉండటమే శివాజీ మహారాజ్ కు నిజమైన నివాళి. జబ్బాపూర్ ఘటనపట్ల బండి సంజయ్ దిగ్భ్రాంతివర్గల్ మండలం జబ్బాపూర్ గ్రామంలో ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా జెండా ఎగరేస్తుండగా అనుకోకుండా కరెంట్ వైర్లను తాకి నిప్పు రవ్వలు చెలరేగడడంతో ప్రశాంత్ అనే యువకుడు మరణించడంపట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రశాంత్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానునభూతి తెలియజేశారు. ఈ ఘటనలో గాయడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను కోరారు.

## మోనాలిసా విషయంలో ఆ ఇద్దరి మధ్య గొడవ

### చిత్ర నిర్మాణంలో అడ్డంకులు తప్పవా..?

రాత్రికి రాత్రే వైరల్‌గా మారింది మోనాలిసా. తన తేనె కళ్లు, అందం, చిరునవ్వుతో నెటిజన దృష్టిని ఆకర్షించింది. దీంతో తన పూసల బిజినెస్ వదిలేసి తన గ్రామంకి వెళ్లిపోయింది. ఇదిలావుంటే మోనాలిసా పరిస్థితి తెలుసుకున్న బాలీవుడ్ డైరెక్టర్ సనోజ్ మిశ్రా ఆమె చిత్రాలు చూసి హీరోయిన్‌గా అవకాశం ఇస్తానని తెలిపాడు. ఇప్పటికే మణిపూర్ నేపథ్యంలో రాబోతున్న ఒక మూవీకి సంతకం కూడా చేసింది మోనాలిసా. ఈ సినిమా కోసమే ప్రస్తుతం యాక్టింగ్ పై ట్రెయినింగ్ కూడా తీసుకుంటుంది మోనాలిసా.




మరోవైపు మోనాలిసాకి సంబంధించిన అన్ని పనులను దగ్గరుండి చూసుకుంటున్నాడు దర్శకుడు సనోజ్ మిశ్రా. అయితే సనోజ్ మిశ్రా .. మోనాలిసాతో క్లోజ్‌గా ఉండటంపై బాలీవుడ్ నిర్మాత జితేంద్ర నారాయణ్ సింగ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. సనోజ్ మిశ్రాపై సంచలన వ్యాఖ్యలు చేశారు. సనోజ్ మోనాలిసాను పబ్లిసిటీ కోసం వాడుకుంటున్నారని, ఆమెను ట్రాప్ చేస్తున్నారని, తప్పుదారి పట్టిస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. తాజాగా ఈ వ్యాఖ్యలపై సనోజ్ మిశ్రా స్పందించారు. మోనాలిసా నా కూతురు లాంటిదని తెలిపాడు. ఆమె నా కూతురు వయసు ఉంటుంది. నేను ఆమెను వేధించట్లేదు. ఆమె ఇష్టపూర్వకంగానే సినిమాలో నటిస్తుంది. మోనాలిసా ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఆమెను నేనే యాక్టింగ్ నేర్పిస్తున్నాను. ఇది తప్పుదోవ పట్టించడం కాదు. తనకి యాక్టింగ్ వచ్చింది అన్నప్పుడు సినిమా స్టార్ట్ చేస్తానని తెలిపాడు. మరో వైపు జితేంద్ర నారాయణ్‌పై కూడా విమర్శలు కూడా గుప్పించాడు. తన అబద్ధాలతో మొత్తం దేశాన్నే ట్రాప్ లోకి లాగుతున్నాడని మండిపడ్డారు. ఇక వీరిద్దరి గొడవతో ప్రాజెక్ట్ ఆగిపోతుందేమోనని భయపడుతుంది మోనాలిసా.

## గ్లామర్ పెంచేసిన వర్షబొల్లమ్మ



చైల్డ్ ఆర్టిస్ట్‌గా వెండి తెరకు పరిచయమైంది అందాల భామ వర్ష బొల్లమ్మ. ఆతర్వాత పలు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేసింది. విజయ్ సేతుపతి హీరోగా నటించిన 96సినిమాలో స్టూడెంట్ గా కనిపించింది. అలాగే దళపతి విజయ్ నటించిన విజిల్ లోనూ ఆకట్టుకుంది. దళపతి విజయ్ విజిల్ సినిమాలో పుట్ బాల్ ప్లేయర్ గా కనిపించింది వర్ష. ఇక హీరోయిన్ గా మారిన తర్వాత ఆనంద్ దేవరకొండ హీరోగా నటించిన మిడిల్ క్లాస్ మెలోడిస్ తెలుగు తెరకు పరిచయమైంది. ఈ సినిమాలో తన క్యూట్ క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ తో ప్రేక్షకులను తన నటనతో ప్రేక్షకుల చూపును తనవైపు తిప్పుకుంది అందాల ముద్దుగుమ్మ వర్ష బొల్లమ్మ. పక్కింటి అమ్మాయిలా కనిపించే రూపంతో ఆకట్టుకుంటూ కుర్రకారును ఫిదా చేస్తోంది బ్యూటీ.. తెలుగులో రీసెంట్ గా ఊరుపేరు భైరవకోన అనే సినిమాతో హిట్ అందుకుంది. ఈ మధ్య గ్లామర్ మీద కూడా ఫోకస్ పెడుతూ అప్పుడప్పుడు ఫొటోస్ తో ఆకట్టుకుంటుంది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ థన్ ఆ బ్యూటీఫుల్ ఫోటోలను అభిమానులతో పంచుకుంటుంది. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. తెలుగు, తమిళ్ భాషల్లో సినిమాలు చేస్తూ బిజీగా ఉన్న ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తుంది. గ్లామరస్ ఫొటోలతో కుర్రకారుకు నిద్రపట్టకుండా చేస్తుంది ఈ వయ్యారి భామ.

## రక్తదానం చేసి అభిమానాన్ని చాటుకున్న మణిశర్మ



సినిమా రంగానికి చెందిన ప్రముఖ నటీనటులు, సాంకేతిక నిపుణులు సైతం చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌కు రక్తదానం చేస్తుంటారు. కొంతమంది తమ జన్మదినాన్ని పురస్కరిం చుకుని కుటుంబ సభ్యులతో కలిసి రక్తదానం చేసిన సంఘటనలూ ఉన్నాయి. తాజాగా ప్రముఖ సంగీత దర్శకుడు మణిశర్మ రక్తదానం చేసి చిరంజీవిపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఇలా మణిశర్మ రక్తదానం చేయటం ఇది రెండోసారి. మణిశర్మ మాట్లాడుతూ "ఎప్పటి నుంచో రక్త దానం చేయాలని అనుకుంటున్నాను. నేను నా సంగీతాన్ని చిరంజీవి సినిమాలకు అందించటం ద్వారా అభిమానాన్ని చాటుకున్నాను. ఇప్పుడు రక్తదానం చేయటం అనేది సంతోషంగా ఉంది. ఇది నా వంతు కర్తవ్యంగా భావిస్తున్నాను. లక్షలాది మంది ఇందులో భాగమయ్యారు. అందులో నేను ఒక బొట్టులాగా భావిస్తున్నాను. ఇలాంటి మంచి కార్యక్రమంలో అందరూ భాగం కావాలి"అన్నారు.


## సినిమాలకు రావడం కష్టం

సినిమా ఇండ్రస్ట్రీలోకి అమ్మాయిలు రావడంపై ఆసక్తికర విషయాలను పంచుకుంటి నటి ధన్య బాలకృష్ణన్. ఆమె కీలక పాత్రలో వస్తున్న తాజా చిత్రం బాపు ఏ ఫాదర్స్ సూసైడ్ స్టోరీ.. అనేది ఉపశీర్షిక. సీనియర్ నటులు బ్రహ్మాజీ, ఆమని, బలగం సుధాకర్ రెడ్డి ప్రధాన పాత్రల్లో వస్తున్న ఈ సినిమాకు దయా దర్శకత్వం వహిస్తుండగా.. అవసరాల శ్రీనివాస్, ధన్య బాలకృష్ణ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రం ఈనెల 21న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించారు మేకర్స్. అయితే ఈ వేడుకలో ధన్య మాట్లాడుతూ.. బాపు అనే సినిమా నా కెరియర్‌లో నేను ఎప్పుడూ నా లైఫ్‌లో మర్చిపోని ఒక ప్రాజెక్ట్ ఇది. ఎందు కంటే ఎందుకంటే ఫస్ట్ టైం నా బాపు నాకు ఫోన్ చేసి చాలా గర్వంగా ఉందని చెప్పాడు ఈ సినిమా చేసినందుకు. సిటీ అనేది ఒక శరీరం అయితే పల్లెటూరు అనేది దాని ఆత్మ. అందుకు పల్లెటూరు మీద వచ్చే సినిమాలలో ఒక ఆత్మ దాగి ఉంటుంది. అందుకే మా నాన్న చెబుతుండేవాడు. ఎప్పటికి ఒక పల్లెటూరు కథ చేయమని.. ఇన్ని రోజులకు ఆ కల నేరవేరింది. ముందుగా నేను నటి అవుదాం అనుకుంటున్నాను అని చెప్పినప్పుడు మా నాన్న ఒకే చెప్పినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. సినిమా ఇండస్ట్రీలోకి అమ్మాయిలను పంపించడం అనేది చాలా పెద్ద విషయం. ఇండియాలో అయితే చెప్పాల్సిన పనిలేదు. మేము పాస్ అవ్వొచ్చు కానీ.. అమ్మ నాన్నల్ని ఒప్పించడం వాళ్ళ చుట్టాలు ఉన్న వాళ్ళని ఒప్పించడం అనేది చాలాకష్టం. అలాంటి పరిస్థితుల్లో నాన్న నన్ను నమ్మాడు. నేను ఇండ్రస్ట్రీకి వెళ్లిన అనంతరం కూడా ఎప్పుడు అక్కడ ఎలా ఉంది పరిస్థితి అని అడుగలేదు. అలాంటి ఫ్యామిలీకి అలాంటి నాన్నకి పుట్టినందుకు నేను చాలా గర్వపడుతున్నాను అంటూ ధన్య చెప్పుకోచ్చింది.

## రాజమౌళికి లవ్ ట్రాక్.. అది నిజమేనా.. ఏఐ సృష్టా..?

టాలీవుడ్ అగ్ర దర్శకుడు రాజమౌళి సినిమాల్ని డైరెక్ట్ చేయడమే కాదు.. ఆయన తీసే సినిమాల్లో అప్పుడప్పుడు ఏదో ఒక మూలన అతిథి పాత్రలో మెరుస్తుంటారు. సై', 'మజ్ను', 'బాహుబలి', 'కల్కి 2898 ఏడీ' వంటి చిత్రాల్లో ఆయన కనిపించిన సంగతి తెలిసిందే. సినిమా ల్లోనూ కాదు గతంలో ఓ సీరియల్‌లోనూ ఆయన నటించారు. దీనికి సంబంధించిన రేర్ వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. అందులో ఆయనకో లవ్ ట్రాక్ ఉంది. అది ఎవరితో అనుకుంటున్నారా? హాట్ యాంకర్ రష్మీ గౌతమ్‌తో. వీరిద్దరికీ లవ్ స్టోరీ ఏంటి అనుకుంటున్నారా? అయితే ఈ స్టోరీ చదివేయండి.. ఇప్పుడు స్టార్ యాంకర్‌గా, నటిగా కొనసాగుతున్న రష్మీ కెరీర్ బిగినింగ్‌లో టీవీ సీరియల్స్ కోసం వర్క్ చేసింది. ఆమె ప్రధాన పాత్ర పోషించిన సీరియల్ 'యువ'. అప్పట్లో ట్రెండ్ సృష్టించిన ఈ సీరియల్‌లో రాజమౌళి గెస్ట్ రోల్‌లో కనిపించారు. ఇందులో రాజమౌళి రష్మీపై ఒక సరదా లవ్ ట్రాక్ ఉంటుంది. 'ఐ లవ్ యూ' అంటూ ఆమె తన మనసులోని మాట చెబుతుంది. అందులో రష్మి రేడియో జాకీగా పని చేస్తుంది. రాజమౌళి రేడియో వ్యూవర్‌గా రోజు గంటలపాటు మాట్లాడటంతో లవ్ పుట్టికొస్తుంది. అది ఎంత వరకూ వెళ్లింది అనేది ట్రాక్. దీనికి సంబంధించిన ఓ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. చూసిన నెటిజన్లు వండర్‌గా ఫీల్ అవుతున్నారు.ఇదెప్పుడు జరిగిందంటూ కామెంట్స్ పెడుతున్నారు. మరికొందరేమో ఏఐ జనరేటెడ్ వీడియో అని కామెంట్స్ చేస్తున్నారు.






Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741